# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ ఆదివారం 21-04-2024 సంపుటి: 17 సంచిక: 41 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## తెలంగాణపై బిజెపి ప్రత్యేకదృష్టి

**ఎన్నికల ప్రచారంలోకి రానున్న అగ్రనేతలు**

**ప్రధాని మోడీ, అమిత్‌షా, నడ్డాల పర్యటనలు**



హైదరాబాద్,ఏప్రిల్20: తెలంగాణపై భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఫోకస్ పెంచింది. డబుల్ డిజిట్ టార్గెగా రాష్ట్రంలో ప్రచారానికి బీజేపీ

మిగతా 2లో..

## ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి

**ఓటరు అవగాహన కార్యక్రమంలో సిఇవో వికాస్ రాజ్**



హైదరాబాద్,ఏప్రిల్20: ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును విని యోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఓటరు అవగాహన

మిగతా 2లో..

# ఎంపి అభ్యర్థులు అంతా.. కోటీశ్వరులే



### కొందరేమో ఇల్లు వాహనం లేదని వెల్లడి

### అఫిడవిట్ల సమర్పణలో ఆస్తుల వివరాలు ప్రకటన

ఎన్నికల అఫిడవిట్లలో అభ్యర్థుల ఆస్తులు, అప్పుల లెక్కలు చూపాల్సి ఉంటుంది. దీంతో ప్రతి ఒక్కరూ అఫిడవిట్లను దాఖలు చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ఇప్పటిదాకా నామినేషన్లు దాఖలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో దాదాపు అందరూ కోటీశ్వరులే ఉన్నారు. నామినేషన్లతో పాటు వారు సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. రూ.కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులు కలిగిన అభ్యర్థులు కొందరు తమకు సొంతిళ్లు, వాహనాలు లేవని పేర్కొనడం గమనార్హం. ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి ఆయన సతీమణి రూ.1.20 కోట్లు బాకీ ఉన్నారు. రూ.18.89 కోట్ల విలువైన స్థిరచరాస్తులు కలిగిన ఒవైసీ లోక్‌సభ ఇచ్చే వేతనంతోనే జీవనం సాగిస్తున్నారు.

హైదరాబాద్,ఏప్రిల్20

ఎంఐఎం తరపున హైదరాబాద్ ఎంపీగా నామినేషన్ దాఖలు చేసిన అసదుద్దీన్ తన ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. దాని ప్రకారం.. ప్రస్తుతం శాస్త్రిపురం మైలార్‌దేవ్‌పల్లిలోని తమ నివాసం మొత్తం విస్తీర్ణం 1,30,680 ఎస్ఎఫ్‌టి ఉండగా, ఇందులో 36,250 భవన నిర్మాణం ఉందని తెలిపారు. ఇందులో తనకు 3/4, భార్యకు నాలుగోవంతు వాటా ఉందన్నారు. 36,250 ఎస్ఎఫ్‌టీలో చేపట్టిన భవన నిర్మాణ ఖర్చులో తన భార్య వాటా కింద తనకు రూ.1.20 కోట్లు బాకీ ఉందన్నారు. హైదరాబాద్‌లోని మిస్రీగంజ్‌లో

మిగతా 12లో..

## ట్యాక్స్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిన కాంగ్రెస్

**అవినీతిపైనే కాంగ్రెస్ దృష్టి సారిస్తోంది**

**చిక్కబల్లాపూర్ ప్రచారంలో ప్రధాని మోడీ**

**ఓడిపోతున్నామని తెలిసినా.. ఎందుకు కష్టపడాలి?**

**రాహుల్ వాయనాడ్ వదిలివెళ్లిపోతాడు**

**ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు**



బెంగళూరు,ఏప్రిల్20: ట్యాక్స్ సిటీని కాంగ్రెస్ ట్యాంకర్ సిటీగా మార్చిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. వ్యవసాయం నుంచి పట్టణ మౌలిక సదుపాయాల వరకు బడ్జెట్‌లో కోత పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ దృష్టి కేవలం అవినీతిపైనే ఉందన్న మోదీ, బెంగళూరు సమస్యలపై కాదన్నారు. అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో

మిగతా 12లో..

## నేను కరెంట్ తీగలాగే సన్నగా ఉంటా..

**టచ్‌చేస్తే షాక్ సాలిడ్‌గా ఉంటుంది**


**కేసీఆర్‌కు మరోమారు రేవంత్ హెచ్చరిక**

**మెదక్ అభ్యర్థి నీలం నామినేషన్‌లో పాల్గొన్న సిఎం**

**ఖచ్చితంగా 2లక్షల రుణమాఫీ చేసితీరుతాం**

**వచ్చే వరిపంటకు 500 బోనస్‌తో కొనుగోలుచేస్తాం**

**మెదక్ ప్రచారంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ**



మెదక్,ఏప్రిల్20: ’ కరెంట్ వైర్ కూడా నా లాగా సన్నగా ఉంటది , దాన్నిటచ్ చేస్తే షాకే సాలిడ్ గా ఉంటుంది ’ అంటూ ఊసరవెల్లి సినిమాలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగుల్ని రేవంత్ రెడ్డి.. రాజకీయ ప్రసంగాల్లో తనకు అన్వయించుకుని ..కేసీఆర్ హెచ్చరిస్తున్నారు. మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామనేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొని తర్వాత జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. కాంకాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని పిట్టలదొర కేసీఆర్ అంటుండు.. అదేమైనా నువు తాగే ఫుల్ బాటిలా అయిపోవడానికి. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. హైటెన్షన్ కరెంట్ వైర్.. బిడ్డా టచ్ చేసి చూడు.. చూస్తూ ఊరుకోవడానికి నేను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదు.. మా ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఉరికించి కొడతా జాగ్రత్త’ అంటూ కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. కారు పని అయిపోయిందని కార్ఖానాకు పోయిందని.. ఇక బయటకు రాదన్నారు. వచ్చే పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పని అయిపోయిందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఆనాడు ఇక్కడి ప్రజలు మెదక్ గడ్డపై ఇందిరమ్మను గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు గుర్తుచేశారు. 1999 నుంచి 2024 వరకు 25 సంవత్సరాలు మెదక్ పార్లమెంట్ బీజేపీ, బీఆరెఎస్ చేతిలోనే ఉందన్నారు. ఆనాడు ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప.. బీజేపీ, బీఆరెఎస్ ఈ ప్రాంతానికి చేసిందేం లేదని విమర్శించారు. పదేళ్ల బీఆరెఎస్ పాలనలో మెదక్ ప్రజలకు ఒరిగిందేం లేదు అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ’దుబ్బాకలో గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెస్తానన్న రఘునందన్ రావును అడుగుతున్నా.. మేమంతా బస్సులేసుకుని దుబ్బాక వస్తాం. నువ్వు తెచ్చిన నిధులేంటో.. చేసిన అభివృద్ధి ఏంటో చూపించు. పదేళ్లు మోదీ ప్రధానిగా ఉన్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నారు. ఈ పదేళ్లలో వీళ్లు తెచ్చిన పరిశ్రమలు ఎన్ని? చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లిడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత

మిగతా 12లో..

## బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టీకరణ**



హైదరాబాద్,ఏప్రిల్20: కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానంటూ ప్రకటించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.. ఇప్పుడు ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరబోనని స్పష్టం చేశారు. నిన్న సాయంత్రం, ఈరోజు ఉదయం తన కేడర్ తో సమావేశమయ్యారు ప్రకాష్ గౌడ్.. అయితే, ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ కు సూచించారు పలువురు నేతలు.. దీంతో,


మిగతా 12లో..

## ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటువేసే అవకాశం కోల్పోవద్దు..

**సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ పిలుపు**

న్యూఢిల్లీ,ఏప్రిల్20: ఎన్నికల్లో ఓటు వేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవద్దని..

మిగతా 12లో..



## తెలంగాణలో కొనసాగుతున్న నామినేషన్ల పర్వం..

**దాఖలుకు సిద్ధమైన కీలక నేతలు**

హైదరాబాద్,ఏప్రిల్20: తెలంగాణలో మూడో రోజు నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. ఈ రోజు మరికొంతమంది కీలక నేతలు నామినేషన్ వేసేందుకు

మిగతా 12లో..

మిగతా 2లో..

## 7 వాగ్దానాలతో కూటమి మేనిఫెస్టో త్వరలోనే విడుదల !

**ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ప్లాన్**

**బాలికలకు రూ. 50 వేలు ఇచ్చే దిశగా మేనిఫెస్టో రూపకల్పన?**




న్యూఢిల్లీ:,ఏప్రిల్20: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భారత కూటమి ఉమ్మడి మేనిఫెస్టోను త్వరలోనే విడుదల చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే, ఈ మేనిఫెస్టోలో పలు కీలక హామీలు ఉండనున్నాయని, అందులో ముఖ్యంగా 7 వాగ్దానాలు ఉండబోతున్నాయని, అవి.. దేశంలోని పేద కుటుంబాలకు ఏడాదికి ఆరు ఉచిత సిలిండర్లు, ఇంటి వద్దకే రేషన్ బియ్యం సరఫరా, అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఉన్నత విద్య కోసం బాలికలకు రూ. 50 వేలు వంటి హామీలు చేర్చినట్లు సమాచారం.

మిగతా 2లో..

## మే 10నుంచి చార్ ధామ్ యాత్ర మొదలు..

కేదార్‌నాథ్,ఏప్రిల్20: ఈ సంవత్సరం అంటే 2024 చార్ ధామ్ యాత్ర (గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్) మే 10 నుంచి ప్రారంభమవుతుంది. హిందూ మతంలో చార్‌ధామ్ యాత్ర

మిగతా 12లో..



## లోక్‌సభ ఎన్నికల్లో మా మద్దతు కాంగ్రెస్‌కే

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన సీపీఐ, సీపీఎం**

హైదరాబాద్,ఏప్రిల్20: తెలంగాణలో ఎన్నికల పొత్తుపై కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి నడిచేందుకు కామ్రేడ్స్ సిద్ధమయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన సీపీఐ, సీపీఎం మద్దతు కోరారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. దీంతో తెలంగాణలో బీజేపీని ఎదుర్కొనేందుకు తాము కాంగ్రెస్‌ట మద్దతు ఇస్తున్నామని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. పార్లమెంటు ఎన్నికల్లో మద్దతు కోరుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం సీపీఎం నేతలతో సమావేశమయ్యారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సీపీఎం కార్యాలయంలో

మిగతా 2లో..



# సంపాదకీయం

## బిఆర్ఎస్ లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిల రాజకీయం !

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడం అవసరం. ఇప్పుడున్న అంచనాల మేరకు ఒక్కసీటు కూడా రాదని అంటున్నారు. అయితే కనీసం ఓ నాలుగైదు ఎంపి సీట్లు గెలిస్తే తప్ప పార్టీ మనుగడ కష్టం. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. ఎంపిలుగా నిలబెడదామను కున్న వారు వెళ్లిపోయారు. చివరికి కష్టపడి అభ్యర్థులను వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా ఉంది. ఆ పార్టీ నుంచి టిక్కెట్ కోసం డిమాండ్ ఏర్పడింది. అధికార వైసిపికి కూడా టిక్కెట్ల డిమాండ్ ఉంది. అక్కడ వైసిపికి కూటమికి మధ్యన పోటాపోటీ ఉంది. కానీ తెలంగాణలో అలా లేదు. పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు 15 సీట్లు లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో పోటీ చేసేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ అత్యధిక ఎంపి సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు జిల్లా యాత్రలు చేపట్టారు. రైతులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కానరావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమని విమర్శలు చేస్తోంది. మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలుకుతుంది. అందుకే కెసిఆర్ తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. అయిఆన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలతో పోటీగా బీఆర్ఎస్ గెలుపు కోసం తమ అస్త్రశస్త్రాల సిద్ధం చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 10-12 స్థానాలు గెలుచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మరో జాతీయ పార్టీ బీజేపీకి మళ్లీ మోదీ క్రేజే గెలుపు గుర్రమని భావిస్తోంది. గులాబీ పార్టీ గెలుపునకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు. ఈ మూడు పార్టీలు తమ తమ బలాబలాలను సమీకరించుకుని 17 ఎంపీ స్థానాల్లో మెజార్టీ స్థానాలు గెలవడానికి కృషి చేస్తున్నాయి. దీని కోసం అన్ని పార్టీలు మైండ్ గేమ్ స్టార్ట్ చేశాయి. గెలుపు తమదేనంటూనే... ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఈ ఎన్నికల తర్వాత ప్రభుత్వం కూలుతుందని ఓ పార్టీ అంటే, మరో పార్టీ ఈ ఎన్నికల తర్వాత కొన్ని పార్టీలు ఉనికి కోల్పోతాయని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకోగా, మిత్రపక్షం సీపీఐ ఒక స్థానంలో గెలిచింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా ఉత్తర, దక్షిణ తెలంగాణలో మెజార్టీ అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. ఈ లెక్కన దాదాపు 12 సీట్ల వరకు తాము గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన, ఆరు గ్యారంటీల అమలు, రాహుల్ గాంధీ పాదయాత్ర, బీజేపీ వ్యతిరేక గాలి తమకు కలిసి వస్తుందన్నది హస్తం పార్టీ అంచనా. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పాలనకు దూరంగా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్ పెట్టిన బీఆర్ఎస్ మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయి బీఆర్ఎస్ క్యాడర్ లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతోంది. తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి బీజేపీనే తప్ప బీఆర్ఎస్ కాదని నేతలు చెబుతున్నారు. బిజెపి కూడా కాంగ్రెస్ తమ ప్రధాన ప్రత్యర్తిగా చెబుతోంది. అందుకే ఈ రెండు పార్టీలు బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారవ సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 4 స్థానాల్లో మాత్రమే కమలం పార్టీ విజయం సాధించింది. రామాలయ నిర్మాణం, మోడీ హవాతో ఈ దఫా దశ తిరిగి పది స్థానాలకుపైగా తెలంగాణలో దక్కించు కుంటామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే మాత్రమే బీజేపీ నుంచి గెలిచారు. కాని 4 ఎంపీ స్థానాల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సికింద్రాబాద్‌లలో గెలిచి బీజేపీ సంచలనం సృష్టించింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పనిసరిగా 10 స్థానాల వరకు గెలుస్తామని కమలం నేతలు చెబుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ కూడా ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ అసంతృప్త నేతలను తమ పార్టీలో చేర్చుకుంది. బొటా బోటి మెజార్టీతో ఉన్న కాంగ్రెస్, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న స్థానాల్లో గెలవకపోతే ప్రభుత్వ మనుగడ కష్టమేనని కమలం నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ...పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు కమలం నేతలు కామెంట్స్ చేస్తున్నారు.

## మానవ అవసరాలతో ప్రమాదం అంచున చైనా..

### మునిగిపోతున్న బీజింగ్, షాంఘై సహా అనేక నగరాలు

న్యూఢిల్లీ:,ఏప్రిల్20: మనుషుల అలవాట్లు, పర్యావరణానికి చేస్తున్న హానితో ప్రపంచంలో అనేక ప్రాంతాలకు ముప్పు వాటిల్లనున్నదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వర్షాలు, వరదలు కాలంతో సంబంధం లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఓ వైపు భూమి కుంగిపోతుంది.. మరోవైపు మంచు కరిగిపోతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. తాజాగా చైనా కూడా మునిగిపోతోందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒక నగరం తర్వాత మరొకటి కుంగిపోనున్నాయి. లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులుకానున్నారు. ప్రస్తుతం భారతదేశ పొరుగు దేశంలో పరిస్థితి దారుణంగా ఉంది. భూమిని భవన నిర్మాణాల కోసం, గనుల తవ్వకాలు అంటూ తవ్వేస్తున్నారు. అంతేకాదు నగరాల్లో లోతుగా తవ్వి మరీ నీటి వెలికితీత , పట్టణ భవనాలు , మౌలిక సదుపాయాలతో పెరుగుతున్న బరువు కారణంగా, ఎత్తైన భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించడం వల్ల మట్టిని తవ్వడంతో భూమిబలం తగ్గుతోంది. దీంతో చైనాలోని చాలా నగరాలు ప్రమాదబారిన పడుతున్నాయి. బీజింగ్, టియాంజిన్ వంటి పెద్ద , జనసాంద్రత కలిగిన నగరాలు ప్రమాదం అంచున ఉన్నాయని.. ఇప్పటికే కుంగిపోతున్నాయని సైన్స్ జర్నల్‌లో ఇటీవల ప్రచురించిన పరిశోధనా జర్నల్ లో పేర్కొంది. చైనాలోని 45 శాతం శివారు ప్రాంతాలు వేగంగా కుంగిపోయి.. మునిగిపోతున్నాయి. ఇక్కడ భూమి క్షీణత సంవత్సరానికి 3 మిల్లీమీటర్ల వరకు ఉంటుంది. ఏడాదికి 10 మిల్లీమీటర్ల చొప్పున 16 శాతం భూమి కుంగిపోతుంది. 2015 నుంచి 2022 మధ్య, 20 మిలియన్ల కంటే ఎక్కువ జనాభా ఉన్న చైనా నగరాలు వేగంగా నేలకూలుతున్నాయని అధ్యయనం కనుగొంది. గత దశాబ్ద కాలంలో షాంఘై దాదాపు 3 మీటర్ల మేర కుంగిపోయింది. బీజింగ్ సబ్‌వేలు, హైవేలు సంవత్సరానికి 45 మిల్లీమీటర్ల వద్ద స్థిరపడతాయి. ఎత్తైన భవనాలు నిర్మిస్తుండడంతో భూమి కిందకు కుంగిపోతుంది. పొరుగు దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండడంతో మన దేశం నగరాల పరిస్థితి ఎలా ఉంది అనే ప్రశ్న తలెత్తుతుంది. ప్రస్తుతం భారతదేశంలో నీటి సంక్షోభం స్పష్టంగా కనిపిస్తోంది. బెంగళూరు ఇప్పటికే పొడిగా మారింది. భూమి కింద నీరు అడుగంటిపోయింది. భారత్‌లో కూడా చైనా పరిస్థితిలా కొనసాగితే.. కోల్‌కతా, ముంబై వంటి పెద్ద మెట్రో నగరాలు కుంగిపోవచ్చని హెచ్చరిస్తున్నారు.

## మణిపూర్ కాల్పుల ఘటన.. ముగ్గురు అరెస్ట్

మొయిరాంగ్,ఏప్రిల్20: లోక్ సభ ఎన్నికలకు ఏప్రిల్ 19న మొదటి విడతగా 21 రాష్ట్రాలు, యూటీల్లోని 102 స్థానాలకు పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. కాగా, మణిపూర్ లో పలు చోట్లా హింసాత్మక ఘటనలు జరిగాయి. ఇంకొన్ని చోట్ల కాల్పులు, మరికొన్ని చోట్లా ఈవీఎంలను కాలబెట్టడం, పగులగొట్టడం వంటివి చేశారు. బిష్ణుపులోని మొయిరాంగ్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని థమ్నాపోక్పి పోలింగ్ కేంద్రం దగ్గర గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఇంపాల్ ఈస్ట్ జిల్లా మోయిరంగ్ కాంపూ సాజెబ్ లోని పోలింగ్ బూత్ వద్ద పలువురు దుండగులు జరిపిన కాల్పుల్లో ఓ వృద్ధుడు గాయపడ్డాడు. ఖోంగ్ మాన్ జోన్ 4 పోలింగ్ స్టేషన్ లో ఓటర్లు, సాయుధ దుండగులకు మధ్య జరిగిన ఘర్షణలో ఈవీఎంలు కాలిపోయాయి. ఇంకొన్ని ధ్వంసమయ్యాయి.అయితే, ఇంఫాల్ తూర్పు జిల్లాలోని పోలింగ్ స్టేషన్ సమీపంలో కాల్పుల ఘటనలో పాల్గొన్న ముగ్గురు వ్యక్తులను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఓ అధికారి తెలిపారు.

# 7 వాగ్దానాలతో కూటమి మేనిఫెస్టో త్వరలోనే విడుదల !

మొదటిపేజీ తరువాయి..

అదేవిధంగా రాష్ట్రాల వారీగా ఓపీఎస్ పథకం అమలు, 30 లక్షల పోస్టుల భర్తీ, ఎంఎస్పీ హామీ, విద్యార్థుల రుణమాఫీ, కుల గణన, రిజర్వేషన్ పెంపు.. ఇలా పలు కీలక హామీలు కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ ఉమ్మడి మేనిఫెస్టోను త్వరలో భారత కూటమి విడుదల చేయనున్నట్లు సమాచారం. అయితే, ఈ హామీలను కూటమిలోని అన్ని పార్టీలు అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే, టీఎంసీ మాత్రం కొన్ని హామీల విషయంలో నిరాకరిస్తున్నదని, ఈ క్రమంలోనే ఆ మేనిఫెస్టో విడుదలకు ఆలస్యం అవుతుందని సమాచారం. కూటమిలోని హామీలు చాలావరకు పేదల అభివృద్ధికి తోడ్పాటునిచ్చేవిలా ఉంటాయని నేతలు చర్చిస్తున్నారు.మరోవైపు కాంగ్రెస్, సమాజ్ వాదీ, ఆర్జేడీ పార్టీలు కూడా ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈసారి కాంగ్రెస్ పార్టీ ఓటర్ల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరిచింది. రైతు న్యాయం, యువత న్యాయం, మహిళా న్యాయం, కార్మిక న్యాయం వంటి హామీలు ఉన్నాయి. అదేవిధంగా పలు హామీలు సమాజ్ వాదీ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలోని పలు అంశాలను పోలి ఉన్నాయి. ఇటు ఆర్జేడీ కూడా పరివర్తన్ పాత్ర పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో పలు కీలకమైన వాగ్ధానాలు చేసిన విషయం తెలిసిందే.

# లోక్‌సభ ఎన్నికల్లో మా మద్దతు కాంగ్రెస్‌కే

మొదటిపేజీ తరువాయి..

ఆ పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఇక శనివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ ముఖ్య నేతలతోనూ చర్చలు జరిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కలిసి పనిచేయాలని మూడు పార్టీల నేతలు నిర్ణయించారు. సంతోషదాయకమని సీపీఎం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో సపోర్ట్ చేయాలని భట్టీ కోరినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ కు తాము మిత్ర పక్షాలైనప్పటికీ ఒకటి




బీజేపీని తెలంగాణలోకి రాకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తామని సిపిఐ వెల్లడించింది. ఆ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మీడియా సమావేశంలో తెలిపారు.సార్వత్రిక ఎన్నికలు దేశ భవిష్యత్తును, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని, నిర్ణయించే ఎన్నికలని ఇరు పార్టీల నేతలు తెలిపారు. మతోన్మాదంతో నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ భారత రాజ్యాంగానికి పెను సవాలు విసురుతున్నారని ఆరోపించారు. ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు లౌకికవాద పార్టీలతో కలిసి ఇండియా కూటమి ఏర్పడినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సహచరుల సూచనల మేరకే మద్దతు కోరినట్లు డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సహకారం, మద్దతు అందించాల్సిందిగా అభ్యర్థించానన్నారు.తెలంగాణలో లౌకికవాదాన్ని కాపాడే క్రమంలోనూ, పేద ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి, రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీని అడ్డుకునేందుకు కలిసి ప్రయాణించాలనే నిర్ణయానికి రావడం జరిగిందన్నారు భట్టి. ఈ సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాల్లోనూ కలసి ముందుకు వెళ్ళాలని మూడు పార్టీలు నిర్ణయించాయి.
పార్లమెంట్ ఎన్నికల వేళ మిత్ర పక్షాలైన సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు జతకట్టాయి. ఈ మేరకు శనివారం డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క సీపీఐ కార్యాలయాని వెళ్లారు.ఆయన కార్యాలయానికి రావడం రెండు చోట్ల పోటీ చేయాలనుకున్నామన్నారు. ఐతే ఇండియా కూటమిలో భాగంగా బీజేపీని నిలువరించడానికి సపోర్ట్ చేయడానికి ఒప్పుకున్నట్లు తెలిపారు. దేశంలో రాష్ట్రంలో బీజేపీని నిలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అవినీతి పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపీ మాత్రమేనని ఆరోపించారు. ఎలక్ట్రోల్ బాండ్ల లో బీజేపీ కూరుకుపోయిందన్నారు. మోదీ అంటేనే అహంకారం, నియంత పాలన అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను మోదీ గ్యారంటీ అని పిలవడాన్ని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పతనమైందని.. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ఆరోపించారు. బీజేపీని తెలంగాణ లో నిలువరించడం కోసమే కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. భువనగిరి లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. తాము ముందుగా ఐదారు స్థానాల్లో పోటీ చేయాలనుకున్నామని.. అలా చేస్తే ఓట్లు చీలే అవకాశం ఉందని గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.భవిష్యత్, దేశ అభివృద్ధి, రాజ్యాంగాన్ని కాపాడటం కోసం ఇండియా కూటమి ఓ వైపు.. భారత రాజ్యాంగాన్ని విధ్వంసం చేయడమే లక్ష్యంగా, ఈ దేశ వనరులను క్రోని క్యాప్టలిస్టులకు దారాదత్తం చేసిన బీజేపీ మరో వైపు ఉన్నాయన్నారు. తెలంగాణే కాదు దేశ ప్రజలు ఆలోచన చేయాలని పిలుపునచ్చారు. లౌకికవాదం దేశానికి అవసరమని.. నిన్న తాను సీపీఎం కార్యాలయానికి వెళ్లి మాట్లాడినట్లు వెల్లడించారు. వాళ్ళు కూడా సపోర్ట్ చేస్తామన్నారన్నారు. చట్ట సభలో సభ్యులు లేనంత మాత్రన ఆయా పార్టీలను తక్కువ చేసి చూసే వాళ్లం కాదన్నారు.

## అధికారంలోకి రాగానే అవినీతి పాఠశాలలను మూసేస్తాం

### ప్రధాని నరేంద్ర మోదీ పై రాహుల్ గాంధీ విమర్శలు
### లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 150 కంటే తక్కువే..
### రాహుల్ గాంధీ కీలక ప్రకటన

న్యూఢిల్లీ:,ఏప్రిల్20: ప్రధాని నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీమరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని దేశంలో అవినీతి పాఠశాలను నడుపుతున్నారని అన్నారు. భాజపా నేతలకు అవినీతి



పాఠాలను ఆయన చక్కగా బోధిస్తున్నారని 'ఎక్స్' (ట్విటర్) వేదిక వ్యాఖ్యానించారు.
'దేశంలో అవినీతి పాఠశాలను ప్రధాని మోదీ నడుపుతున్నారు. ఈ స్కూల్‌లో 'డొనేషన్ బిజినెస్' అనే కోర్స్‌లోని ప్రతీ అధ్యాయాన్ని స్వయంగా ఆయనే బోధిస్తున్నారు. దానాన్ని కూడా వ్యాపారంగా ఎలా మార్చాలో మోదీ వివరిస్తారు. సోదాలు నిర్వహించి విరాళాలు ఎలా సేకరించాలి?విరాళాలు తీసుకున్న అనంతరం ఒప్పందాల పంపిణీ ఎలా చేయాలఅనే అంశాలను వివరిస్తారు' అని రాహుల్ ఆరోపించారు. అయితే, కాషాయ పార్టీలోని ప్రతి నేతకూ ఈ కోర్సును తప్పనిసరి చేసిందన్నారు. అవినీతిపరుల నేర మరకలను వాషింగ్ మెషీన్‌లా కడిగేస్తోందంటూ భాజపాను ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ఏజెన్సీలను రికవరీ ఏజెంట్లుగా మార్చి 'బెయిల్', 'జైలు' అనే గేమ్‌ను ఎలా ఆడాలో వివరించగలదన్నారు. అవినీతికి భాజపా నిలయంగా మారిందని విమర్శించారు. ఒక వేళ సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే మోదీ నడుపుతున్న అవినీతి పాఠశాలతో పాటు ఈ కోర్సును పూర్తిగా మూసివేస్తుందని అన్నారు. బిహార్ లోని బాగల్పూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ. బీజేపీ నేతలు మరోసారి అధికారం లోకి వస్తామన్న భ్రమలో ఉన్నారని విమర్శించారు. బీజేపీకి 150 కంటే తక్కువ సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే మోదీ అవినీతి స్కూల్‌కు తాళం పడుతుందన్నారు రాహుల్. దేశం సంపదను మోదీ ముగ్గురు బడా వ్యాపారవేత్తల చేతిలో పెట్టారని తీవ్ర విమర్శలు చేశారు రాహుల్‌గాంధీ. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఆర్థిక సర్వేతో కులగణన చేసి దళితులు , ఓబీసీలకు న్యాయం చేస్తామని ప్రకటించారు. ఎలక్టోరల్ బాండ్స్ మోదీ ప్రభుత్వం చేసిన అతిపెద్ద స్కామ్ అని విమర్శించారు. బీజేపీకి విరాళాలు ఇచ్చిన వాళ్లకు లిక్కర్ స్కామ్‌లో బెయిల్ లభించిందని తీవ్ర ఆరోపణలు చేశారు. "భారత్ లోని అన్ని పోర్టులు , ఎయిర్‌పోర్టులు , పవర్ ప్రాజెక్టులు, రక్షణరంగం లోని ప్రాజెక్టులన్నీ అదానీకి అప్పగించారు. బీజేపీకి వచ్చే సీట్లపై ఆ పార్టీ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారు. బీజేపీకి 150 కంటే ఎక్కువ సీట్లు రావు. వాళ్లు ఎన్ని గొప్పలు చెప్పినా 150 కంటే ఒక్క సీటు ఎక్కువ రాదు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దక్షిణ భారతంలో కాంగ్రెస్ తరపున జోరుగా ప్రచారం చేస్తున్నారు ప్రియాంకాగాంధీ, తిరువనంతపురంలో రోడ్‌షో నిర్వహించారు. ఓటర్లతో మమేకమయ్యారు ప్రియాంక. మాజీ కేంద్రమంత్రి శశిథరూర్ తరపున ప్రచారంలో పాల్గొన్నారు. భారత ప్రజాస్వామ్యానికి ఈ ఎన్నికలు పరీక్ష అని అన్నారు. నియంతృత్వాన్ని తరిమికొట్టాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు.

## అన్ని స్థానాల్లో మహాగత్ బంధన్ విజయం సాధిస్తుంది

### సంచలన వ్యాఖ్యలు చేసిన తేజస్వీ యాదవ్

బీహార్,ఏప్రిల్20: లోక్ సభ ఎన్నికల మొదటి దశ ముగిసిన తరువాత రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) నాయకుడు తేజస్వీ యాదవ్ పలు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ '400 పార్' సినిమా మొదటి రోజే ఫ్లాప్ అయ్యిందని ఆయన అన్నారు. ప్రముఖ జాతీయ మీడియా చానెల్ తో ఆయన మాట్లాడుతూ బీజేపీని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అవి వైరల్ గా మారాయి. లోక్ సభ ఎన్నికల్లో బీహార్ ప్రజలు షాకింగ్ రిజల్ట్ ఇస్తారన్నారు. మొదటి దశలో నిర్వహించిన అన్ని స్థానాల్లో మహాగత్ బంధన్ విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ '400 పార్' సినిమా మొదటి రోజే ఫ్లాప్ అయ్యిందని యాదవ్ ఎద్దేవా చేశారు. బీహార్ ప్రజలు షాకింగ్ రిజల్ట్ ఇవ్వబోతున్నారని తాను చాలాసార్లు చెప్పానన్నారు. బీహార్ ప్రజల కోసం బీజేపీ ఏమీ చేయలేదన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మోదీ ప్రభుత్వం నెరవేర్చలేదని, అందుకే ప్రజలు బీజేపీ పట్ల విసిగిపోయారన్నారు. బీహార్ లో నిరుద్యోగం అనేది పెద్ద సమస్య అని, అదేవిధంగా ప్రజలకు పనులు దొరుకక ఇతర ప్రాంతాలకు వలసవెళు



న్నారని.. వరదల వల్ల కూడా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తేజస్వీ యాదవ్ అన్నారు. అందుకే బీహార్ ప్రజలు బీజేపీకి ఓటు వేయరని, దీంతో బీజేపీ బాధపడుతుందని యాదవ్ జోస్యం చెప్పారు.

## తెలంగాణపై బిజెపి ప్రత్యేకదృష్టి

మొదటిపేజీ తరువాయి..

జాతీయ నేతలు రాన్నారు. ఇప్పటికే పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ హైకమాండ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇందు కోసం ప్రత్యేక షెడ్యూల్ కూడా రెడీ రూపొందించింది. ఇప్పటికే బీజేపీ అగ్రనేతలు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు తెలంగాణలో పర్యటించారు. పార్టీ శ్రేణులతో సమావేశమై ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశర చేయనున్నారు. ఇక తాజాగా మరోసారి ప్రధాని మోదీ తెలంగాణలో



పర్యటించనున్నారు. కొద్దిరోజుల క్రితం తెలంగాణలోని పర్యటించిన ప్రధాని మోదీ ఆదిలాబాద్, సంగారెడ్డి, జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజ్‌గిరి సభల్లో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఈ నెల చివరి వారంలో రాష్ట్రంలో పర్యటించబోతున్నట్టు తెలుస్తోంది. మోదీ రాక సందర్భంగా బీజేపీ రాష్ట్ర నేతలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ల పర్వం ఊపందుకోవడంతో మోదీ పర్యటనను దిగ్విజయం చేసేందుకు కషాయం దళం సిద్ధమవుతోంది. ఎక్కువ సభలు, రోడ్ షోలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేస్తున్నారు నేతలు. మోదీ సభలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్లాన్ చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల తర్వాత ప్రచారాన్ని మరింత హోరెత్తించేలా బీజేపీ ఎ÷-లాన్ చేస్తోంది. రెండో దశ పోలింగ్ తర్వాత వరసగా తెలంగాణకు అగ్ర నేతల క్యూ కడుతున్నారు. ఈ నెల చివరి వారంలో తెలంగాణకు రానున్న ప్రధాని మోదీతోపాటు అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో సభలు నిర్వహించేందుకు రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. వీలైనన్ని ఎక్కువ సభలు, రోడ్ షోలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో కలిసి ఎంజి బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. . ఎండ కారణంగా ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటేసి.. పాలకులను ఎంచుకోవాలని సూచించారు. ఓటరు ఆన్‌లైన్ ద్వారా తమ ఓటు ఉందొ లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల ద్వారా ఎదో ఒకటి చూపించైన ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వికాస్ రాజ్ తెలపారు. ఓటుపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతీ ఒక్కరూ పోలింగ్ లో పాల్గొనాలని.. యువత ముందుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని



కాపాడాలని కోరారు సజ్జనార్. ఎంజీబీఎస్ లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఓటర్లకు అవగాహన పెంచేలా ఎన్నికల సంఘం ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసింది. ఫొటో ఎగ్జిబిషన్‌ను తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ శనివారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ ఫొటో ఎగ్జిబిషన్ కొనసాగనున్నది. ఈ సందర్భంగా సీఈఓ వికాస్ రాజ్ మాట్లాడుతూ... ఓటర్లు ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ సెంటర్ చెక్ చేసుకున్న తర్వాత ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల ద్వారా ఏదో ఒకటి ఎన్నికల నిర్వాహకులకు చూయించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని సూచించారు. ఓటు హక్కు మన బాధ్యత అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మనల్ని ఎవరు పాలించాలో మనమే ఎన్నుకోవాలని అన్నారు. మీ ప్రాంతాన్ని ఎవరు అద్భుతంగా అభివృద్ధి చేస్తారో వారికి ఓటు వేయాలని.. తప్పకుండా ఓటు మాత్రం వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు రద్దీ ఉన్న ప్రదేశాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని సీఈఓ వికాస్‌రాజ్ తెలిపారు. ప్రజలకు ఓటర్ అవగాహన పెంచేందుకు సీఈఓ వికాస్ రాజ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఎంజీబీఎస్‌లో ఈ ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రోజు ఎంజీబీఎస్ బస్టాండ్ నుంచి లక్ష మంది ప్రయాణికులు ప్రయాణిస్తారని వివరించారు. ఓటింగ్ శాతం పెరిగేలా అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. యువత ముందుకు రావాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎండీ సజ్జనార్ పిలుపునిచ్చారు.

## ఒడిషాలో ఘోర ప్రమాద ఘటన

భువనేశ్వర్,ఏప్రిల్20: ఒడిశాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఝార్సుగూడ జిల్లాలోని మహానదిలో జరిగిన పడవ ప్రమాదంలో 7 మంది మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌లోని ఖర్సియాకి చెందిన 50 మందికిపైగా ప్రయాణికులు బార్‌ఘర్ జిల్లా పథర్సేని కుడాలోని ఆలయాన్ని సందర్శించి పడవలో తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో అకస్మాత్తుగా పడవ బోల్తా పడింది. దీంతో అందులోని 50 మంది నదిలో మునిగిపోయారు. వారిలో కొందరు ఈదుతూ ఒడ్డుకు చేరుకుని ప్రాణాలు నిలుపుకోగా 7 మంది ఈత రాక మునిగిపోయారు. జార్సుగూడ జిల్లా రెంగలి పోలీస్ స్టేషన్ పరిధిలోని శారదా ఘాట్ వద్దకు చేరుకోగానే బోటు బోల్తా పడినట్లు తెలుస్తోంది. మత్స్యకారులు 35 మంది ప్రయాణికులను రక్షించి ఒడ్డుకు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మరో 13 మందిని రక్షించారు. 7 మంది గల్లంతయ్యారని.. వారిని వెతికేందుకు సర్చ్ ఆపరేషన్ ప్రారంభించామని పోలీసులు తెలిపారు. ఎస్పీ స్మిత్ పర్మార్ మాట్లాడుతూ.. 'ఓడీఆర్ఎఎఫ్ బృందం, స్కూబా డైవర్లను రప్పించాం. రెస్క్యూ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతోంది. ఏడు మృతదేహాలను వెలికితీశాం. వైద్యులను కూడా సంఘటన స్థలానికి పిలిపించాం. మరో మృతదేహాన్ని బయటకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇద్దరు బోట్‌మెన్‌లను అదుపులోకి తీసుకున్నాం. ఘటనకు కారణమైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు. మృతుల్లో నలుగురు మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానంలో స్కూబా డైవర్లు, సెర్చ్ కెమెరాలను ఘటనాస్థలికి తరలించారు.



## బాధిత కుటుంబనికి పరామర్శ

**నేరడిగొండ ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం భాస్కర్, సోదరుడు ఆత్రం రవీందర్, ఇటీవలే అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని శనివారం వారి కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, పరామర్శించి , ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మృతికి గల కారణాలు తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.ఆయనతోపాటు పరామర్శించిన వారిలో ఎంపీపీ రాథోడ్ సాజన్, నాయకులు పద్మనాభరెడ్డి, మాజీ జెడ్పిటిసి పండరి, మదన్, నేరడిగొండ వి డి సి చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి, జంగు,శోభన్ రెడ్డి,నియోజకవర్గ నాయకులు తదితరులు ఉన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపిలో చేరిక



**నిర్మల్ ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి ):** బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శోభ సత్యనారాయణ గౌడ్, నిర్మల్ పట్టణ కౌన్సిలర్లు బిట్లింగ్ నవీన్ , అదుముల్ల రమా పద్మాకర్, ఏడిపెల్లి నరేందర్, మాజీ కౌన్సిలర్ పోడెల్లి గణేష్, సోన్ ఎంపీటీసీ దాసరి శ్రీనివాస్, కడ్తాల్ సర్పంచ్ బర్మ నర్సయ్య , బొరిగం సర్పంచ్ రాజారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శానం గంగాధర్, ఎంపీటీసీ లు,తాజా మాజి సర్పంచ్ లు, పలువురు మండల నాయకులు బీజేపీలో చేరారు.

## కుటుంబన్ని పరామర్శించిన బలిరాం జాదవ్



**నేరడిగొండ ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ నాయకు లు ఆత్రం భాస్కర్, సోదరుడు ఆత్రం రవీందర్, ఇటీవలే అనారోగ్యం తో మరణించిన విషయం తెలుసుకొని శనివారం వారి కుటుంబ సభ్యులను లెక్చరర్ల సం ఘం ప్రధాన కార్యదర్శి బలిరాం జాదవ్ పరామ ర్శించి, ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పిం చారు అనంతరం మృతికి గల కారణాలు తెలుసుకొని వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

## యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**చిట్యాల (ప్రజా జ్యోతి)ఏప్రిల్ 20,**మండల కేంద్రంలోశనివారం యువజన కాంగ్రెస్ కమిటీని జిల్లా యువజన అధ్యక్షులు బండ శ్రీకాంత్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా గోపగాని శివకృష్ణ,గోల్కొండ నాగరాజు, రాజు, పల్లె నాగరాజు, ఉపాధ్యక్షులుగా కంచర్ల రాంబాబు గంటుక కిషోర్, బొజ్జం వేణు, తీగల నాగరాజు, బొమ్మ చంద్ర కిరణ్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా ఖాన్ పెల్లి శ్రీకాంత్ మేకల శ్రీకాంత్ లకు మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కోరయ్య లు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం లో శనివారం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ నిర్వహించి రైతుల సమస్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కాన్సెల్ రాచర్ల రాజకుమార్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ శేఖర్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రం భాస్కర్ కుటుంబన్ని పరామర్శించిన మంత్రి



**నేరడిగొండ ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం భాస్కర్, సోదరుడు ఆత్రం రవీందర్, ఇటీవలే అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని శనివారం వారి కుటుంబ సభ్యులను అదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ,ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మృతికి గల కారణాలు తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. మంత్రి తోపాటు ఈ కార్యక్రమంలో అదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క, బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కుంరం కోటేష్, ఆదిలాబాద్ జిల్లా అధికారప్రతినిధి పసుల చంటి కాంగ్రెస్ నాయకుడు ఆత్రం మహేందర్, బోథ్ ఏఎంసీ చైర్మన్, అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి, బద్దం పోతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

# విద్యార్థులకు పునాది అంగన్వాడి కేంద్రాలు

– సూపర్వైజర్ రాజ్యలక్ష్మి



**మరిపెడ ఏప్రిల్20 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు విద్య తో పాటు ,ఆటలు, పాటలు,అందిస్తూ భవిష్యత్తులో గట్టి పునాదులుగా అంగన్వాడి కేంద్రాలు నిలుస్తున్నాయని మరిపెడ సెక్టార్ సూపర్వైజర్ వి. రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని బ్యాంకు కాలనీ అంగన్వాడి కేంద్రంలో హౌసింగ్ బోర్డు ,రాము తండా, సేవా నగర్,గ్యా మ తండా, మైనార్టీ కాలనీ, అంగన్వాడి సెంటర్లు సంయుక్తంగా ఈసీసీ ఈ డే ను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలను పర్యవేక్షించేందుకు మరపెడ సెక్టార్ సూపర్వైజర్ వి. రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అంగన్వాడి కేంద్రాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నారులకు ఆట,పాటలతో చదువులు నేర్పించి గ్రాడ్యుయేషన్ పట్టా అంద చేసి ప్రమరీ స్కూలుకు పంపించడం జరుగుతుందన్నారు. పౌష్టికాహారంతోనే పిల్లలు ఆరోగ్యవంతులుగా ఎదుగుతారన్నారు. అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటిస్తూ అంగన్వాడి కేంద్రాలపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కారం పుడి .శ్రీమతి, జె ఉమారాణి,ఎమ్.రజిని,ఎల్.విజయలక్ష్మి, శారద, యండి హలీమా ,హెల్పర్లు మాధవి,సునీత, సాలమ్మ ,అరుణ ,చోటి తదితరులు పాల్గొన్నారు.


# ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



- చదువుతో సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చు.
- విద్యతోనే సమాజంలో గౌరవం, ముందడుగు సాధ్యం.
- శాస్త్రీయ ప్రణాళిక పునశ్చరణతో పరీక్షల్లో విజయం
- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుడాక్టర్ పరికిపండ్ల అశోక్
- ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ మరియు ఎన్ ఎఫ్ ఎచ్ సీ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు మొదటి విడత లైబ్రరీ పుస్తకాల పంపిణీ

**కేసముద్రం, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):** ఒక మనిషి సానుకూల ఆలోచనలు, నమ్మకాలు, అలవాట్లు, ప్రవర్తనలతో సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చునని,విద్యతోనే సమాజంలోగౌరవం-ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక -పునస్మరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని,విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని, విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగపరు చుకోవాలని ప్రముఖ సైకాలజిస్ట్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు.శని వారం నాడు కే సముద్రం మండలం కల్వాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్అధ్యక్షతన జరిగిన నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మరియు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కల్వాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బెంగళూరుకు చెందిన సురేష్ బిజ్జం ఆర్థిక సహకారంతో మొదటి విడత లైబ్రరీ పుస్తకాలను అందజేసే కార్యక్రమంలో డా :అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడా రు. ప్రధానోపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ జిల్లాలో ఐఐటి ఫౌండేషన్ కొరకు విద్యార్థులను ఎనిమిదో తరగతి నుండే సన్నద్ధత చేస్తే బాగుంటుందని, తమ వంతు సహకారం కూడా అందిస్తానని తెలిపారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న ఎన్ ఎఫ్ ఎచ్ సీ ఫౌండేషన్ మోహన్ను డాక్టర్ అశోక్ అభినందించారు. అనంతరం పాలిసెట్ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం చీకటి వెంకట రామ నరసయ్య, రాజేంద్ర చారి, బాలశౌరి రెడ్డి, లక్ష్మీనారాయణ, నాగేందర్ ,బిక్షపతి లతోపాటు విద్యార్థులుపాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సహకారంతోనే ఆలయాన్ని నిర్మించాలి



**మరిపెడ, ఏప్రిల్20(ప్రజా జ్యోతి)** గ్రామ ప్రజల సహాయ, సహకారంతోనే గ్రామ దేవతలైన ముత్యాలమ్మ ఆలయాన్ని నిర్మిం చాలని గ్రామ ప్రజలు మాజీ విఆర్ఓ నారెడ్డి. వెంకట్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, చల్లమల్ల నర్సిరెడ్డి, కోరారు. శనివారం మండలంలోని గాలి వారి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ ఆలయం వద్ద వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో హిందువులు సాంప్రదాయబద్ధంగా ప్రతి సంవత్సరం శ్రావణమాసం ఆగస్టు నెలలో ముత్యాలమ్మ దేవతలను గ్రామస్తులు పూజిస్తారన్నా రు. గ్రామంలోని ఒక వ్యక్తి, వారి కుటుంబ సభ్యులు వ్యక్తిగ తంగా నిర్ణయాలు తీసుకుని, ఉద్దేశపూర్వకంగా ఆలయం పై వారి పేర్లను శిలాఫలకాలపై వేయించుకొని, తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా ఈ నెల 22న డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ వీఫ్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తో ఆలయాన్ని ప్రారంభించాలని చూడడం సరైనది కాదన్నారు.గ్రామంలో వివాదాస్పదంగా ఉన్న ఆలయాన్ని స్థానిక ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రారంభించడం తగదని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కే రాంబాబు, ఎన్ సుదర్శన్ రెడ్డి, ఎం రాంరెడ్డి ,ఎన్ శేఖర్ రెడ్డి, ఏ వెంకన్న, పి యాకయ్య, ఎస్ ఉపేందర్,ఎన్ దామోదర్ రెడ్డి, ఎల్లయ్య,ఏ మల్లయ్య, సిహెచ్ వెంకన్న, ఏ వెంకన్న,ఆర్ లింగయ్య, జీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** మండలంలోని పెద్దబాయి తండా గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ సునీత ఆధ్వర్యంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే, ఈసిసిఈ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు, పౌష్టికాహారాన్ని అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరళ, అంగన్వాడీ టీచర్ రజిత, పాఠశాల ఉపాధ్యాయురాలు మమత, ఆయాలు, తల్లులు, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీస్సులు బిజెపికే

**చిట్యాల( ప్రజా జ్యోతి )ఏప్రిల్ 20,:** రానున్న పార్లమెంట్ ఎన్నికలు గెలుపుకు ప్రజలు ఆశీస్సులు ఉంటాయని వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. మండలకేంద్రంలోని చౌరస్తాలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో ఆరూరి రమేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ ఏర్పాటు అనంతరం పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు గుర్తు చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని కేవలం 10 సంవత్సరాల వ్యవధిలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచినట్లు చెప్పారు. కరోనా సమయంలో దేశం అల్లాడుతుంటే ఉచిత వ్యాక్సిన్‌ను పంపిణీ చేసి ప్రజలకు అండగా నిలిచిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని గుర్తు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చిరకాల కోరికగా మిగిలిన రైల్వే లైన్ ను తీసుకువస్తానని హామీ ఇచ్చారు.అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హవా కొనసాగుతుందని, రానున్న రోజుల్లో బిజెపి తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ప్రతి ఒక్కరు బిజెపి పార్టీని ఆదరించి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు నిషిదర్ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మార్తినేని ధర్మరావు, రాష్ట్ర నాయకులు గరికపాటి మోహన్ రావు,ఎర్రబెల్లి ప్రదీప్ రావు, హన్మకొండ,వరంగల్ జిల్లా అధ్యక్షుడు రావు పద్మ, గంటా రవి,నాగపూరి రాజ మొగిలి, ప్రబారి మురళీధర్, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలి

* నియోజకవర్గ ఇన్చార్జ్ మెట్టు శ్రీనివాస్



**పాలకుర్తి ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి )** వరంగల్ పార్లమెంటు బిఆర్ ఎస్అభ్యర్థి ని అధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ఇన్చార్జ్ మెట్టు శ్రీనివాస్ తెలిపారు. శనివారం .మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు గౌరవ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ మెట్టు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల వేలాదిగా తరలిరావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి పుస్కూరి శ్రీనివాస్ రావు బొబ్బల అశోక్ రెడ్డి,మాచర్ల ఎల్లయ్య,కడుదుల కరుణాకర్ రెడ్డ,ఎడవెల్లి పురుషోత్తం,ఎడవెల్లి కృష్ణ,గాదెపాక శ్రీను, గర్వందుల మల్లేష్, బీరెల్లి రవివర్మ ,బండి కొండయ్య, కమ్మగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రావుల క్రాంతి

**సంగెం ఏప్రిల్ 20,(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రానికి చెందిన రావుల సూరయ్య విజయ దంపతుల చిన్న కుమారుడు రావుల క్రాంతి 2022 సంవత్సరంలో పోలీస్ నోటిఫికేషన్ కి అప్లై చేసి టెక్నికల్ పోస్టులో భాగంగా పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్గానేషన్లో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించారు. ఏప్రిల్ 1 ఒకటవ తేదీన రావుల క్రాంతికి ఉద్యోగం రావడం జరిగింది. అందులో భాగంగా పులి రాజశేఖర్ ఉద్యోగం సాధించిన రావుల క్రాంతి ఇంటి వద్దకు వెళ్లి అభినందనలు తెలిపి శాలువతో వారిని వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పులి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా ఆనందకరమైన విషయం వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థిని, విద్యార్థులు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి రేపటి తరం వారికి ఆదర్శంగా నిలువాలని పులి రాజశేఖర్ కోరారు.

## మానుకోట పార్లమెంటు స్థాయి సమ్మేళనం ఎస్సీ మూర్ఛ సమ్మేళనం ఎస్సీ మూర్ఛ సమ్మేళనం



**మహబూబాబాద్ జిల్లాప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయం లో SC మోర్చా సమ్మేళన సమావేశం జరిగింది ఈసమావేశంలో SC మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ మన SC లు మన పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అజ్మీరా సీతారామ్ నాయకు ఓటు వేయాలని అన్నారు మన అభ్యర్థి అత్యధిక మెజార్టీ గెలుస్తారు అని అన్నారు భారతదేశములో 400సీట్లతో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లో కి వొస్తదని అన్నారు అధ్యర్థి సీతారామ్ నాయక్ మాట్లాడుతూ నన్ను మీరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసు గెలిపించండి అన్నారు ఈకార్యక్రమంలో SC మోర్చా జిల్లా అధ్యక్షులు బొల్లం విజయందర్ నాయకులు గుగి ల్లా పిరయ్య పార్లమెంట్ ప్రభారీ మాస్కు శ్రీనివాస్ రెడ్డి SC మోర్చా కార్యదర్శి వొంగాలా రామచంద్రు తదితరులు పాల్గొన్నారు

## టీజీ సెట్ 5వ తరగతి ప్రవేశ ఫలితాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహించిన టీజీ సెట్ 5వ తరగతి ప్రవేశ పరీక్ష మొదటి విడత ఫలితాలు శుక్రవారం వెల్లడించగా మండల కేంద్రంలోని హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. పాఠశాలలో చదువుతున్న ఏడుగురు విద్యార్థిని విద్యార్థులు ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దోర్జం ప్రభాకర్ తెలిపారు. కొడకండ్ల టిఎస్ ఆర్ఎస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఐదుగురు అమ్మాయిలు, మొండ్రాయి మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఒక అమ్మాయి, జనగామ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఒక అబ్బాయి సీటు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మురళి నాయక్

**కేసముద్రం ,ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి ):** మండలంలోని నారాయణపురం శివారు పిక్ల తండ గ్రామపంచాయతీ పరిధి లోక్యతండాకు చెందిన గుగులోత్ మేగ్య నాయక్ కుమార్తె స్వరూప-బాలు వివాహ వేడుకకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వాల మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ వూకంటి సారంగ రెడ్డి , యాకుబ్,రమేష్,నరేష్ ,మంగి లాల్, వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# “సహకార్ సే సమృద్ధి” పథకం క్రింద కొత్త సొసైటీలను ఏర్పాటు చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 20 : జిల్లాలో నూతనంగా మల్టీపర్పస్ పి ఏ సి ఎస్,ఫిషరీస్,డైరీ,సహకార సంఘాల సొసైటీలను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్ అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో డిస్టిక్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ (డిసిడిసి) సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన “సహకార్ సే సమృద్ధి” పథకం క్రింద జిల్లాలోని 255 గ్రామ పంచాయతీలలో మల్టీపర్పస్ సొసైటీలను వచ్చే ఐదు సంవత్సరాలలో ఏర్పాటు చేయాలని,సొసైటీలో ఉండే సభ్యుల ఆర్థిక అభివృద్ధి కోసం పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పన క్రింద పెట్రోల్ బంకులు,ఎల్పిజి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్,మీ- సేవ కేంద్రాలు,ఎరువుల దుకాణాలు,చౌకధర దుకాణాల ఏర్పాటుకు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల ద్వారా ఆర్థిక రుణ సాయం అందించడం అందించడం జరుగుతుందన్నారు.దీని ద్వారా సంఘం సభ్యులకు బహుళ ప్రయోజనాలు చేకూర్చడం జరుగుతుందన్నారు.ఇందుకు సంబంధిత అధికారులు అందరూ కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో డి సి ఓ ప్రసాద్ రావు,జడ్పీ సీఈఓ కాంతమ్మ,డిపిఓ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్,జిల్లా మత్స్య శాఖ



అధికారి షకీలా భాను, పశుసంవర్ధక శాఖ అధికారి, నాబార్డ్ ఏజీఎం షణ్ముఖం, డిసిసిబి సీఈఓ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ దినోత్సవం

తుంగతుర్తి ఏప్రిల్ 20,(ప్రజా జ్యోతి)

అంగన్వాడి కేంద్రాల్లో ఆట, పాటలు, చిలిపి చేష్టలతో మనసు దోచిన చిన్నారులు ఇప్పుడు పాఠశాలలకు ప్రమోట్ అవుతున్నారని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు. మండల పరిధిలోనీ గానుగుబండ గ్రామ



అంగన్వాడీ కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే, ఈసిసిఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే పట్టాలను అందించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... పిల్లలు జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు చాలా కీలక దశ అని ఈ దశలో పిల్లలకు అందించే ప్రేరణ అనుభవాలు వారి భవిష్యత్తుకు సంపూర్ణ అభివృద్ధికి వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తుందని పేర్కొన్నారు. పూర్వ ప్రాథమిక విద్యా ప్రాముఖ్యత పౌష్టికాహారం ప్రాధాన్యత గూర్చి తల్లులకు, చిన్నారులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీలు వాటి పాత్ర పిల్లలలో భాషా,సామాజిక భావోద్వేగా మరియు సృజనాత్మకత పరంగా పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాది వేయడం జరుగుతుందని పోషకాహార లోపానికి వ్యతిరేకంగా పిల్లల మరణాల రేటు మరియు పాఠశాల డ్రాప్ అవుట్ పిల్లలను తగ్గించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని చెప్పారు.త్రీ ప్లస్, ఫోర్ ప్లస్ పిల్లలకు అభివృద్ధి మైలురాళ్లు అనగా పిల్లల మానసిక కండరాల అభివృద్ధి మేధో వికాసం పిల్లలు ఎదుగుదల చూస్తూ పిల్లల ఆటపాటలతో ప్రీ స్కూల్ విద్యను అసెస్మెంట్ కార్డులో ఇచ్చారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జి శోభ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్ ,సరిత ,ఫిరోజ్ బేగం ఆయా మణెమ్మ ,ప్రమీల తల్లిదండ్రులు ఉష ,నవ్య ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డిస్టిక్ గవర్నర్ ప్రశంసలు అందుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ భీమా

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): డిస్టిక్ 320ఏ సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్ బాలం రాయి ఫంక్షన్ హాల్ డిస్టిక్ గవర్నర్ లయన్ హరి నారాయణ బట్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డిస్టిక్ కన్వెన్షన్ లో లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా అంబరాలంటిన సంబరాలు, సేవారంగంలో




లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా ఎన్నో అత్యున్నత పురస్కారాలను సాధించిన ఘనత మక్తల్ భీమాకు దక్కింది, డిస్టిక్ 320ఎలో అపూర్వ స్పందనతో అన్ని రంగాల్లో దూసుకెళ్తుంది, ఇంటర్నేషనల్ డైరెక్టర్స్%ఆ% గవర్నర్స్%ఆ% డిస్టిక్ 320ఎ క్యాబినెట్స్ సభ్యులతో ప్రశంసలు అందుకున్నడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో ఇంటర్నేషనల్ పిన్ అవార్డు రావడం పట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా సభ్యులందరూ హర్షం వ్యక్త పరచడం జరిగింది, ఇది క్లబ్ కు దక్కిన ఘనతని అందరి సభ్యుల సహకారంతో మరెన్నో అవార్డులు వస్తాయని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి.అంబదాసు రావు ధీమావ్యక్తపరచడంజరిగింది, 24-25 నూతన సంవత్సరానికి నూతన గవర్నర్ల ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ ప్రతినిధులు రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు, అడిషనల్ డిస్టిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ ఏ. రవికుమార్, క్లబ్ సెక్రటరీ యం.వాదిరాజ్, డిస్టిక్ చైర్ పర్సన్ అనుగొండ శ్రీనివాసులు, రీజియన్ సెక్రెటరీ కె.నాగరాజ్, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ వి.నరేందర్, లయన్ ఆడెం శ్రీనివాసులు (అడ్వకేట్), లయన్ శ్రావణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్20: నారాయణపేట నియోజకవర్గంలోని కోయిలకొండ మండలం సేరివెంకటాపూర్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి,మద్దతుగా మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి,ఆధ్వర్యంలో కోయిలకొండ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం...హాజరైన మహబూబ్ నగర్ లోకసభ బి ఆర్ ఎస్ అభ్యర్థి,ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి,మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ ,లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి,మాజీ కార్పొరేషన్ చెర్మన్లు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టల్ కార్డుల ద్వారా లెటర్లు పంపుతున్నామని కార్యకర్తల సమావేశంలో పోస్టల్ కార్డ్ లను ప్రారంభించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మన్నెశ్రీనివాస్ రెడ్డి,కారుగుర్తు కు ఓటు వేసి ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోయిలకొండ,మద్దూర్ మండల బిఆర్ఎస్ కార్యకర్తలుపాల్గొన్నారు



## రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు ఎవరు చేసినా చూస్తూ ఊరుకో


### రాజ్యాంగాన్ని రక్షించే వారికి మా మద్దతు
### జిల్లా కేంద్రంలో దళిత పొలిటికల్ జేఏసీ సమావేశం
### జేఏసీ చైర్మన్ వంగూరి జయశంకర్



దేశాన్ని పాలిస్తున్న పాలకులు రాష్ట్రంలో కొన్ని పార్టీల స్వభావం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నాయని అందుకు ఏ పార్టీ కొమ్ము కాసిన కూడా ఆ పార్టీలకు గుణపాఠం చెబుతామని నాగర్ కర్నూలు జిల్లా పొలిటికల్ జేఏసీ చైర్మన్ వంగూరి జయశంకర్ హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో దళిత రాజకీయ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న మతతత్వ బిజెపి పార్టీ, రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ భారత రాజ్యాంగాన్ని మారుస్తామని చేసిన ప్రకటనకు అనుసంధానంగా వత్తాసు పలకడానికి తీవ్రంగా ఖండించారు. త్వరలోనే మా మద్దతు పటికి ఉంటుందో బారి బహిరంగ సభ ద్వారా ప్రకటిస్తామన్నారు. రాజ్యాంగంలో ఉన్న ఒక్క అక్షరాన్ని కూడా రాయడానికి సంవత్సరాలు పట్టి ఈ నేతలు.. బావి భారతదేశానికి తమ జీవితాన్ని చెమటోడ్చి ప్రపంచ మేధావి అయిన డాక్టర్ అంబేద్కర్ ఈ దేశ అట్టడుగులో ఉన్న దళిత గిరిజన భోజన వర్గాల అభ్యున్నతి కోసం ఏర్పాటుచేసిన రాజ్యాంగాన్ని అమలు పరచడంలో పూర్తిగా విఫలం చెందారు. దానిని మార్చే కుట్రలు ఎవరు చేసినా సహించే ప్రసక్తి లేదని గటుగా హెచ్చరించారు. దళిత పొలిటికల్ జేఏసీ గౌరవ అధ్యక్షుడు అవుట శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా నూతన సంపూర్ణ జేఏసీ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్గా వంగూరి జయశంకర్, జిల్లా కన్వీనర్లుగా గోరటి సూర్యనారాయణ, సోషల్ మీడియా ఇన్చార్జిగా జెట్టి తిరుపతయ్య, అచ్చంపేట కరీంనగర్ గా గంధం అంతయ్య, కొల్లాపూర్ కన్వీనర్ గా జోగుజ్యోతి, కల్వకుర్తి కరీంనగర్గా యాదగిరి లతో పాటు వివిధ మండలాల ఇన్చార్జిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎంఈఓ కొండారెడ్డి పదవి విరమణ సన్మానం

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో శనివారము మండల విద్యాధికారి కొండారెడ్డి పదవి విరమణ



సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కారక్రమానికి సన్మాన గ్రహీత కొండారెడ్డి, ముఖ్య అతిథులు మల్దకల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సురేష్,అమరవాయి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరేష్ హాజరయ్యారు.ఎంఈఓ కొండారెడ్డి దంపతులకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలోఎంఆర్ సి స్టాఫ్ సీసీఓ విజయకుమార్, ఎంఐఎస్ వెంకటేష్,సిఆర్పి పద్మమ్మ,పరమన్న పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ తనిఖీల్లో ఏలాంటి రశీదులు లేని రూ.1,14,900 లు సీజ్



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 20 : లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో,సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో భాగంగా ఏలాంటి రశీదు లేని రూ.1,14,900 లను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.కెటి దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ని నందిన్నె చెక్ పోస్టు దగ్గర తనిఖీ చేయగా, ఒక వాహనం లో ఏలాంటి రశీదు లేని రూ. 52,000లు, ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోని పుల్లూరు చెక్ పోస్ట్ దగ్గర రూ.62,900 లను (మొత్తం రూ.1,14,900లు) గుర్తించి,సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన రూ.50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 43.75 లీటర్ల పట్టివేత

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని భూత్పూర్ గ్రామంలో గ్రామానికి చెందిన పెద్ద చెన్నయ్య గౌడ్ అనే



వ్యక్తి ఇంట్లో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 76,160/- రూపాయల 43,75 లీటర్ల మద్యం పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి విచారణ అనంతరం అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన పెద్ద చెన్నయ్య గౌడ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరు అక్రమంగా మద్యం నిల్వ ఉంచరాదని మరియు రవాణా చేయరాదని ఎస్ఐ హెచ్చరించారు. లేనియెడల వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

### ఎంపీడీవో వెంకట్ రాములు

కల్వకుర్తి ,ఏప్రిల్20( ప్రజాజ్యోతి) :గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు నిరంతరం కృషి చేయాలని ఎంపీడీవో ఎన్. వెంకట్ రాములు పేర్కొన్నారు. మండలంలోని సుద్ధకల్ ,



తుర్కలపల్లి గ్రామపంచాయతీలను శనివారం ఆయన విజిట్ చేశారు. ఈ సందర్భంగా జిపి రికార్డులు పరిశీలించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, నర్సరీలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగనీటి సమస్య రాకుండా కార్యదర్శులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. దాంతోపాటు పారిశుద్ధ్య నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శులు, జి పి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి క్లబ్ కు ఎక్సలెన్స్అవార్డు

కల్వకుర్తి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో కల్వకుర్తి లైన్స్ క్లబ్ అధ్యక్షునికి ఎక్సలెన్స్ అధ్యక్షులు అవార్డు లభించింది శనివారం హైదరాబాదులో నిర్వహించిన 8వ కన్వెన్షన్ లో ఈ అవార్డును రమేష్ కు మాజీ గవర్నర్, డిస్టిక్ 320 మల్టిపుల్ వైస్ చైర్మన్ జూలూరు రఘు అందజేశారు.రమేష్ ను లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు జూలూరు రమేష్ బాబు, డాక్టర్ రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ వెంకటాచలం, రమేష్ చంద్ర లు అభినందించారు.కల్వకుర్తి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రమేష్ కార్యదర్శి శ్రీధర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మిరియాల శ్రీనివాస్ రెడ్డి లు ఉన్నారు రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అవార్డు రావడం పట్ల ఆనందంగా ఉందని కల్మిచర్ల రమేష్ అన్నారు.



## ‘ఈటల’ ను గెలిపించాలని బీజేపీ నాయకుల ప్రచారం

మౌలాలి, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): మే 13 వతేది న జరగనున్న ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి ఈట ల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాల ని ఆ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు,సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ లు కోరారు.శనివారం మౌలాలి డివిజన్ పరిధి లోని ఆర్టీసీ కాలనీ, హను మాన్ నగర్, కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఇంటి ఇంటికి వెళ్ళి ప్రజలను కలిసి కరపత్రాలను పంపి ణీ చేశారు. మల్కాజిగిరి లో దీర్ఘకాలికంగా ఉన్న రైల్వే గేటు సమస్యలతో పాటు ఈ ప్రాంత సమగ్రాభివృద్ధి కి ప్రతి ఒక్కరూ ‘కమలం’ గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, మహేష్ యాదవ్, వేణు, ధనరాజ్, సతీష్, శ్రావణ్, శేఖర్, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 36 మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపిక

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 20 : మండల పరిధిలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల నుండి 36 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యారు.అమరవాయి పాఠశాలనుండి 16 మంది, నీలిపల్లి పాఠశాల నుండి13 మంది,పాల్వాయి పాఠశాల నుండి నలుగురు, బూడిదపాడు,పెద్దపల్లి, బిజ్వారం హరిజన పాఠశాలల నుండి ఒక్కొక్కరు చొప్పున మొత్తం 36 మంది ఎంపికైనట్లు స్కూల్ కాంప్లెక్స్ జిహెచ్ఎం నరేష్ తెలిపారు.ఎంపికయిన విద్యార్థులకు,అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.విద్యా సంవత్సరం చివరి ఏప్రిల్ 23 వ తేదీన అన్ని పాఠశాలల్లో జరిగే తల్లిదండ్రుల సమావేశానికి పాఠశాలల తల్లి దండ్రులు అందరూ హాజరై విద్యార్థులు ప్రగతి పత్రాలను అందుకొని వారి ప్రగతిని తెలుసుకోవాలని ఆయన తెలిపారు.



## పారా బాయిల్డ్ మిల్లు తనిఖీ

కల్వకుర్తి, ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి పట్టణంలో గల ఏం/ఏస్ లక్ష్మీ వెంకట నరసింహ స్వామి పారా బాయిల్డ్ ఇండస్ట్రీస్ లో శనివారం హైదరాబాద్ సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ టీం అకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలలో సీఎంఆర్ వడ్లకు సంబంధించి లెక్కలు సరిచూడగా మిల్లులో 2,86,694 బస్తాలు తక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని డీఎస్ఓ స్వామి కుమార్ తెలిపారు. వాటి విలువ సుమారు రూ. 23.3 కోట్లు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిల్లు యజమానిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదించినట్లు డిఎస్ఓ వెల్లడించారు. తనిఖీలలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు, డీటీలు ఉన్నారు.

## మెదక్ కు తరలిన కాంగ్రెస్ నాయకులు

మల్కాజిగిరి, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంప ల్లి హన్మంతరావు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమా నికి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్ ల నుంచి కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు ర్యాలీ గా బయలు దేరి వెళ్ళారు. సీఎం రేవంత్ రెడ్డి హాజరై న ఈ ర్యాలీ కార్యక్రమం లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు , మల్కాజిగిరి మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హన్మంత రావు తో కలిసి మల్కాజి గిరి నేతలు పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమాని కి తరలి వెళ్ళిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఎంజీ కె నయూమ్ ఖాన్, పోతు ల పూలపల్లి రాము యాదవ్, వినోద్ యాదవ్, పిట్ల నాగరాజు, మోహన్ రాజ్,సందీప్ గౌడ్, సంతో ష్ రాందాసు, వెంకటేష్ , ధరణ్ కుమార్, షకిల్, ఫరాజ్, కన్నా, గణేష్, వెంకట్, రాజు తదితరులు పాల్గొ న్నారు



## బైండోవర్ ఉల్లంఘించిన మహిళకు జైలు శిక్ష విధించిన తహసిల్దార్



**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** మండలంలోని రామన్నగూడెం గ్రామం వాలు తండాకు చెందిన కునుసోతు సరిత (33), బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నాటు సారా అమ్ముతూ పట్టుబడిన సందర్భంగా కొడకండ్ల తహసిల్దార్ సి. అంజయ్య శుక్రవారం రెండు నెలల జైలు శిక్ష విధించినట్లు పాలకుర్తి ఎక్సైజ్ సీఐ బి.సంతోష్ రెడ్డి తెలిపారు. సరితను నర్సంపేటలోని మహిళల ప్రత్యేక జైలుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా నాటు సారా తయారు చేసిన, అమ్మకాలు జరిపిన కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సి.ఐ. సంతోష్ రెడ్డి తెలిపారు.

## వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు



**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జనగామ సూర్యపేట జాతీయ రహదారి లోని కొడకండ్ల పోలీస్ స్టేషన్ పరిధి లోని మొండ్రాయి గిర్ని తండా చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన పోలీసు చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం పోలీసులు వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణంగా పరిశీలించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి. కొడకండ్ల ఎస్సై బండి శ్రావణ్ కుమార్, సిఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ర్యాంకర్‌ను సత్కరించిన డాక్టర్ సుగుణాకర్ రాజు



**రఘునాథ పల్లి, ఏప్రిల్ 20( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి సివిల్ ర్యాంకు సాధించి ఐఏఎస్ కానున్న రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రణయ్ కుమార్ ను శనివారం జనగామ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజ్ సన్మానం చేశారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి అంచలంచె లుగా అత్యున్నత స్థాయికి ఎదిగిన ప్రణయ్ కుమార్ ను యువత స్ఫూర్తిగా తీసు కోవాలన్నారు. మన ప్రాంతం నుండి ఐఏ ఎస్ ర్యాంకు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. తల్లి దండ్రులకు గ్రామానికి కీర్తి తెచ్చాడన్నారు.. ఈ సందర్భంగా ప్రణయ్ కుమార్ తల్లిదండ్రులు ప్రభాకర్ లక్ష్మిలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రణయ్ కుమార్ తల్లిదండ్రులు కొయ్యడ ప్రభాకర్ లక్ష్మి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సుల్తాన్పూర్ మాజీ సర్పంచ్ అంబాల చందు గౌడ్



**రేగొండ, ప్రజా జ్యోతి ఏప్రిల్ 20:** రేగొండ మండల సుల్తాన్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంబాల చందు గౌడ్ మరియు వార్డు మెంబర్లు ఇతర బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరినారు. ఇరువురిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గండ్ర సత్యనారాయణ శాలువాగప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు గాజర్ల పురుషోత్తం, కోడూరి శ్రీనివాస్ ,గట్టు రవి టిఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు కాసెట్టి వరదరాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజర్ల రామదాసు, అంబాల కుమారస్వామి ,గాజర్ల వెంకటేష్ తో పాటు మరో 50 మంది చేరినారు.

## అకాల వర్షంతో తడిసిన ధాన్యం

* చేతికొచ్చిన పంట నీళ్లపాలు
* ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు



**ఎల్కతుర్తి,ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** ఆరుగాలం చేసి పండించిన పంట చేతికొచ్చిన తరుణంలో అకాల వర్షం రైతులను నిండా ముంచింది. మండలంలో శనివారం కురిసిన వర్షానికి వరి కోసి ఆరబెట్టిన ధాన్యం నీట తడవడంతో రైతులు లబోదిబోమంటున్నా రు.ఆకస్మికంగా వర్షం పడడంతో వరి రైతులకు శాపంగా మారింది. మండలంలో ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. వరి కోసిన అనంతరం ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులు తమ కండ్ల ముందే ధాన్యం తడుస్తుంటే కాపాడుకునే ప్రయత్నం చేసినప్పటికీ చాలాచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని రైతులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కారు గ్యారేజ్‌లోనే ఉంది...

- కారు స్పీడు లేదు.. గులాబీ జెండా ఎగిరింది లేదు
- రసమయి మొదట నీ ఎత్తు కొలుచుకొని పొన్నం ను విమర్శించు
- నీ అహంకారమే మానకొండూరులో నీ ఓటమి
- ఆరు గ్యారెంటీలే మళ్లీ ఎంపీ స్థానాలను గెలిపిస్తాయి
- కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి



**ఎల్కతుర్తి, ఏప్రిల్20 (ప్రజా జ్యోతి):**కారు ఇంకా గ్యారేజీ లోనే ఉంది కారు స్పీడ్ పెరిగింది లేదు గులాబీ జెండా ఎగిరింది లేదు కానీ బిఆర్ఎస్ నాయకులు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద జరిగినటువంటి బి.ఆర్.ఎస్ రోడ్ షో కార్యక్రమంలో బోయిని పల్లి వినోద్ కుమార్ మాట్లాడినటువంటి మాటలలో కరీంనగర్ ను నేనే అభివృద్ధి చేశాను అనడం విడ్డూరంగా, హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రణాళిక చైర్మన్ గా ఉండి కరీంనగర్ పార్లమెంటుకు ఎన్ని నిధులు వచ్చే విధంగా కృషి చేసినారో.. ఐదు సంవత్సరాల కాలం పాటు ఎంపీగా ఉండి ఎన్ని నిధులు తెచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలను అధికారం చేపట్టిన 10 రోజుల వ్యవధిలోనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణంకు శ్రీకారం చుట్టడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ ఆర్టీసీ పైన బురద చల్లె ప్రయత్నం బిఆర్ఎస్ పార్టీ చేస్తుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వము మహాలక్ష్మి స్కీం కింద ఒక వెయ్యి 125 కోట్ల రూపాయలను చెల్లించింది గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ప్రతి కుటుంబానికి చెల్లిస్తున్న మాట నిలబెట్టుకొని ఇచ్చిన మాట ప్రకారం గా 200 కోట్ల రూపాయలను ప్రజల పక్షాన ప్రభుత్వం చెల్లించింది. మూడో గ్యారెంటీగా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద గత ప్రభుత్వంలో ఎన్నో ఆంక్షలున్న పది లక్షల రూపాయలతో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం ఇవ్వాలని సంకల్పంతో ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పటివరకు 1089 కోట్ల రూపాయలు చెల్లించింది వంట గ్యాస్ 500 రూపాయలకే చెల్లి ఇస్తామన్న మాటకు ప్రకారంగా ఎల్ పి జి గ్యాస్ వినియోగించుకున్న వినియోగదారులకు ఇప్పటివరకు 89 కోట్ల రూపాయలు చెల్లించింది. ప్రభుత్వం ఏర్పడి ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నప్పటికీ వాటిని చూసి జీర్ణించుకోలేక వర్షాలు లేక ఎండిపోతున్నటువంటి పొలాలలో ఫోటోలకు ఫోజులిచ్చి రైతులకు న్యాయం చేస్తా ఉన్నాం అనే విధంగా డబ్బా కొట్టుకోవడం కాకుండా గత ప్రభుత్వంలో కూడా ఎండి పొలాలకు ఎంత నష్టపరిహారం చెల్లించారో చెప్పాలి అన్నారు. మరోసారి రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను నోటికి వచ్చినట్లు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని మానకొండూరు ప్రజలు చీకొట్టిన కూడా రసమయి బాలకిషన్ కు బుద్ధి ఇంకా మారలేదని అన్నారు. మాట్లాడే ముందు ఒళ్ళు జాగ్రత్త పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, బొల్లెపోగు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రత్నాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్, హుస్నాబాద్ నియోజకవర్గ సీనియర్ యూత్ నాయకులు అంబాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి



* ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు

**వెంకటాపురం,ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పాలెంవాగు ప్రాజెక్ట్ ను నమ్ముకొని రైతులు వేసిన వందలాది ఎకరాల వరి పంటలతో పాటు,మిర్చి,మొక్కజొన్న పంటలు కూడా ఎండి పోయాయని ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహామూర్తి తెలియజేసారు.శనివారం అయన రైతులతో పాటు బర్లగూడెం పంచాయతీ లోని వరి పంటలను పరిశీలించుట జరిగింది.పాలెంవాగు ప్రాజెక్ట్ నీళ్లు రాకపోవడం కారణంగానే చేతికొచ్చిన వరి పంటలు ఎండి పోయినట్లు రైతులు నర్సింహా మూర్తి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రక్కనే ప్రవహిస్తున్న గోదావరి నదీ జలాలు ఈ ప్రాంత రైతాంగానికి చుక్క నీరు కూడా ఉపయోగపడటం లేదన్నారు.ఈ ప్రాంత గోదావరి జలాలను పక్క రాష్ట్రాలకు తరలిస్తూ ఈ ప్రాంత రైతాంగానికి పాలకులు తీవ్ర నష్టం చేస్తున్నారని అయన ఆరోపించారు.ఈ ప్రాంత రైతుల కోసం ఏర్పాటు చేసిన పాలెంవాగు ప్రాజెక్ట్ కూడా నిరూపయోగంగా మారిందన్నారు.సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్ట్ నీళ్లను ఆదా చేయకుండా వేలక్యూ సెక్కుల నీళ్లు గోదావరిలో వృధాగా వదిలేశారని ఆయన ఆరోపించారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా యాసంగిలో వేసిన రైతుల పంటలు ఎండి పోయి తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు అందుబాటులో ఉండడం లేదన్నారు.ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి దశాబ్ద కాలం దాటుతున్న ఇంకా పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు కాలేదని అన్నారు.పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ ప్రాజెక్ట్ ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు.అలాగే నూతనంగా ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించు కోకపోవడం అన్యాయం అన్నారు.ఈ ప్రాంత అధికార,ప్రతిపక్ష పార్టీలు పాలెం వాగు ప్రాజెక్ట్ పైన ఎందుకు మాట్లాడడంలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన యాసంగి పంటలు కళ్ళ ముందే ఎండి పోవడంతో రైతులు కన్నీటి పర్యంతం అయినట్లు ఆయన తెలిపారు.యాసంగి లో వరి పంటలు ఎండిపోయిన రైతులను ప్రజా ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులకు ఎకరానికి యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని నర్సింహా మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే యాసంగిలో వరి పంటలు ఎండిపోయిన రైతుల బ్యాంకు రుణాలను కూడా మాఫీ చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు ఇర్ప.బాబు, అట్టం.శివ, చేలే.బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో సీట్లు సాధించిన గిరిజన విద్యార్థులు



**రఘునాథపల్లి, ఏప్రిల్ 20( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలంలోని మంగళి బండ తండా ప్రాథమిక పాఠశాలలో 4వతరగతి చదువుతున్న 12 మంది (అందరు) విద్యా ర్థులు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాయగా అందులో మొదటి లిస్టులో ఐదుగురు విద్యార్థిలు ప్రతిభ కనబర్చి ఐదవ తరగతికి ఎంపికైనారు.ఎంపికైనవారిలో.గుగులోతు శాన్వి, సునావత్ శ్రావణి, బానోత్ లోహిత, గుగులోతు నందిని, అంగూద్ సంజయ్ గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు అభినందించి, మాట్లాడుతూ ప్రతియేటా మా పాఠశాల నుంచి రాసిన ప్రతిఒక్కరికీ గురుకుల పాఠశాల సీట్లు రావడం చాలా సంతోషకర విషయమని విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి చక్కటి ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లేలా ఉపాధ్యాయులం నిరంతరం కృషి చేస్తున్నామని మొదటి లిస్టులో ఐదుగురికి రాగ మిగిలిన రెండు మూడు లిస్టుల వరకు అందరికీ సీట్లు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.గురుకుల పాఠశాల సీట్లు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు రవీందర్, ఖాజాపరుద్దీన్ మరియు గ్రామస్తులు అభినందించారు.

## సంఘమిత్ర కళాశాలలో మెగా జాబ్ మేళా



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 20.** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో తేది .22. ఏప్రిల్ 2024 రోజున మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్, ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో జెన్ ప్యాక్ట్ కంపెనీ లో 250 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు, 2020 నుండి 2024 వరకు డిగ్రీ, పిజి, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ జాబ్ మేళాకు హాజరగు అభ్యర్థులు తమ వెంట రెస్యూమ్, స్మార్ట్ ఫోన్, హెడ్ సెట్ తీసుకురావాలని పేర్కొన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు వరంగల్ హైదరాబాద్ ప్రాంతాలలో పనిచేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలలో వాణి విద్యానికేతన్ హవా...

**రేగొండ (ప్రజా జ్యోతి ):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ నిర్వహించిన ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష మొదటి విడుత ఫలితాలలో వాణి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.పరీక్షకు హాజరైన 25మంది విద్యార్థులలో 16 మంది సీటు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సర్వు రజిన్ కుమార్,మాట్లాడుతూ సీటు సాధించిన విద్యార్థి, విద్యార్థులనుఅభినందించారు. సీటు రాని విద్యార్థులు అధైర్యపడవద్దని ఇంకా మిగిలిన దశ ఫలితాలలో సీటు సాధిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాజు, దేవేందర్, రమేష్, మాలత తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజం

- 31 ఏళ్లుగా విద్యా రంగంలో సేవలు
- కృష్ణా సేవలు ఎనలేనివి
- విద్యాధికుడికి ఘన వీడ్కోలు
- కరీంనగర్, వరంగల్ ఆర్సీ డిస్ వెంకన్న



**మరిపెడ, ఏప్రిల్20 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విద్య వ్యవస్థలో పనిచేసే వారు సమాజంలో ఏప్పటికి గురువులుగానే కీర్తింపబడతారని కరీంనగర్, వరంగల్ ఆర్సీ డిస్ వెంకన్న అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కావేటి కృష్ణ కుమార్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. గడచిన 31 ఏళ్లుగా కృష్ణ విద్యావ్యవస్థలో ఎందరో విద్యార్తులను ఉన్నత శిఖరాలను చేర్చారని, మట్టిలో పుట్టిన మాణిఖ్యాలను విద్యతో సాన పట్టి సమాజంలో నిలదొక్కుకునేల చేశారన్నారు. విశాఖ పట్నంలో ఉపాధ్యాయులు గా ప్రారంభం అయిన కృష్ణ ప్రస్థానం మహబూబాబాద్ జిల్లా మరిపెడలో ప్రిన్సిపాల్ గా ముగిసిందన్నారు. ఈ మధ్య కాలంలో ఎన్నో బదిలీలు, ఎన్నో సాధక బాధకాలు, కుటుంబాన్ని సైతం వదిలి పెట్టి విద్యార్థుల కోసమే ఆయన అధిక సమయం కేటాయించారన్నారు. ఆయన జీవితం ఇంట్లో కన్నా పాఠశాలలోనే అధికంగా గడచిందని, అందుకే ఇన్నేళ్ల తన ఉద్యోగ జీవితంలో ఒక్క మచ్చ కూడా లేదన్నారు. నేటి విద్యార్థులు, యువత ఆయన్ని ఆదర్శనంగా తీసుకొని క్రమశిక్షణా తో విద్యని అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరాలని ఆకాక్షించారు. పాఠశాలలో విద్యార్తులకే కాదు ఆయన సమాజ సేవ లోను అందరికి ఆదర్శమని, అనాథ బాలల చేయుటకీ గత 15ఏళ్లుగా ఆర్థికంగా ప్రతినెలా చేయుటనిస్తూ, ప్రపంచ వ్యాప్తంగా మన్ననలు పొందరన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్సీ కుమార్, రిటైర్డ్ ఆర్సీ లు మహేష్ సత్యనారాయణ, పలు జిల్లాలకు చెందిన ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఆన్యువల్ డే కార్యక్రమం



**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** మండలం లోని నీలిబండతండ గ్రామపంచాయతి లోని అంగన్వాడీ సెంటర్ లో అన్యువల్ (ఈసిసిఈ) డేని అంగన్వాడీ టీచర్ భానోతు సత్తెమ్మ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తెమ్మ మాట్లాడుతూ పిల్లల చదువు తో పాటు వారి ఎదుగుదల గురించీ అంగన్వాడీ లో నేర్చుకున్నట్టువంటి ఆటలు. పాటలు. తెలుగు అక్షర పరిచయాలు బాషా పరిచయం వంటివి తదితర విషయాలను తల్లులకు వివారించారు. ప్రతిరోజూ పిల్లలను అంగన్వాడీ సెంటర్ కు పంపించాలని సూచించారు. అనంతరం చేతి శుభ్రత, పరిసరాలు శుభ్రత, వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సిహెచ్. స్వామి, అంగన్వాడీ టీచర్ భానోతు సత్తెమ్మ . ఏఎన్ఎం చైతన్య, ఆశ వర్కర్ అనిత, సిఏ సునిత, వెల్పేర్ బుజ్జమ్మ, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



## 3,00,000 నగదు సీజ్

**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న మూడు లక్షల రూపాయల నగదును శనివారం మొండ్రాయి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు సీజ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కొడకండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మొండ్రాయి చౌరస్తాలో ఏర్పాటుచేసిన పోలీసు చెక్ పోస్ట్ వద్ద కమిషనర్ ఆదేశాల మేరకు పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, కొడకండ్ల ఎస్సై శ్రావణ్ కుమార్, సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టగా హైదరాబాదు నుండి తిరుమలగిరి కి వెళ్తున్న టీఎస్ 08 యుజి 1688 వాహనంలో తరలిస్తున్న 3,00,000 రూపాయల నగదును గుర్తించారు. నగదు తరలిస్తున్న వ్యక్తి రాకేష్ కుమార్ ఒరిస్సా రాష్ట్రంలోని బాలేశ్వర్ కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ప్రస్తుతం హైదరాబాదులో నివాసం ఉంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందిన భారత్ మోడీతోనే సాధ్యం

*బానోతు కృష్ణ నాయక్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ పార్లమెంట్ పరిధి మరిపెడ పట్టణ కేంద్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బుల్లెట్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా బీజేపీ ఎంపీ అభ్యర్థి ప్రో. సీతారామ్ నాయక్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కృష్ణ నాయక్ ఓటర్లను కోరారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మోడీతోనే భారత దేశం అభివృద్ధి చెందుతుందని కోరారు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భూక్యా లింగం సీనియర్ నాయకులు కాంతమ్మ జనార్దన్ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్. హుస్సేన్ నాయక్ పట్టణ ఉప అధ్యక్షులు జగన్ నాయక్ బూత్ అధ్యక్షులు వెంకటేష్ పులి శ్రీను సాగర్ రవీందర్ రఘు బూత్ కార్యదర్శి ఉదయ్ నాయక్ బీజేవైఎం నాయకులు నాగ వెంకటేష్ నాయక్ శ్రీధర్ పండు రాజేష్ పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయండి

*ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ సదస్సుకు విచ్చేస్తున్న మందకృష్ణ మాదిగ సభని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరై సభని విజయవంతం చేసి మన చిరకాల వాంఛ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ధ్యేయంగా పనిచేస్తున్న మందకృష్ణ మాదిగ కోసం మనం మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎస్సి వర్గీకరణ ద్వారానే ఎస్సీలలోని 59 కులాలు సరి సమానంగా లబ్ధి పొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మలహర్ రావు మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ,మండల ఉపాధ్యక్షులు అంబాల వెంకటేష్, కొలుగూరి శ్రీకాంత్, నాయకులు ఇనుగాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో మెరిసిన వెంపటి ప్రభుత్వ పాఠశాల ఆణిముత్యాలు

## విద్యార్థుల ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు




తుంగతుర్తి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) 2024-25 విద్యా సంవత్సరం గాను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11 నిర్వహించగా ప్రవేశ పరీక్ష ఫలితాలు శుక్రవారం గురుకులాల సొసైటీ విడుదల విడుదల చేయగా మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల నుండి 18 మంది విద్యార్థులలో 13 మంది బాలికలు 05 బాలురు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామ నర్సమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మా పాఠశాల నుండి అత్యధికంగా విద్యార్థులు గురుకులాలకు ఎంపిక కావడం సంతోష దాయకమని అన్నారు. మా పాఠశాలకు వివిధ గ్రామాల నుండి వచ్చి విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న విద్యార్థులకు గురుకులాల్లో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడంతో నేడు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం భీవనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య,పాలకూరి జ్యోతి,మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, రమాదేవి, మంజుల లు అభినందలు తెలిపారు. ఒకే పాఠశాల నుండి 18 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంతోషకరం ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య గ్రామీణ ప్రాంతంలో విద్యనభ్యసిస్తూ గురుకుల ప్రవేశ పరీక్షల ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ సూర్యాపేట జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో పోటీ పరీక్షల్లో రాణించుటకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని తల్లిదండ్రులకు తరపున విజ్ఞప్తి చేశారు.


# ప్రచార పర్మిషన్.. ఇక సులువు

**-'సువిధ' యాప్ తో సులభం..**
**-48 గంటల్లోనే అనుమతులు**
**-గతంలో కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి..**
**-నేడు అంతా ఆన్ లైన్ లోనే..**

నిడమనూరు, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి): గతంలో ఎన్నికల ప్రచారానికి సం బంధించి ఓ సమావేశం నిర్వహించాలంటే అనుమతి కోసం తెల్ల కాగితాలపై రాసి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. అధికారులకు సమయం దొరికినప్పుడు అనుమతులిచ్చేవారు. ఈ విధానం నాయకులకు తలనొప్పిగా ఉండేది. ప్రస్తుతం అను మతులు సులువుగా లభిస్తున్నాయి. దీనికి కారణం ఓ యాప్. ఎన్నికల సంఘం సువిధ' అనే పేరుతో యాప్ ప్రవేశపెట్టింది. దీని వల్ల సమావేశాల అను మతుల జారీకి అధికారుల వద్దకు వెళ్లాల్సిన పనిలేదు. యాప్లో దరఖాస్తు చేసుకుంటే చాలు.. అనుమతులు జారీ చేస్తారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి గురువారం నామినేషన్ల పత్రాల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. నామినేషన్ల ఘట్టం పూర్తికాగానే ప్రచారం జోరుగా సాగనుంది. ప్రధాన పార్టీలు సభలు, సమావేశాల దృష్టి సారించనున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటారు. ర్యాలీలతో హోరెత్తిస్తారు. అయితే అభ్యర్థులు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలన్నా.. మందస్తు అనుమతులు పొందాల్సి ఉ ంటుంది. ఇందుకు సువిధ యాప్లో దరఖాస్తు చేసుకోవాలి.




-పార్లమెంట్ పరిధిలో కలెక్టర్.. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో 07 అసెంబ్లీ నియోజక వర్గాలున్నాయి. ఒక పార్టీకి చెందిన ప్రచార వాహనం పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో తిరగాల్సి వస్తే ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించే కలెక్టర్ అనుమతిస్తారు. ప్రధాన నాయకులు హెలికాప్టర్లలో వస్తే దీని అనుమతి కలెక్టర్ వద్దే తీసుకోవాల్సి ఉంటుంది. ఇది కూడా 'సువిధ' ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.




-అసెంబ్లీ పరిధిలో ఏఆర్వోలు ... పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రచారానికి ఏఆర్వోలు అనుమతులు జారీ చేస్తారు.నియోజకవర్గ పరిధిలో వాహనాలు, ప్రజలతో కలిసి ర్యాలీలు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాల ఏర్పాటు, లోడ్ స్పీకర్లు, జెండాలు, పోస్టర్ల వినియోగం, ఇంటింటి ప్రచారం...ఇలా ఏ కార్యక్రమానికి కైనా అనుమతి పొందాల్సిందే.

-'సువిధ' యాప్ ఇలా దరఖాస్తు చేసుకోవాలి..
-సెల్ ఫోన్లులో గూగుల్ ప్లే స్టోర్ ద్వారా "సువిధ" యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి.
-సమావేశం నిర్వహించే వివరాలతో పాటు తమకు ఏ విధమైన అనుమతులు కావాలో అందులో నమోదు చేయాలి.
-అనుమతులకు సంబంధించి మీసేవ కేంద్రంలో చలాన్ చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించిన చలాన్ రసీదు, 'సువిధ' యాప్లో నమోదు చేసిన వివరాలు రిటర్నింగ్ అధికారికి, అసెంబ్లీ పరిధిలోని ఏఆర్వో కార్యాలయాల్లో అందజేయాలి.
-ఎలాంటి జాప్యం లేకుండా దరఖాస్తులు ఎన్నికల అధికారులకు చేరిన 48 గంటల్లోనే అనుమతులు జారీ చేస్తారు.
-అనుమతి జారీలో జాప్యం జరిగితే సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు.

## టిడిపి ఆధ్వర్యంలో మాజీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మ దినోత్సవం తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు ఆధ్వర్యంలో శనివారం కోదాడ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తిరిగి ఆంధ్రప్రదేశ్ కు



ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఆయన నూరేళ్లు ఆనందంగా జీవించాలని రాష్ట్ర, దేశ రాజకీయాలను శాసించాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ, బొల్లు రామకృష్ణ, ఉప్పగండ్ల శ్రీనివాసరావు, రోశయ్య , సహదేవ్, కోదాడ రేవంత్ రెడ్డి, బాబా షరీఫుద్దీన్, హనుమంతరావు, ఏటుకూరి సురేష్, కొత్త నరేష్ రెడ్డి, ముంద్ర రామారావు, శోభన్ బాబు ,కొత్త హనుమారెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ దినోత్సవం

తుంగతుర్తి ఏప్రిల్ 20,(ప్రజా జ్యోతి) అంగన్వాడి కేంద్రాల్లో ఆట, పాటలు, చిలిపి చేష్టలతో మనసు దోచిన చిన్నారులు ఇప్పుడు పాఠశాలలకు ప్రమోట్ అవుతున్నారని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు. మండల పరిధిలోనీ గానుగుబండ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే, ఈసిసిఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న చిన్నారులకు అంగన్‌వాడీ సెంటర్లలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే పట్టాలను అందించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... పిల్లలు జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు చాలా కీలక దశ అని ఈ దశలో పిల్లలకు అందించే ప్రేరణ అనుభవాలు వారి భవిష్యత్తుకు సంపూర్ణ అభివృద్ధికి వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తుందని పేర్కొన్నారు. పూర్వ ప్రాథమిక విద్యా ప్రాముఖ్యత పౌష్టికాహారం ప్రాధాన్యత గుర్చి తల్లులకు, చిన్నారులకు అవగాహన కల్పించారు. అంగన్వాడిలు వాటి పాత్ర పిల్లలలో భాషా,సామాజిక భావోద్వేగా మరియు సృజనాత్మకత పరంగా పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాది వేయడం జరుగుతుందని పోషకాహార లోపానికి వ్యతిరేకంగా పిల్లల మరణాల రేటు మరియు పాఠశాల డ్రాప్ అవుట్ పిల్లలను తగ్గించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని చెప్పారు.త్రీ ప్లస్, ఫోర్ ప్లస్ పిల్లలకు అభివృద్ధి మైలురాల్లు అనగా పిల్లల మానసిక కండరాల అభివృద్ధి మేధో వికాసం పిల్లలు ఎదుగుదల చూస్తూ పిల్లల ఆటపాటలతో ప్రీ స్కూల్ విద్యను అసెస్మెంట్ కార్డులో ఇచ్చారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జి శోభ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్ ,సరిత ,ఫిరోజ్ బేగం ఆయా మణెమ్మ ,ప్రమీల తల్లిదండ్రులు ఉష ,నవ్య ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలి

## ఏఐటియుసిరాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ...

నడిగూడెం, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి: మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం జనరల్ బాడీసమావేశం నడిగూడెం మండల కేంద్రంలో శనివారం రోజు మండల కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే ఫలాలను అర్హులైన కార్మికులందరికీ తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదవశతు చనిపోతే వారి కుటుంబానికి ఇప్పుడున్న ఆరు లక్షల 30000 కాకుండా పది లక్షల రూపాయలకు పెంచాలని సహజ మరణానికి మూడు లక్షలు వరకు పెంచాలని ఇంట్లో ఆడ కూతురు పెళ్లి అయితే 50 వేల రూపాయలు ఇవ్వాలని నిర్మాణ కార్మికులందరికీ పి ఎఫ్ మరియు ఈఎస్ఐ సౌకర్యం కల్పించి పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో అడ్డాలలో షెడ్లని ఏర్పాటు చేసి సురక్షితమైన మంచినీటిని ఏర్పాటు నిజమైన కార్మికులకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ ఫలాలు అందుకుండ మధ్య దళారీలు ప్రయత్నిస్తున్నారని వారికి అడ్డుకట్ట వేయాల్సినటువంటి అధికారులు




సోధ్యం చూస్తున్నారని అరువైన వారికి సంక్షేమ అందాలనిఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోమండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం మండల సంఘం సమావేశంలో మండల నూతన భవన నిర్మాణ సంఘం ఎన్నికలు ఏ కంగ్రీవంగా నిర్వహించారు. మండల అధ్యక్షులుగా ఎండి అఫ్జల్, ఉపాధ్యక్షులుగా పల్లపు శీను,డేరంగుల వీరన్న, గుంజ వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి మల్లికార్జున్, సహాయ కార్యదర్శిగా దేవరంగుల దుర్గారావు,పల్లపు శేఖర్,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పల్లపు గోపాల్,మెండం వీరయ్య,కోశాధికారిగా మేరె ధనయ్య, విరితో పాటు

# బీఆర్ఎస్ దుకాణం బంద్ అయింది

## బిజెపి తెలంగాణ లో లేవదు

## చామల కిరణ్ కుమార్ రెడ్డికి లక్ష ఓట్లు వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలి

## నేటి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) ప్రాజెక్టుల పేరుతో కెసిఆర్ లక్షల కోట్లు దోచుకుతిని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిండని , ఇక తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ అయిందని, తెలంగాణలో బిజెపి లేవదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఎద్దేవా చేశారు. శనివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎమ్మెల్యే గెలిచిన తర్వాత గడిచిన నాలుగు నెలల్లో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. యువ నాయకుడు కష్టపడే తత్వం ఉన్న భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేడు భువనగిరిలో వేసే నామినేషన్ కార్యక్రమానికి డైనమిక్ లీడర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంటు ఎన్నికల భువనగిరి ఇన్చార్జ్ రాజగోపాల్ రెడ్డి, ఆరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జనగామ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తోపాటు రాష్ట్ర మరియు జిల్లా నాయకులు హాజరవుతారని ఊరు వాడ కదిలి పెద్ద ఎత్తున తరలివచ్చి కిరణ్ కుమార్ రెడ్డి ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి రాజయ్య, రాములు, పసుల అశోక్ యాదవ్, కొండరాజు,గంగరాజు యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు సుమతి, పులి సత్తమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం

తుంగతుర్తి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు తండ్రి రాపోలు నరసింహ దశదినకర్మ శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించగ



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం హాజరై జిల్లా కమిటీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దశదినకర్మ హాజరైన ఎమ్మెల్యే మందుల, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు

తుంగతుర్తి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు తండ్రి రాపోలు నరసింహ దశదినకర్మ శనివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తో పాటు మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ పీసీసీ సీనియర్ ఉ పాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం, బాల లక్ష్మి,పోతు భాస్కర్,ఇటిక్యాల చిరంజీవి, గుడిపాటి నరసయ్య, అన్నెపర్తి జ్ఞాన సుందర్,ఓరుగంటి సత్యనారాయణ, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, రెతినేని శ్రీనివాసరావు, పెండెం రాంమ్మూర్తి, ముక్కాల అవిలమల్లు యాదవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు లు హాజరై నరసింహం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్ సి ఓ

నడిగూడెం, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను శనివారము నల్లగొండ ఆర్ సి ఓ హెచ్ అరుణకుమారి తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బ సోకకుండ జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్షిక పరీక్షలు జరుగుతున్నందున పరిశీలించారు. ఎస్ ఏ 2



పరీక్షల నిర్వహణ తీరును సమీక్షించారు. ఈనెల 23 పాఠశాల చివరి పని దినము కావడంతో పరీక్షలకు సంబంధించి జవాబు పత్రాలను వెంటనే మూల్యాంకనం చేసి మార్పులను విద్యార్థులకు తెలపాలన్నారు. ప్రోగ్రెస్ కార్డులలో, రికార్డులలో మార్కులను నమోదు చేయాలన్నారు. ప్రోగ్రెస్ కార్డులు విద్యార్థులకు అందజేయాలని సూచించారు. డార్మెటరీ, డైనింగ్ హాల్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. సంతృప్తిని వ్యక్తం చేశారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పూర్తయినందున ఫలితాలు ఎంత శాతం వస్తాయని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు ప్రకటించినందున సీట్లు సాధించిన విద్యార్థులను వెంటనే జాయిన్ చేయించుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. తన ధన విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఎం వసంత, ఏ రేణుక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోదాడ డిపోలో ప్రగతి చక్రాల అవార్డు ప్రధానం

కోదాడ టౌన్ ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి)

కోదాడ ఆర్టీసీ డిపోను లాభాల బాటలో నడిచేందుకు కృషి చేస్తున్న ఆర్టీసీఉద్యోగులుఅభినందనీయులని ఉమ్మడి నల్గొండ జిల్లా రీజినల్ మేనేజర్ ఎస్ శ్రీదేవి అన్నారు. శనివారం కోదాడ డిపోలో మార్చి నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్ కండక్టర్లకు ప్రగతి చక్ర అవార్డులను ప్రధానం చేసి మాట్లాడారు. ఇటీవల ఆర్టిసి ఎండి సజ్జన్నార్ ప్రవేశపెట్టిన లక్షే లక్ష్యం ఛాలెంజ్ను కూడా విజయవంతం చేయాలని కోరారు. ప్రయాణికుల సేవే కర్తవ్యంగా ఆర్టీసీ ఉ ద్యోగులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, ఎం ఎఫ్ రాజేష్, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సమక్షంలో చేరిన ఎంపిటిసి



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఎంపిటిసి గడ్డం స్వప్న తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ,మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సమక్షంలో నీలా ఎంపీటీసీ గడ్డం స్వప్న ఆయన భర్త రాంచందర్ తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలల లోపే ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఎంతో అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. నీల మాజీ సర్పంచ్ రఘు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులుసాయి రెడ్డి, జావిద్, గంగా కిషన్, సాయిబాబా గౌడ్, రాములు, ,గయసుద్దీన్, లచ్చువార్ నితిన్, హాజీ ఖాన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పథకాలను బీజేపీ పాలిత ప్రాంతాలలో ఎందుకు అమలు చేయట్లేదు

– నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి





రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి పథకాలను బిజెపి పాలిత ప్రాంతాలలో ఎందుకు అమలు చేయలేదని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని సాటపూర్ లో మండల కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల విస్తృత సమావేశాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఈ సమావేశంలో బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పాల్గొన్ని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ,రాష్ట్ర ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాయంలో దేశం- రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరియు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను, బిజెపి పాలిత ప్రాంతాలలో ఎందుకు ప్రవేశపెట్టడం లేదని వారు ప్రశ్నించారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రంలోని రైతులకు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధికి కృషి చేసిన ఘనత కాంగ్రెస్ అన్నారు. నిజామాబాద్ జిల్లాలో సాగునీరును అందించి రెండు పంటలు పండే విధంగా లిఫ్టులను ఏర్పాటు చేసి రైతులకు నీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి యొక్క గొప్పతనమని ఎంపీ అభ్యర్థి అన్నారు. అబద్ధపు వాగ్దానాలతో బిజెపి అభ్యర్థి గతంలో అధికారంలోకి వచ్చి, ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా నిజామాబాద్ అభివృద్ధికి కృషి చేయలేదని అన్నారు. బిజెపి పార్టీకి బీఆర్ఎస్ పార్టీ బినామీగా పనిచేస్తుందని, రెండు పార్టీలు కూడా ఒకే తాటిపై ఉంటాయని వారి మాటలను నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను 6 గ్యారంటీలో ఆరు ఐదు పథకాలను అమలు చేయడం జరిగిందని, ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బిన్, కాంగ్రెస్ నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, గంగా శంకర్, మాజీ జెడ్పిటిసిలు నాగభూషణ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల, జిల్లా కిషన్ సేల్ ఉపాధ్యక్షులు ఎంఎల్ రాజు, అధ్యక్షులు సురేందర్ గౌడ్, మాజీ సర్పంచులు సాయ రెడ్డి, రమేష్ కుమార్, కాంగ్రెస్ మండల జిల్లా నాయకులు సాయి రెడ్డి, జావిద్, గంగా కిషన్, ధనుంజయ్, మోహన్, సాయిబాబా గౌడ్, రాములు, ,గయసుద్దీన్, లచ్చువార్ నితిన్, హాజీ ఖాన్, భూమయ్య, నరసయ్య, రవి, కృష్ణ, కిరణ్ ,పోచయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, సాయిలు, బాబన్న, రాకేష్, సాయినాథ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి

– అదనపు కలెక్టర్ చంద్రమోహన్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 20. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయవలసినదిగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. శనివారం సదాశివనగర్ మండల కేంద్రం,రామారెడ్డి మండలం కేంద్రం, ఉప్పల్ వాయి గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ధాన్యం సేకరణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ టోకెన్లు కేటాయించిన వారీగా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎఫ్.ఏ. క్యూ ప్రమాణాలకనుగుణంగా 17 శాతం తేమ మించకుండా, తాళ్లు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు పొందవలసినదిగా సూచించారు. గన్ని సంచుల కొరత లేదని అన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా ధాన్యం తడిచిపోకుండా ఎత్తు పల్లాలపై ఉంచడంతో పాటు టార్పాలిన్ కప్పవలసినదిగా రైతులకు సూచించారు. అనంతరం కేంద్రాల నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడుతూ కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని, తరుగు తీయరాదని, తూకం వేసిన వెంటనే ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఊపందుకుందని ఇప్పటి వరకు 218 కేంద్రాల ద్వారా 8,976 మంది రైతులకు చెందిన 125 కోట్ల 43 లక్షల విలువల గల 56,936 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుచేశామన్నారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేస్తూ రైతుల ఖాతాలో డబ్బులు వేస్తున్నామని , ఇప్పటి వరకు38 కోట్ల 27 లక్షల డబ్బును రైతుల ఖాతాలో వేశామన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 20 శనివారం కామారెడ్డి నియోజకవర్గం బీబీపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ పాల్గొన్నారు. బీబీపేట్ మండలనికి చెందిన సుమారు 600 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని, బిఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీ లను ప్రజలు ఓటు ద్వారా బొంద పెట్టడం కాయమని, సురేష్ శెట్కార్ ని గెలిపిస్తామని చెప్పారు.

### గడ్డి వాము దగ్ధం..

## తృటిలో తప్పిన ప్రమాదం



రుద్రూర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన నేమలి జగన్ అనే వ్యక్తి యొక్క గేదెల కొట్టం వద్ద గడ్డి వాము దగ్ధం అయింది. అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి వాముకు నిప్పంటించి ఉంటారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, గడ్డి వాము దగ్ధం కావడంతో తృటిలో ప్రమాదం తప్పిందని స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అటు వైపుకు వెళ్తున్న హనుమాన్ స్వాములు చూసి దగ్ధమైన గడ్డి వామును నీటితో ఆర్పి వేశారు.

## బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేత



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20 : మండలంలోని నీలా గ్రామానికి చెందిన ఓ బాధితుడు మొబైల్ పోగొట్టుకున్న దాన్ని స్వాధీనం చేసుకొని అందజేసినట్లు ఎస్సై ఈ.సాయన్న తెలిపారు. వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని నీలా గ్రామానికి చెందిన సందీప్ అనే బాధితుడు గత రెండు నెల క్రిందట మొబైల్ ఫోన్ను పోగొట్టుకున్నాడు. బాధితుడు సి ఈ ఐ ఆర్ ద్వారా మీ సేవలో ఫిర్యాదు చేపట్టగా, ఆ యాప్ ద్వారా సమాచారాన్ని సేకరించి మొబైల్ ఫోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని దానిని బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గణేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నామినేషన్‌కు భారీ ఎత్తున తరలి రావాలి



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20 : ఈనెల 22వ తేదీ సోమవారం రోజున నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కు భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలిరావాలని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రెంజల్ మండలంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... నిజాంబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నామినేషన్ వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులు రావడం జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, రైతులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి పరిశీలన

సిరికొండ, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను స్థానిక తాసిల్దార్ రవీంద్రరావు శనివారం పరిశీలించారు. ముందుగా ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యుదీకరణ, మంచినీటి సరఫరా, మైనర్ రిపేర్లు తదితర పనులను వాటి యొక్క పురోగతిని పర్యవేక్షించారు. అనంతరం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందజేస్తున్నారా, లేదా అని వాకబు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం తిని చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు సునీత, యూసుఫ్ ఖాన్, అన్నపూర్ణ, మోతిలాల్, అబ్బయ్య, రాచర్ల గంగాధర్, రాజమణి, జమున తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ శివారులో ఎలుగుబంటి సంచారం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 20. కామారెడ్డి జిల్లా లింగంపేట్ గ్రామ శివారు శ్రీ మత్తడి పోచమ్మ ఆలయ సమీపంలో ఎలుగుబంటి సంచారం ఘటన కలకలం రేపుతుంది ఐదు రోజుల నుంచి గ్రామ శివారులో పెద్ద వాగు పరివాహక ప్రాంతంలో ఎలుగుబంటి సంచరిస్తుందని స్థానికులు తెలిపారు మీరు ఆహారం కోసమే అది వస్తుందని అందువల్ల పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్నామని రైతులు వాపోయారు అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా ఇవ్వాలా బోను ఏర్పాటు చేస్తామని సమాధానం ఇచ్చారు

## భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 20. శనివారం కామారెడ్డి నియోజకవర్గం బిక్కునూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన పాల కేంద్రం అధ్యక్షులు సర్గ నర్సింలు, మాజీ వార్డు మెంబర్లు బాలరాజు, నర్సింలు, బిల్డర్ చిట్టబోయిన నర్సింలు మరియు 200 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని జంగంపల్లి గ్రామస్థులు తెలియజేసారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు జమీల్

– ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం సకాలంలో అందజేత

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 20. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన యశోద (43) కాలు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సంగోజివాడి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న జమీల్ కి తెలియజేయడంతో వెంటనే స్పందించి 26వ సారి రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో కొందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేటు కోచింగ్ సెంటర్లు, సంఘాల ముసుగులో,చిట్టి వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలనూ చేస్తూ పాఠశాలలకు సక్రమంగా వెళ్లకుండా సమాజంలో చెడ్డ పేరును తీసుకువస్తుంటే, కొందరు ఉపాధ్యాయులు మాత్రం మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడం అభినందనీయమని అన్నారు.ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూనే కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడిగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ సెక్రెటరీగా ఎంతో సామాజిక సేవలను నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు జమీల్ కు తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ పూర్వ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,కామారెడ్డి జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు జితేష్ వి పాటిల్ తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారుడు వెంకటరమణ టెక్నీషియన్లు సంతోష్ జీవన్ వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

### బీఆర్ఎస్ పార్టీకు షాక్

## కాంగ్రెస్ పార్టీలోకి పలువురు బీఆర్ఎస్ లీడర్లు



బిచ్కుంద ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మండలంలోనీ బి ఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు లీడర్లు బిచ్కుంద ఉపసర్పంచ్ నాగరాజు, మాజీ జెడ్పి కోఆప్షన్ మేంబర్ అసద్ ఆలీ, బొగడ మీది సాయిలు దశరథ్ స్వామి బి ఆర్ ఎస్ పార్టీని వీడి శనివారం బిచ్కుంద ఏఎంసీ చైర్మన్ నాగనాథ్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నాగనాథ్ పటేల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులపై ఎలాంటి అపోహలు వద్దని పార్టీ కోసం కష్టపడిన ప్రతి లీడర్ ను, కార్యకర్తను గుర్తుంచు కుంటామన్నారు కొత్తగా వచ్చిన వారితో కలిసి పోవాలని పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపించి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో కోడప్గల్ మండల్ కో ఆప్షన్ మెంబర్ జావేద్ తో పాటు పనులు బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# బీసీ గురుకులకు అన్నా చెల్లెలు ఎంపిక



**శివ్వంపేట ప్రజాజ్యోతి :** బీసీ గురుకుల పాఠశాల 5వ తరగతికి అన్నా చెల్లెలు ఎంపికయ్యారు. మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన రాజిపేట ఆదిత్య, రాజిపేట ఆరాధ్య గోమారంలోని అక్షర ది ప్లానెట్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నారు.బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల 5వ తరగతి ప్రవేశ పరీక్ష రాశారు. వెలువడిన ఫలితాల్లో ఆదిత్య కౌడిపల్లి తునికి బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలకు,ఆరాధ్య నర్సాపూర్ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల(రావెల్లి)కు ఎంపికయ్యారు.అన్నా చెల్లెలు ఇద్దరు ఎంపిక కావడంతో తల్లి దండ్రులు రాజిపేట లావణ్య, రాజిపేట వెంకటేశం,పాఠశాల యాజమాన్యం అభినందించారు.

# బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ఒకటే అంటు తప్పుడు ప్రచారం

* బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి



**కొమురవెల్లి,ఏప్రిల్ 20,(ప్రజాజ్యోతి)** బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపుకోసం కొమురవెల్లి మండలం రాసులబాద్ లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బీజేపీ అభ్యర్థికి ఓటు వెయ్యాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు ఘనమైన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెలుతున్నమన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కింధని ఇద్దేవా చేశారు.బీజేపీ బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే అంటూ ఒక తప్పుడు ప్రచారం చేస్తూన్నారని అన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన మొదటివారంలోనే రెండు లక్షల రుణమాపి,15 వేల రైతు బంధు,4 వేల పెన్షన్, మహిళలకు 25 వందల పెన్షన్,ఒక క్వింటాల్ వరిపంటకు 5 వందల రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి అమలుచేయకుండా మోసం చేసిందని ఇప్పుడు ఆగస్టు లో ఇస్తాం అంటూ ప్రజలనుమరోసారి మోసం చేస్తున్నారని అన్నారు. పోయిన ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం ప్రజలను ఇంకా దారుణంగా మోసం చేస్తుందన్నారు.కాబట్టి దేశభద్రత, ప్రజల యొక్క సంక్షేమం, ప్రజలకు అన్ని విధాల మేలు చేస్తున్నటువంటి బీజేపీ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్బంగా ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో దుంబాల శివ కుమార్,మెరుగు హరికృష్ణ, పచ్చిమడ్ల అనిల్,సురేష్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# బీజేపీ, బీర్ఎస్ ప్రజావ్యతిరేక పార్టీలే

**చిన్నకోడూర్ ,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** బీజేపీ ,బిఆర్ఎస్ రెండు ప్రజా వ్యతిరేక పార్టీలేనని ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా డిసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నీలం మధు నామినేషన్ ర్యాలీ నిర్వహించి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీర్ఎస్ ,బీజేపీ పార్టీలనుప్రజలునమ్మరన్నారు .కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టె ప్రతిపథకాన్ని ,మ్యానిఫెస్టోను ప్రజలవద్దకు ,గడప గడపకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తదన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్,ఉపఅధ్యక్షులు సందబోయిన పర్శరాములు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉడుత జయంత్,వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, సెక్రటరీ కోరిమి రాజు, యూత్, సెక్రటరీ మాసం శేషు, ఎన్ ఎస్ యు ఐ మండలం సెక్రటరీ గుంజే రాజేందర్, జగన్ ,బత్తుల మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, , నముండ్ల వినోద్, రాజిరెడ్డి, సత్యనారాయణ, శ్రీకాంత్, ప్రశాంత్, అజయ్,నక్క రాజు, దామోదర్ రెడ్డి,భాస్కర్, రాజు,,అల్లీపూర్ గ్రామ అధ్యక్షులు మీసం రాజు చెర్లంకిరెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు వెంకట్, రాజు, కోర్రి శంకర్, మంకాళి మల్లేశం, కోడెల నాగరాజు, బోయ మల్లయ్య సిద్దుల కుమార్ స్వామి, తాళ్ల రాజు, మహేష్, శేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

# నీలం మధు గెలుపు ఎవరు అడ్డుకోలేరు

**జగదేవపూర్, ఏప్రిల్20(ప్రజాజ్యోతి):** లోకసభ ఎన్నికల్లో మెదక్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు విజయం తథ్యమని గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్ రావు అన్నారు. శనివారం కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మెదక్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ పోటీ చేసి గెలిచిన స్థానాన్ని నేడు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపుకు కాంగ్రెస్ కార్యకర్తలు నిరంతరం సైనికులుగా పని చేయాలని కోరారు. మెదక్ కు మళ్లీ పూర్వవైభం రాబోతుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నిన మెదక్ లోకసభ స్థానం కాంగ్రెస్ దేనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల పథకాలపై కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు.బారీ జనం మధ్య కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ హర్షించదగ్గ విషయం అన్నారు. నీలం మధు గెలుపు నల్లేరు మీద నడకేనని చెప్పారు. కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు రవీందర్, యూత్ నాయకులు రాజు, స్వామి తదితరులు ఉన్నారు.



# కాపలా ఉన్నదేవడో చూసుకో కేసీఆర్

★కాంగ్రెస్‌ను టచ్ చేసి చూడు మాడి మసైపోతావ్ ★ జైపాల్ రెడ్డి జానారెడ్డిలా కాదు బట్టలూడదీసి కొట్టిస్తా

- కెసిఆర్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- చత్రపతి శివాజీ సాక్షిగా ఎమ్మెల్యే రోహిత్ రావులా ఎంపీ అభ్యర్థిని మధు గెలిపించాలి.
- అన్నం పెట్టిన మదన్ రెడ్డిని మోసం చేసిన నైజం కేసీఆర్ ది
- పిట్టల దొర నీ పని అయిపొయింది
- ఏడుపాయల దుర్గమ్మ సాక్షిగా ఆగస్టు 15 లోగా రెండు లక్షల రుణమాఫీ
- ఢిల్లీలో మోడీ గజ్వేల్ లో కేడి
- అక్రమంగా భూములకు లాక్కున్న దుర్మార్గుడు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి
- దుబ్బాకలో ఏం చేసావని రఘునందన్ కి ఓటేయాలి





ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :
పంజాబ్ తీవ్రవాదుల తూటాలకు బలైన స్వర్గీయ ఇందిరా గాంధీ నీ దేశ ప్రధానిని చేసిన ఘనత మెదక్ సీమ ప్రజలదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక్కడి వరకు ఊరికే రాలేదు తొక్కు కుంటు వచ్చాం... మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే బట్టలు ఊడదీసి రోడ్డు పై తరిమేస్తామని మెతుకు సీమ గడ్డ పై మాజీ సీఎం కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కు మద్దతు కు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మెదక్ లోని రాందాస్ చౌరస్తా వద్ద శనివారం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో అభ్యర్థి నీలం మధు తో పాటు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు.

కాంగ్రెస్ హయంలో ఇందిరా గాంధీ ప్రధానిగా మెదక్ జిల్లాలో బీ హెచ్ ఈ ఎల్, బీ డి ఎల్, అర్డీన్స్ ఫ్యాక్టరీ, ఇక్రిశాట్ లాంటి ఎన్నో పరిశ్రమలను నిర్మించిందన్నారు. గత 25 ఏళ్లుగా బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎంపీగా గెలిచి జిల్లాకు తెచ్చిన పరిశ్రమలు ఎన్ని, ఎంత మందికి ఉద్యోగ, ఉపాధి కల్పించారో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు కానీ, మూడు నెలలకే వెనక నుంచి కట్టెలు పెడుతున్నారని ఆరోపించారు.

మోడీ ప్రధానిగా, కేసీఆర్ సీఎం గా జిల్లాకు పైసా ఇవ్వలేదని అన్నారు. కారు తుక్కు పట్టి ఖర్కానాకు పోయిందని, తుక్కు కింద అమ్మాల్సిందే అన్నారు. గజ్వేల్ వద్ద పాత సామాన్లు కొంటామని తిరుగుతున్నారని చెప్పారు. కేసీఆర్ కాంగ్రెస్ ఖాళీ అయిందని అంటున్నాడు కాంగ్రెస్ ఏమైనా ఫుల్ బాటిల్ అనుకుంటున్నావా.. టచ్ చేసి చూడు మాడి మసైపోతావ్ జాగ్రత్త అని హెచ్చరించారు. నేను జైపాల్, జానరెడ్డిని కాదు బట్టలు ఊడదీసి ఊరికించి రోడ్డు పై కొడతామని హెచ్చరించారు.

బలహీన వర్గాలు బిడ్డను గెలిపించేందుకు తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులను చూస్తే ఉత్సాహంగా ఉందన్నారు. మెదక్ గడ్డ మీద ఇందిరమ్మ ను గెలిపిస్తే ప్రధాని అయ్యాక బలహీన వర్గాలు బిడ్డను గెలిపించేందుకు తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులను చూస్తే ఉత్సాహంగా ఉందన్నారు. మెదక్ గడ్డ మీద ఇందిరమ్మ ను గెలిపిస్తే ప్రధాని అయ్యాక పరిశ్రమలు తీసుకువచ్చిందని, గత 25 ఏళ్లుగా బీజేపీ, బీ ఆర్ ఎస్ ఎంపీలు గెలిచి తెచ్చిన పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి ఎంతో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ హయంలో వచ్చిన పరిశ్రమల వల్ల దేశం కార్మికులు,ఉద్యోగులు పొందుతున్నారన్నారు. నలుమూలల వచ్చిఉపాధి పొందుతున్నారన్నారు.

మెదక్ పార్లమెంట్ 1999 నుంచి నేటి వరకు బీఆర్ఎస్ చేతి లో ఉంది, కానీ ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప బీజేపీ బీఆర్ఎస్ లు ఏమీ తేలేరన్నారు. 2014 నుంచి 2024 వరకు మెదక్ పార్లమెంట్ 1999 నుంచి నేటి వరకు బీఆర్ఎస్ చేతిలో ఉంది, కానీ ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప బీజేపీ బీఆర్ఎస్ లు ఏమీ తేలేరన్నారు. 2014 నుంచి 2024 వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పరిశ్రమలు తెచ్చిందా అని ప్రశ్నించారు. మాకు ఓట్లెయండి అని బీజేపీ,బీఆర్ఎస్ లు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. దుబ్బాక ను మోడీ ద్వారా ఏమి అభివృద్ధి చేశావో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావ్ చెప్పాలని డిమాండ్ చేశారు.

దుబ్బాక లో ఓడించిన రఘునందన్ రావు మెదక్‌లో ఎంపీ అవుతారా, పద్మశాలి ల మీద జీఎస్టీ తెచ్చి బీజేపీ చేనేత పరిశ్రమను దెబ్బతీసిందని ఆరోపించారు. కేంద్రంలో మోడీ పడేండ్లు 20 కోట్ల ఉద్యోగాలు చేస్తామని మోసం చేశారు. రైతులను చంపిన బీజేపీ ని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. నల్లధనాన్ని తెచ్చి పేదల ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని వేయలేదని, మోడీ సర్కార్ ను గద్దె దించాలి కోరారు. పేదలకు అండగా నిలిచేది మూడు రంగుల జెండా మాత్రమేనని చెప్పారు. ముదిరాజుల ప్రతిష్ట ను కాపాడుకోవాలని, ముదిరాజ్ బిడ్డ నీలం మధును మెదక్ పార్లమెంట్ 1999 నుంచి నేటి వరకు బీఆర్ఎస్ చేతిలో ఉంది, కానీ ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప బీజేపీ బీఆర్ఎస్ లు ఏమీ తేలేరన్నారు. 2014 నుంచి 2024 వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పరిశ్రమలు తెచ్చింద్రా అని ప్రశ్నించారు. మాకు ఓట్లెయండి అని బీజేపీ,బీఆర్ఎస్ లు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. దుబ్బాక ను మోడీ ద్వారా ఏమి అభివృద్ధి చేశావో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావ్ చెప్పాలని డిమాండ్ చేశారు.

మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను ముంచి వేల కోట్లు సంపాదించిన వ్యక్తి బీఆర్ఎస్ టికెట్ తెచ్చుకున్నాడని, వెంకట్రామిరెడ్డి ఏ ఊరు వ్యక్తి అని మెదక్ ఎంపీ టిక్కెట్ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కు బువ్వ లేనప్పుడు బువ్వ పెట్టింది మదన్ రెడ్డి కానీ టికెట్ ఇవ్వకుండా రైతులకు చెందిన వేల ఎకరాలు భూమిని దౌర్జన్యంగా లాగేసుకున్న వ్యక్తికి టిక్కెట్ ఇస్తారా అని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ ని చూశాం.. గల్లీ లో కేడి ని చూశాం, 10 ఏండ్లు బీఆర్ఎస్, బీజేపీ కి వేశారు.. నేడు బీసీ బిడ్డకు ఓటేయండి కోరారు. మణులు, మాణిక్యాలు అడగడం లేదు పేదింటి బిసి బిడ్డ నీలం మధు ని గెలిపించాలని కోరారు. సమావేశంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, పటాన్చెరువు ఇంచార్జ్ కోట శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జీవన్ రావు, బొజ్జ పవన్,రాగి అశోక్,కొండ శ్రీనివాస్,మేడి మధుసూదన్,దుర్గాప్రసాద్,హఫీజ్, చౌదరి శ్రీనివాస్, సుప్రభాతారావు, పార్లమెంట్ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ లీకేజి దగ్ధమైన చాయ్ దునియా హోటల్



**టేక్మాల్(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో నిజాంపేట్ వాసి మంగలి కన్నబాబు రెండు సంవత్సరాల నుండి చాయ్ దునియా హోటల్ నడుపుకుంటున్నాడు. శనివారం దాదాపు మధ్యాహ్నం 1:55 నిమిషాలకు గ్యాస్ లీకేజి అయి పెద్దగా మంటలు చెలరేగాయి.ప్రమాద స్థలానికి దగ్గరలో ఉన్న కొంత మంది మంటలను ఆర్పడానికి నీళ్లను చల్లుతూ తీవ్రంగా ప్రయత్నించారు. అయినా మంటలు ఆరలేవు కొద్ది సేపటికే ఆ హోటల్ లో ఉన్న గ్యాస్ పేలడంతో బొడ్మట్ పల్లి గ్రామానికి చెందిన తలారి నర్సింలు కు తీవ్రంగా గాయాలు అయ్యాయి. అంతలోనే అగ్నిమాక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. హోటల్ ఉన్న 48 వేల నగదు మరియు అందులో పని చేసే వ్యక్తి యొక్క ఫోన్ మంటల్లో కాలి పోయాయని అన్నారు. దాదాపుగా పది లక్షల వరకు నష్టం వాటిల్లిందని హోటల్ యజమాని వాపోయారు.సంఘటన స్థలానికి వచ్చిన మండల అధికారులు డిప్యూటీ తహసీల్దార్ కిషోర్ ఆర్ ఐ సాయి శ్రీకాంత్ మరియు పోలీస్ సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. ఈ ఘటనలో గాయపడిన తలారి నర్సింలు ను సంగారెడ్డి ఆసుపత్రి కి తరలించారు.

# మెదక్ సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు...

* నీలం మదు నామినేషన్ కు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ
* కళ్ళకల్ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి హనుమంతరావు



**మనోహరాబాద్,ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ వేస్తున్న సందర్భంగా కళ్ళకల్, బంగారమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. భారీ బైక్ ర్యాలీతో మెదక్ సీఎం రేవంత్ రెడ్డి సభకు కార్యకర్తలు నాయకులు భారీగా తరలి వెళ్లారు.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఎంపీగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచిన తర్వాత మెదక్ జిల్లాను అభివృద్ధి చేసిందని మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నిరుపేద బీసీ బిడ్డ నీలం మధును భారీ మెజారిటీతో గెలిపిస్తే మెదక్ జిల్లా రూపురేఖలు మారుతాయని జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసి భారీ మెజారిటీతో నీలం మధు ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మనోహరాబాద్ మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

# పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు షూ పంపిణీ



**ప్రజా జ్యోతి సిద్దిపేట కొండపాక (కుకునూర్ పల్లి) :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు బడుగుబలహీన వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకి ఆత్మస్థైర్యం ఎక్కువగా ఉంటుందని, ప్రభుత్వ, ఉన్నత స్థాయి ఉద్యోగాలు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారే పొందుతున్నారని జడ్పీహెచ్ఎస్ చిన్న కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెన్న శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ నియోజక వర్గ దివంగత మాజీ ఎమ్మెల్యే సైదయ్య ముని మనుమడి పుట్టిన రోజు సందర్భంగా సైదయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ రాయవరం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 80 మంది విద్యార్థులకి సైదయ్య కుటుంబ సభ్యులు బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రిసార్టు, హోటల్లో పుట్టినరోజు వేడుకలు జరుపుకునే ప్రస్తుత కాలంలో ప్రభుత్వ పాఠశాలలో కుమారుని పుట్టినరోజు వేడుకలు జరిపి పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ చేసిన సైదయ్య మనుమడు వేణు గోపాల్ ను అభినందించారు. సైదయ్య నీతి నిజాయితీ కలిగిన గొప్ప నాయకుడని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయే నాయకుడిగా అభివర్ణించారు. డబ్బులు ఉన్నవారు అందరూ సహాయం చేయరని ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేదలకు సహాయం చేయడం గొప్ప విషయమన్నారు. ముమ్ముందు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, ఉపాధ్యాయులు మహబూబ్ పాషా ,కృష్ణ , బస్వాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, భాస్కర్, వేణు, సతీష్ సైదయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నీలం మధు నామినేషన్‌కు తరలిన కౌడిపల్లి కాంగ్రెస్ నాయకులు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 20:** మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ పురస్కరించుకొని శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రాష్ట్ర నాయకులు చిలుమల నరసింహ రెడ్డి జిల్లా యూత్ నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ సమక్షంలో భారీగా నాయకులు కార్యకర్తలు భారీ కాన్వాయ్ తో మెదక్ బయలుదేరారు మంత్రి కొండ సురేఖ ఎంపీ అభ్యర్థి మధు భారీ కాన్వయతో పాటు నాయకులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ మెదక్ తరలి వెళ్లారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంతోపాటు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయం అన్నారు మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పార్టీలు చేరికతో నియోజకవర్గ వ్యాప్తంగా మెజారిటీ పెరిగిపోయిందని దీంతో గెలుపు సులువు అయినప్పటికీ మెజారిటీ కోసం ప్రయత్నిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిలుముల నరసింహారెడ్డి జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ యూత్ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా మండల యూత్ ప్రెసిడెంట్ మూడ్ దన్సింగ్ నాయక్, సీనియర్ నాయకులు సయ్యద్ పాష, ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రావు, దుర్గా గౌడ్,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ రాములు,నరహరి,అశోక్ గౌడ్,మల్లేష్, మహేందర్ నాయక్,చల్ల బైరావ్, యువ నాయకులు లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ గుప్తా,సందీప్ రెడ్డి,నజీర్ ,చల్ల మల్లేశం, భారీగా నాయకులు యువకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

# పెద్ద శంకరంపేటలో బైక్ చోరి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:**మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట లో మండల పరిధిలో నాందేడ్ సతీష్ కుమార్. అనే వ్యక్తి ది బై కు చోరీకి గురైంది. వివరాల్లోకి వెళితే తండ్రి పేరు సాయిలు. పెద్ద శంకరంపేటలోని ప్రియాంక కాలనీలొ ఫంక్షన్ నిమిత్తం సతీష్ కుమార్ బైక్ పార్క్ చేసి అతడు అతని ఫ్రెండ్ వాళ్ల ఇం ట్లో పడుకున్నారు .ఏప్రిల్ 14 ఆదివారం ఉదయం లేచి చూసే సరికి బైకు (టీఎస్-15 ఎఫ్ ఎల్9137) కనిపించకపోవడంతో పెద్ద శంకరంపేట స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పేట ఎస్సై శంకర్ కేసు నమోదు చేసుకొని ఎంక్వాయిరీ మెదలు పెట్టారు. ఎక్కడైనా ఈ బైకు కనిపిస్తే వెంటనే పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్కు గాని లేదా9392211679 కాల్ చేయండి అని తెలిపారు.

# కొత్తపల్లి గ్రామంలో 21 గొర్రెలు మృత్యువాత




**దోమ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బట్టల శీనయ్య కు చెందిన గొర్రెలు శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో మేత జొన్న మేయడంతో 21 గొర్రెలు మృతి చెందాయి. ఈ విషయం వెటర్నరీ డాక్టర్ ఆనంద్ కు తెలపడంతో వెంటనే గ్రామాన్ని సందర్శించి మిగిలిన గొర్రెలకు చికిత్స అందించారు. చనిపోయిన గొర్రెల విలువ సుమారు 3 లక్షల వరకు ఉంటుందని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక అందజేశామని డాక్టర్ ఆనంద్ తెలిపారు. గొర్రెలు మరణించడంతో తాము సుమారు మూడు లక్షల నష్టపోయామని వెంటనే ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు. ఈ విషయం తెలుసుకున్న దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల రామచంద్రారెడ్డి కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశంలో పాల్గొన్న మండల విద్యాధికారి హరిచంద్ర




**పరిగి, ఏప్రిల్ 20 : (ప్రజా జ్యోతి)** బస్సురెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశానికి మండల విద్యాధికారి హరిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాఠశాలకు విడుదలైనటువంటి నిధుల ద్వారా పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులను చేయాల్సిందిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి సూచించిన ప్రకారము వారందరూ దానికి అంగీకరించి విద్యుద్దీకరణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో 4వ తరగతి చెందిన ఇద్దరు విద్యార్థులు సాయి తేజ, రిషిక విద్యార్థులకు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షాలు ఉత్తీర్ణత సాధించి సీట్ రావడంతో ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ తులసి, అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజకుమార్, రోజా గ్రామ మాజీ సర్పంచ్ సురప్ప పాల్గొన్నారు.

## పూడూరు మండలం

# ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన




**పరిగి, ఏప్రిల్ 20 : (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార భాగంగా పూడూరు మండలం పుడుగుర్తి గ్రామంలో శనివారం పరిగి శాసనసభ్యులు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ డాక్టర్. రంజిత్ రెడ్డి ఓటు వెసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్ల కు కాంగ్రెస్ పార్టీ పథకాలు గురించి వివరించిన అనంతరం ప్రజలలో కాంగ్రెస్ పార్టీ కి విశేష స్పందన లభిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఆనందం, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు పూడూరు మండల సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్, డైరెక్టర్ వెంకటయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, కార్యదర్శి రవి, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు , శ్రీకాంత్, బిసి సెల్ అధ్యక్షుడు నర్సింహులు, వీరేశం, మొయిన్ పాషా, సూరి, మల్లేష్, సల్మాన్, శేంకర్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# కలుషితమైన ఆహారానికి దూరంగా ఉండండి

– టైఫాయిడ్ నోటి నుంచి తీసుకునె ఆహారం ద్వారా వస్తుంది

– పిల్లల్ని వీధి ఫుడ్‌కి దూరంగా ఉంచి పరిశుభ్రంగా ఉంచండి. డాక్టర్ రోహిత్



**నవాబుపేట్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** మలేరియా ఎ సమయంలో అయినా దోమలు కుట్టడం వల్ల వస్తుంది, కానీ టైఫాయిడ్ మాత్రం నోటి నుంచి తీసుకునే ఆహారం ద్వారా వస్తుందని నవాబు పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రోహిత్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు దోమల వలన సంభవిస్తే టైఫాయిడ్ మాత్రం మనం తీసుకునే కలుషితమైన ఆహారం ద్వారా సంభవిస్తుందని తెలిపారు. ఈ కలుషితమైన ఆహారానికి పసి పిల్లల్ని దూరంగా ఉండే విధముగా చూసుకోవలసిన బాధ్యతా తల్లిదండ్రుల మీద ఆధారపడి ఉందని తెలిపారు. పిల్లలకి వీధిలో దొరికే ఆహార పదార్థాల కన్నా ఇంట్లో తయారు చేసిన ఆహారమే చాలా మంచిదని తెలిపారు. వీధులలో దొరికే ఆహార పదార్థాలు కలుషితం కావడానికి ఎక్కువ ఆస్కారం ఉంటది కాబట్టి వాటికి దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా నివసిస్తున్న నివాసము చుట్టు కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా చుసుకోవాలని తెలిపారు. అపరిశుభ్రమైన వాటిపైన వాలిన ఈగలు మరల మీ ఇంటి లోపల ఉన్న ఆహార పదార్థాలపై వాలినట్లయితే ఆ ఆహారం కూడా కలుషితమై టైఫాయిడ్ వచ్చే అవకాశం ఉందని కుటుంబ యజమానులు తమ గృహంలో చుట్టూ పరిశుభ్రంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. చిన్నపిల్లల్ని కూడా ఎక్కడపడితే అక్కడ తిరగకుండా పరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలలో పిల్లల్ని ఉండే విధంగా చూసుకోవాలన్నారు. చిన్నపిల్లలకున్న గోర్లు కూడా ఎప్పటికప్పుడు ఆ గోర్లలో మట్టి ఉండకుండా పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. త్రాగునీరు కూడా ఎక్కడపడితే అక్కడ తాగకూడదని పరిశుభ్రంగా ఉన్న నీరును మాత్రమే తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలు గారాభం చేస్తున్నారని కలుషితమైన ఆహారాన్ని తినిపిస్తే ఈ నోటి ద్వారా తీసుకునే ఆహారం ద్వారా టైఫాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల జాగ్రత్త వహించి వీలైతే ఇంట్లో తయారుచేసిన ఆహారమును వారికి అందించే విధంగా చూసుకోవాలన్నారు. వీలైనంతవరకు పాడైపోయిన ఆహారాన్ని కానీ ఎక్కువ కాలం నిలువ ఉన్న ఆహారాన్ని కానీ పిల్లలకు ఇవ్వకుండా జాగ్రత్తగా వహించాలని తెలిపారు. పిల్లల యొక్క భవిష్యత్ ఆరోగ్యం తల్లిదండ్రుల చేతిలోనే ఉంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకొని పిల్లలందరూ ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ఈ వేసవి కాలంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలో తిరగకుండా నీడ పాటున ఉండే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికలు

# సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలి

– ఎన్నికల వ్యయ పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్రా




**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** పార్లమెంటు ఎన్నికలు సజావుగా , పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కు నియమించబడిన వ్యయ పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్ ర అన్నారు. లోక సభ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా జిల్లాకు నియమించబడిన ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్ ర శనివారము జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి , జిల్లా ఎస్ పి కోటి రెడ్డి , జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏం సి సి , ఎన్ జి ఆర్ ఎస్ , ఎలక్షన్ కంట్రోల్ రూమ్, సి విజిల్ , ఏం సి ఏం సి కేంద్రాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్దులు చేసే ఖర్చులను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వికారాబాద్ జిల్లాలో జరిగే ఎన్నికల ఏర్పాట్లు, ఓటరు జాబితా , ఎఫ్ ఎస్ టి , వి ఎస్ టి . వి వి టి , ఎస్ ఎస్ టి టీమ్ ల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వ్యయ పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, ఎస్ ఎస్ సి అకౌంటింగ్ టీం సభ్యులు సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద చూపించాలని ఆదేశించారు. అనంతరం సి విజిల్ యాప్, టోల్ ఫ్రే నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవేన్సు కమిటీ సెంటర్ మరియు మీడియా సెంటర్ లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్వాడ్, ఎస్ఎస్టీ బృందాలను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంట్రోల్ రూంలో ఏర్పాటు చెసిన స్క్రీన్లు పర్యవేక్షించారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో చేసిన ప్రకటనలకు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారి దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని సోషల్ మీడియా పై పటిష్టంగా నిఘా ఉండాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా ఎస్ పి కోటి రెడ్డి, అదనపు కలెక్టర్ లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్.డి.ఓ లు వసుచంద్ర, శ్రీనివాస రావు, జాడ్పి సి ఇ ఓ సుదీర్, డి ఆర్ డి ఏ శ్రీనివాస్ అన్ని టీంల నోడల్ అధికారులు, ఎం.సి.ఎం.సి టీం , అకౌంటింగ్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సమయాత్తం కావాలి

– వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ



**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో పనిచేసే మండలాల తహసిల్దార్లు, నోడల్ ఆఫీసర్స్, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంట్ టీం తదితరులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధన మేరకు పార్లమెంటు ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు సమయాత్తం కావాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన తెలిపారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తదుపరి నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, అభ్యంతరల స్వీకరణ, తుది జాబితా విడుదల అనంతరం మే 13న పోలింగ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడకుండా సంబంధిత అధికారులు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో పాకురు పట్టిన మురుగునీరు

– గ్రామపంచాయతీ ముందే మురుగునీరు నలుపు రంగులోకి మారింది

– ఇలాగే మురుగు నీరు ఉంటే అనారోగ్య సమస్యలు తప్పవంటున్న ప్రజలు



**నవాబుపేట్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** నవాబుపేట మండల పరిధిలోని కడిచెర్ల గ్రామంలో మురుగు కాలువలో మురుగునీరు పేరుకుపోయి పాకూరు పట్టడం జరిగిందని గ్రామస్తులు అంటున్నారు. మురుగు కాలువలు పరిశుభ్రంగా లేక ఆ కాలువలలో పేరుకుపోయిన మట్టి మురుగునీరు కలిసి పాకురు రంగులో నలుపు రంగుగా మారిందని గ్రామస్తులు అంటున్నారు. ప్రతిరోజు అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యదర్శుల పనితీరు ఎలా ఉందో ఈ మురుగు కాలువను చూస్తే అర్థమవుతుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామపంచాయతీ ముందే ఉన్న మురుగు కాలువలో ప్రవహించు నీరు నలుపు రంగులో ఉండి పాకురు పడుతున్న పరిశుభ్ర పరిచెవారు ఎవరని ప్రశ్నించారు. ఇలాగే మురుగునీరు మురుగుకాలువల కొనసాగితే ఆ మురుగు నీటి పైన వాలిన ఈగలు దోమలు ఎక్కువై తినుబండారాల మీద ఆహార పదార్థాల మీద వాలితే అనారోగ్య సమస్యలు ఎక్కువగా తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. పరిసరాలు ఎంత పరిశుభ్రంగా ఉంటే గ్రామంలోని ప్రజలు అంత ఆరోగ్యంగా ఉంటారని అపరిశుభ్రంగా ఉంటే అనారోగ్య సమస్యలు తప్పవని గ్రామస్తులు అంటున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఉన్న ప్రతి ప్రదేశాన్ని పరిశుభ్ర పరిచే విధంగా చూసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను శుభ్రపరిచే మురుగునీటి కాలువను పరిశుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



**దోమ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోసనం అనసూజ శుక్రవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, లింగయ్య, నర్సింలు, సుభాష్, హరీష్,రవీందర్ రెడ్డి, కృష్ణ, అశోక్, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు

# ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

– జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి



**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ క్రీడల శాఖ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు 14ఏండ్లలోపు బాల, బాలికలకు (10)వేసవి శిక్షణ శిబిరాలను వికారాబాద్ గ్రామీణ ప్రాంత ములలో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల, యువజన సర్వీసుల శాఖ అధికారి హనుమంతరావు తెలిపారు. ఈ క్రీడలను నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ నేషనల్ క్రీడాకారులతో పాటు ఇతర సీనియర్ శిక్షకులు అయితే వారి ధ్రువపత్రములు, శిక్షణ ఇచ్చే క్రీడల వివరాలు, ప్రదేశం, గ్రామం, వివరాలు అందజేయాలని తెలిపారు. ఈనెల 25 లోపు జిల్లా యువజన, క్రీడల కార్యాలయము, కలెక్టరేట్ కాంప్లెక్స్ సెకండ్ ఫ్లోర్ నందు రూమ్ నెంబర్. ఎస్-15 నందు స్వయంగా వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. క్రీడలు నిర్వహించే వారికి గౌరవ వేతనం రూ.4000 ల తో పాటు క్రీడా సామగ్రి అందించనున్నట్టు తెలిపారు. ఇతర వివరములకు సెల్ నెంబర్ 9676638201 సంప్రదించాలని సూచించారు.

## జిల్లాలో ఎంపీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

- ప్రలోభాలకు గురి చేసే వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాలి
- కేంద్ర బలగాలతో సమన్వయం చేసుకొని పని చేయాలి
- పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్20(ప్రజా జ్యోతి):** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో ఉన్నటువంటి పోలింగ్ లొకేషన్స్, పోలింగ్ రూట్స్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ పైన తీసుకునే ఏర్పాట్లు జాగ్రత్తలపై చర్చించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఎలాంటి అలజడులు జరగకుండా, ఓటర్లకు ఎవరి బెదిరింపులు లేకుండా ప్రశాంత వాతావరణం లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. చెక్ పోస్ట్ లలో తనిఖీలు మరింత పటిష్టం చేయాలనీ, మద్యం, డబ్బులు, ఓటర్లకు ప్రలోబాలకు గురిచేసే వస్తులపైన ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. ఎన్నికలలో ఇబ్బందులను సృష్టించే వారిపైన బ్యాండోవర్ చేయాలనీ, ఏవైనా పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ఎస్ ఉంటే వెంటనే పూర్తి చేయాలనీ తెలిపారు, ఎన్నికల సందర్భంగా జిల్లాకు వచ్చే కేంద్ర బలగాలతో సమన్వయం తో కలసి పని చేయాలనీ, తమ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఉన్న సున్నితమైన, అతిసున్నతమైన విషయాల పట్ల అవగాహనా కల్గి ఉండాలని ఎస్పీ తెలిపినారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్స్ నందు నమోదు అయినా కేసుల పైన సమీక్షా నిర్వహించడం జరిగింది. ముందుగా పోలీస్ స్టేషన్స్ లలో నమోదు అయినా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తిచేయాలనీ, కోర్ట్ అధికారులతో ఇప్పటి కప్పుడు సమన్వయం మీటింగ్ లు ఏర్పాటు చేసి కేసులలో ఎక్కువగా శిక్షలు పడేవిదంగా చూడాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపైన ప్రత్యేక నిఘా పెట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎంవి యాక్ట్, బహిరంగ ప్రదేశాలలో మధ్యపానం సేవించే వారిపైన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదల నివారణలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , పరిగి డిఎస్పీ కరుణసాగర్ రెడ్డి, తాండూర్ డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి, ఏఆర్ డిఎస్పీ వీరేష్ , జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, పోలీస్ స్టేషన్స్ ఎస్ హెచ్ఓ లు సిబ్బంది తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

– టీజేయస్ నాయకుడు కంతి మోహన్ రెడ్డి




**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి) :** దేశవ్యాప్తంగా నేడు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లో టీజేయస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వ్యవసాయ చట్టాలు– ప్రమాదంలో భారత ప్రజాస్వామ్యం అంశంపై మనమేం చేద్దాం అన్న రాష్ట్రస్థాయి వర్క్ షాప్ అంశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లుగా ప్రధాన మంత్రి తీసుకుంటున్న ఒంటెద్దు పోకడలు, అనాలోచిత నిర్ణయాల వల్ల నేడు దేశంలో ప్రజాస్వామ్య విలువలు మంట గలసిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతు వ్యతిరేక చట్టాల వల్ల వ్యవసాయదారుల నమ్మకాన్ని ప్రధాని కోల్పోయారని అన్నారు. ఈ వర్క్ షాప్ లో వివిధ అంశగాలపై ప్రొఫెసర్ కోదండరామ్ తో పాటు హరగోపాల్, డీ. నరసింహారెడ్డి, ఎన్. వేణుగోపాల్, కన్నెగంటి రవి, సయ్యద్ సలీం పాషా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 వ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ అన్నాడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఒక్క గొప్ప విజన్ తో టెక్నాలజీ పరంగా హైటెక్ సిటీ నిర్మించి నిరుద్యోగులకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాడని అని ,చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని నేటికి రాష్ట్రంలో ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి,ప్రజలకు మరింత సేవ చేయాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాన్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు దొమ్మాటి లక్ష్మణ్ ఎల్లోజి ఎర్రోజు కిషన్ బాలయ్య ఎండి ఇస్మాయిల్ రాజు తిరుపతి పోశయ్య దేవేందర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో పీఎఫ్ పాస్ పోర్ట్ కార్యాలయాల ఏర్పాటు జీవన్ రెడ్డితోనే సాధ్యం

– జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి ఇంటింటా ప్రచారం



**జగిత్యాల టూన్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** గత నలభై ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉండి జగిత్యాల నియోజవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపిస్తే పార్లమెంట్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని పని చేసే నాయకునికి పట్టం కట్టాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ఓటర్లను కోరారు. జగిత్యాల పట్టణంలోని 37వ వార్డులో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపే లక్ష్య%శ%గా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ బీడీ కార్మికులకు వెయ్యి బీడీలకు 230 రూపాయలు మంజూర్ ఉందని రాబోయే రోజుల్లో 300 రూపాయలు చేయడమే లక్ష్యంగా జీవన్ రెడ్డి పెట్టుకున్నారని తెలిపారు. జగిత్యాలలో పిఎఫ్ ఆఫీస్ లేదని ఎన్నికల తదుపరి పిఎఫ్ ఆఫీస్ కూడ జగిత్యాలకు తీసుకువచ్చేలా జీవన్ రెడ్డి కృషి చేస్తారని జగిత్యాల జిల్లా కేంద్రం ఏర్పడిన తదుపరి పాస్పోర్ట్ కార్యాలయం లేకపోవడం దురదృష్టకరమని చెబుతూ పాస్పోర్ట్ కార్యాలయం కూడ జీవన్ రెడ్డి చొరవ తీసుకొని ఏర్పాటు చేస్తారని మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి పేర్కొన్నారు.

# జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్న వే బ్రిడ్జిలు

– నిబంధనలు బేఖాతరు ప్రధాన రహదారికి ఆనుకుని కాంటాలు





**మంథని,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి ఇసుక రీచులు, ఇసుక డంపులు, ఇసుక కుప్పలు స్టాక్ పాయింట్ ఎక్కడ ఉంటుందో ఎక్కడ అయితే లారీలకు లోడింగ్ చేస్తున్నారో అక్కడే వేబ్రీడ్జ్ కాంటలు ఏర్పాటు చేసి ఇసుక రవాణా చేస్తున్న లారీలను అక్కడనే వేయింగ్ చెయ్యాలి. ప్రభుత్వ ఆదేశాలు కూడ అలాగే ఉన్నాయి.ప్రభుత్వ నిబంధనలను పాతర పెట్టి జనావాసాల మధ్య,ఆర్ అండ్ బి రహదారులను ఆనుకుని అధికారులు అనుమతులు ఇస్తున్నారు ప్రభుత్వ అధికారులు.కొందరు డబ్బు సంపాదనే ధ్యేయంగా అధికార పార్టీ ముసుగులో రాజకీయ పలుకుబడితో వేబ్రీడ్జ్ కాంటలు ఇష్టానుసారంగా ఏర్పాట్లు చేస్తున్నారు.వీరి ధనార్జనకు రహదారిపై వెళ్తున్న వాహన దారులకు, ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతున్నది.మంథని మున్సిపల్ పరిధిలోని గాంగాపురి స్టేజ్ వద్ద ఏర్పాటు చేసిన వే బ్రిడ్జి వల్ల సామాన్య ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు.ముత్తారం మండలం ఖమ్మం పల్లి ఆర్ అండ్ బి రహదారి పక్కన వే బ్రిడ్జి కి అనుమతులు ఇవ్వడం పై అనేక ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల పైనా ఉందని సామాజిక కార్యకర్తలు అంటున్నారు.వేయింగ్ సమయంలో ఎక్కువ ఉన్న ఇసుకను వే బ్రిడ్జి వద్ద తోడేస్తున్నారు.తోడేసిన ఇసుకను వే బ్రిడ్జి యజమానులు వెయ్యి రూపాయలకు ట్రాక్టర్ లోడ్ చొప్పున అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు.వే బ్రిడ్జి వద్ద సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వాటి యజమానులు ఆడింది ఆటగా పాడింది పాటగా సాగుతోంది.మంథని మున్సిపల్ పరిధి లోని గంగాపురి చౌరస్తా వద్ద వే బ్రిడ్జి వల్ల వాహన దారులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇసుక లారీలు ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు వెయింగ్ కొరకు రోడ్డుపై అర కిలో మీటరు మేరకు నిలిపి ఉంచడంతో ప్రజల రాక పోకలకలకు ఆటంకం కలుగుతున్నది.ఇసుక లారీలతో మూల మలుపు వద్ద దుమ్ము కమ్ముకుని ఎదుట ఏముందో కనిపించని పరిస్థితి నెలకొని ఉంటుంది .ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే తప్ప అధికారులు చర్యలు తీసుకోరా? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గంగాపురి స్టేజీ ని ఆనుకుని ప్రమాదాలకు నెలవై ఉన్న వే బ్రిడ్జి నీ ఇక్కడి నుంచి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 5% రాయితీని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– మున్సిపల్ కమిషనర్ టి మోహన్




**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఐదు శాతం రాయితీని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి పట్టణ కమిషనర్ టి. మోహన్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటి పన్ను చెల్లింపు దారులకు ఇంటి పన్నుపై ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు ఇస్తున్న 5% రీబెట్ ను మున్సిపల్ అధికారులకు చెల్లించి పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ప్రతి సంవత్సరము లాగా ఈ సంవత్సరం 2024 -2025 సంవత్సరం ఈ నెలలో 30 తారీఖు వరకు ఇంటి పన్ను చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 5% రిబెట్ టరాయితీనిసద్వినియోగంచేసుకోవాలంన్నారు. ఈ నెల ఆఖరి వరకు ఇంటి పన్ను చెల్లించి మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు..

## చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టులో ఆర్జిత సేవలు రద్దు



**మల్యాల, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు అంజన్న సన్నిధిలో 23వ తేదీ మంగళవారం శ్రీ హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి దీక్ష స్వాములు మరియు భక్తులు వేల సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి వస్తారు కాబట్టి 22 వ తేదీ సోమవారం నుండి నుండి తేది 24 వ తేదీ బుధవారం అన్ని ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ చంద్రశేఖర్ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా సరిహద్దు చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు ఎస్పీ వినోద్‌కుమార్






**మల్లాపూర్ ఏప్రిల్20,(ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా మల్లా పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు ఓబులపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా అదనపు ఎస్ పి వినోద్ కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్ పి మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్ పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా బోర్డర్ చెక్ పోస్టులను పకడ్బందీగా 24ఐ7 వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లాలోనికి అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్య వేక్షణలో చెక్ పోస్టులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాహన తనిఖీలు చేసి వాహన నమోదు రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు.

## పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్ ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి)** పూసలలో బొడ్రాయి శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో భాగంగా శనివారం పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మినిపల ప్రకాష్ రావు గాజుల రాజమల్లు అంతటి అన్నయ్య గౌడ్, అబ్బాయి గౌడ్, సాయిరి మహేందర్,చీగిరి శ్రీనివాస్,గణేష్, వేగోళం శంకర్ గౌడ్ చిలుక సతీష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కిషోర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పూసాలలో బొడ్రాయి వేడుకలు



**సుల్తానాబాద్ ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పూసాలలో భూలక్ష్మి, మహాలక్ష్మి, గ్రామశీల బొడ్రాయి,పోచమ్మ తల్లి బోనాలు గ్రామంలోని భిన్న కుల సంఘాల ప్రజలు భారీ ఎత్తున రెండు వేల మంది మహిళలు ఊరేగింపుగా రావడం జరిగింది,పోచమ్మ తల్లి కి బోనాలు సమర్పించి, బైండ్ల వారిచే పట్నం వేసి, గావు. పట్టిన అనంతరం నైవేద్యం సమర్పించి మహిళలు బోనం తీసుకువెళ్లడం జరిగింది,ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ, రాజమల్లు, హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు.. గ్రామ దేవతలే తమను కష్టనష్టాల నుంచి కాపాడుతారని ప్రజలు అమ్మవార్లకు ప్రతీకగా ఊరి మధ్యలో బొడ్రాయిని ఏటా కొలుపులు, పూజలు అభిషేకాలు బోనాలు సమర్పిస్తారని అన్నారు, ఆ సమయంలో ఊరంతా ఏకమై కులమతాలకు అతీతంగా జాతర జరుపుతారని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని అమ్మవార్ల దీవెనలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖంగా సంతోషాలతో పాడిపంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టాపన పూజలు ఒక ప్రాంతంలో ఒక విధానాన్ని అవలంబిస్తాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మినపాల ప్రకాష్ రావు, కుమార్ కిషోర్ ,మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం కోట రంగారెడ్డి పురం ప్రేమ్చందర్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, వలస నీలయ్య, పద్మాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, చిలుక సతీష్ ,పురం రమణ, అలుగువెల్లి తిరుపతిరెడ్డి, కొయ్యడ రమేష్, చొప్పరి సుమన్, వేగోళం శంకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, కంకణాల ఆశాలు, ఆగండ్ల శంకర్,మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం మాజీ చైర్మన్ ఉస్తెం రవి కంకణాల తిరుపతి, మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ కంకణాల సతీష్, పురం హరికిషన్, మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ ఉస్తెం లక్ష్మీనారాయణ, బుర్ర సురేష్ గుర్రాల కిరణ్, మాజీ సర్పంచ్ లంక శంకర్ కలువల శ్రీను, తమ్మన వేణి సతీష్, మల్లారెడ్డి, గడ్డం అంజి బుర్ర సునీల్, వడాల శేఖర్, పూసాల సాంబమూర్తి, మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## పార్లమెంటులో తెలంగాణ ప్రజల గొంతుక వినోద్ కుమార్

– అభివృద్ధి పనులు అడ్డుకుంటే మరో ఉద్యమం తప్పదు
– కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి తిరోగమనం
– హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**హుజురాబాద్ / ప్రజాజ్యోతి :** పార్లమెంటులో తెలంగాణ ప్రజల గొంతుకగా బోయినపల్లి వినోద్ కుమార్ ఉంటారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం మార్నింగ్ వాక్ లో భాగంగా హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల మైదానం ఆవరణలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా వినోద్ కుమార్ తెలంగాణ ఏర్పాటు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చారని అన్నారు. గతంలో బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన అన్నారు. ఉప్పల్ బ్రిడ్జితోపాటు బిజిగిరి షరీఫ్ బ్రిడ్జి తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. కరీంనగర్ కి రైల్వే ఏర్పాట్లు కూడా కీలకపాత్ర పోషించారు అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. అభివృద్ధిలో భాగంగా హుజురాబాద్ గ్రౌండ్ ను కూడా మినీ స్టేడియం చేయడం కోసం పది కోట్లు వెచ్చించారని, పనులు జరుగుతుండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనులు నిలిపివేయడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయాల్సి ఉండగా వాటిని అభివృద్ధి చేస్తుండగా అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి కోసం చేసిన పనులు కొన్ని ఇప్పటికి మధ్యలోనే ఉన్నాయని వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపే ప్రయత్నం చేస్తే మరో ఉద్యమం మొదలుపెట్టక తప్పదని హెచ్చరించారు. బండి సంజయ్ ఎంపీగా ఉండి నియోజకవర్గానికి తట్టెడు మన్నైనా పోశాడా చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కనీసం ఐదు సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా హుజురాబాద్ నియోజకవర్గం వర్గానికి రాలేదన్నారు. టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పురోగమనం వైపు అడుగులు వేస్తే కాంగ్రెస్ పాలనలో తిరోగమనము వైపు పోతుందని అన్నారు. కరీంనగర్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు.

**– మరో అవకాశం ఇస్తే గతంలో కంటే కరీంనగర్ ని మరింత అభివృద్ధి చేస్తా**
**– బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**

కరీంనగర్ ఎంపీగా మరోసారి అవకాశం ఇస్తే కరీంనగర్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని టిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం మార్నింగ్ వాక్ లో భాగంగా హుజురాబాద్ లోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలం సమస్యలపై ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల సమస్యలపై పార్లమెంటులో మాట్లాడి తెలంగాణ ఆత్మగౌరవ బావుట ఎగురవిస్తానని ఆయన అన్నారు. గతంలో ఎంపీగా అవకాశం కల్పించినప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చామని అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామని అలాగే హుజురాబాద్ నియోజకవర్గం లో ఉప్పల్ బ్రిడ్జితో పాటు బిజిగిరి షరీఫ్ బ్రిడ్జి కూడా పూర్తి చేశామన్నారు. కరీంనగర్ రైల్వే మార్గానికి కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. కాజిపేట్ హసన్పర్తి హుజురాబాద్ మీదుగా కరీంనగర్ కు కలిపే రైల్వే మార్గాన్ని కూడా ఏర్పాటు చేయమని అప్పుడే చెప్పామని దానిమీద కేంద్ర ప్రభుత్వం సుముఖముగా లేకపోవడంతో ఆగిపోయిందని ఎంపీగా గెలిచిన అనంతరం తప్పకుండా హుజురాబాద్ కు రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. హుజురాబాద్, జమ్మికుంటలను ట్విన్ సిటీగా మారుస్తానని అన్నారు. కేంద్రం నుంచి హుజురాబాద్ నియోజకవర్గానికి రావలసిన నిధులను తప్పక తీసుకువస్తానని, హుజురాబాద్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో కలిసి పని చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని ప్రజలు గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, బీఆర్ఎస్ హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాణం ఖరీదు 10 వేలా.....?

### అధికారం నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి

ములకలపల్లి, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:
ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ములకలపల్లి బురుగువాయి ఆర్ అండ్ బి రహదారి పై రింగిరెడ్డి పల్లి సమీపంలో పాములేరు వాగుపై ఐటిడిఎ నిధులతో హై లెవల్ వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వంతెన నిర్మాణం కోసం గుత్తేదారు అదే ప్రదేశంలో ఉన్న లో లెవల్ చప్టా ను ధ్వంసం చేసి అదే ప్రదేశంలో వాహన రాకపోకలకు అంతరాయం కలగకుండా డైవర్షన్ ఏర్పటు చేశారు. కానీ వాగు నుంచి వచ్చే





వాగు నీరు వెళ్ళటానికి అవకాశం లేకుండా డైవర్షన్ నిర్మించడంతో వాగులో 15 నుంచి 20 ఇరవై అడుగుల నీరు నిలిచిపోయింది. మండల కేంద్రానికి చెందిన కొట్టే శ్రీను (40) కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తుంటాడు. శనివారం పశువులు మేపేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎస్సై రాజా మౌళి స్థానికులు, ఫైర్ సిబ్బంది, సహకారంతో మృతదేహానికి వెలికి తీసి, పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని భార్య, కుమార్తె ఉన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి, పని ఈ ప్రదేశం లో హెచ్చరిక సూచికలు ఏర్పటు చేయకుండా వదిలేయడంతోనే కొట్టే శ్రీను మృతి చెందాడని, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదిలావుండగా మృతునికి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఇచ్చి చేతులు దులువుకున్నట్లు సమాచారం.

## సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన క్రైమ్ బ్రాంచ్ పోలీసులు: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి.
నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని మోసాలు చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.నల్గొండ జిల్లాకు చెందిన పారేపల్లి సాయి కృష్ణ ఏ సాయి 26 సం,, అతని సహచరుడు పెట్రోల్ బంక్‌లో ఉద్యోగి అయిన రావులపాటి శివ, 21 సం, ఇద్దరు నిందుతులు హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్‌లో నివాసం వుంటూ..



వెబ్‌సైట్‌లో వివిధ ఇంజినీరింగ్ కాలేజీల హెచ్‌ఓడీల సంబంధించిన ఫోన్ నెంబర్లు సేకరించి %ుాణ% లకు ఫోన్ చేసి తమ పాత విద్యార్థిగా, %×దీవీ% కంపెనీలో ఉ ద్యోగం చేసినట్లుగా పరిచయం చేసుకుని కాలేజ్ విద్యార్థులకు పలు మల్టీనేషన్ కంపెనీలలో బ్యాక్ డోర్ ఉద్యోగ అవకాశం కల్పిస్తాని నమ్మించారు. కాలేజ్ హెచ్ వో డి లు సైతం వారి మాయలో పడి ఐటి కంపెనీలో ప్లేమంట్ కోసం ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సైబర్ నేరగాళ్ల ఇచ్చిన ఫోన్ నెంబరును అయా కాలేజ్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు. నిరుద్యోగ యువత/విద్యార్థులు కాలేజ్ హెచ్ వో డి లు ఇచ్చిన నెంబర్ కావడంతో నిర్భయంగా ఫోన్ నెంబర్ కు కాల్ చేశారు. విద్యార్థులకు ఉద్యోగం ఆశ చూపి వల వేసిన సైబర్ నేరగాళ్లు ముందుగా 35 వేలు చెల్లించాలని, కంపెనీ జీతం వచ్చిన తరువాత మరో 35 చెల్లించాలని నమ్మించి మోసం చేయడం మొదలుపెట్టారు. ఖమ్మం కు చెందిన ఇద్దరు యువతల నుండి 70 రూపాయలు %ఖూ×% పే ద్వారా చెల్లించారు. తదుపరి రోజు ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో మోస పోయినట్లు గుర్తించిన బాధితులు మార్చి 27 న చేసిన ఫిర్యాదుతో క్రైమ్ నెంబరు 04/2024 %ఖ/రా. 420 ఙాజ ఑% సెక్షన్. 66(డి)ఐటీ చట్టం ప్రకారం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విచారణ చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులకు ఖమ్మంతో పాటు కరీంనగర్, నల్గొండ, హైదరాబాదు, జగిత్యాల, గుంటూరు, రాజమండ్రి జిల్లాలో సుమారు 50 మంది బాధితులు వున్నట్లు గుర్తించామని తెలిపారు. %ఙూా%లో బెట్టింగ్‌కు, జాల్సలకు అలవాటు పడిన నిందుతులను చాకచక్యంగా ఖమ్మం కొత్త బస్‌స్టాండులో ఏప్రియల్ 18 న అదుపులోకి తీసుకొని ఏప్రియల్ 19న రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ తరహ సైబర్ మోసాగాళ్లు ఎక్కడ కనిపించారని, చేసే ఫోన్ నెంబరుతో బ్యాంక్ అకౌంట్లు, ఫోన్ పే, గూగుల్ పే,%ఖూ×% అకౌంట్లు వుండవని తెలిపారు. సమయానుకూలంగా వ్యాపారుల దగ్గరకు వెళ్లి పలు వ్యాపారాలు చేస్తున్నట్లు నమ్మించి ఫోన్ లో నెట్‌వర్క్ సమస్య వుందని, ఫ్రెండ్స్ %ఖూ×% ద్వారా డబ్బులు మీ అకౌంట్ పంపిస్తారని, మీదగ్గర నుండి క్యాష్ ఇవ్వగలరని నమ్మించి నగదు తీసుకొని వెళ్తుంటాడని తెలిపారు. నిందితుల నుంచి మూడు సెల్ఫోన్లను, లక్ష పది వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. ఇలాంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. సైబర్ క్రైమ్ మొదటి కేసు సమర్థవంతంగా చేధించిన సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణింద్ర,సిఐ శివ కుమార్, ఎస్సైలు రంజిత్, విజయకుమార్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## కట్లపాము కాటుతో కోమాలోకి వెళ్లిన యువతి

### కడుపేదరికంలో తల్లిదండ్రులు ఆర్థిక సహాయం కొరకు వేడుకోలు.

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి :
తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన మాగి వెంకన్న, లక్ష్మి దంపతులకు ఇద్దరు పిల్లలు గోపి, స్పందన అసలే ఎండాకాలం ఇరుకు ఇల్లు, అందులో గుడిసె స్పందన డాబా పై పడుకుందామని వెళ్ళింది అంతే రాత్రి కట్ల పాము కాటువయడం, హాస్పిటల్ జాయిన్ చేయడం జరిగిపోయింది కడుపేదరికం రోజు కూలికి వెళితే తప్ప పూట గడవని దయనియం ఎండాకాలం కావడంతో పూరి గుడిసెలో పడుకోలేక పక్కింటి డాబాపై పడుకుందామని వెళ్ళింది. రాత్రి మూడు గంటల సమయంలో గాఢ నిద్రలో ఉ ండగా కట్లపాము కరిచింది, దింతో వెంటనే అంబులెన్స్ సహాయంతో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించారు. మెరుగైన వైద్యం చేపించాలని వైద్యులు పేర్కొంటున్నారు. లేని యడల చనిపోతుందని చెప్పాడంతో తల్లి దండ్రులు లబో దిబో అంటూ బోరుమని రోధిస్తూ మానవతావాదుల ఆర్థిక సహాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్నారు.



## స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

భద్రాద్రికొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి
అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా





ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఆర్డిఓ ఆఫీస్ లో గల ఈవీఎం గోదామును పరిశీలించారు. జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 316 బ్యాలెట్ యూనిట్లు, 316 కంట్రోల్ యూనిట్లు, 354 వివిప్యాట్లు రామచంద్ర డిగ్రీ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు. భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 225 బ్యాలెట్ యూనిట్లు, 225 కంట్రోల్ యూనిట్లు, 252 వివిప్యాట్లు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో, అశ్వరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 230 బ్యాలెట్ యూనిట్లు, 230 కంట్రోల్ యూనిట్లు, 257 వివిప్యాట్లు అశ్వరావుపేటలోని అగ్రికల్చరల్ యూనివర్సిటీ కాలేజీలో భద్ర పర్చడం జరుగుతుందని, ఇల్లందు అసెంబ్లీ సెగ్మెంట్కు కేటాయించిన 302 బ్యాలెట్



యూనిట్లు,302 కంట్రోల్ యూనిట్లు,338 వివి ప్యాడ్లు, ఇల్లందు సింగరేణి బాలికల పాఠశాలలో భద్రపరిచినట్లు, పినపాక అసెంబ్లీ సెగ్మెంటు కేటాయించిన 312 బ్యాలెట్ యూనిట్లు,312 కంట్రోల్ యూనిట్లు,350 వివి ప్యాట్లు మణుగూరుజిల్లా పరిషత్ హైస్కూల్లో భద్రపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం తాసిల్దార్ దార ప్రసాద్ కొత్తగూడెం ఎంఆర్ఓ పుల్లయ్య, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ అగర్వాల్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## బంధం విజయ మృత దేహానికి ఎమ్మెల్సీ తాత మధు నివాళులు

### పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

### మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు

బోనకల్, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని ముష్టికుంట గ్రామానికి చెందిన మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ , బోనకల్లు మండలం బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాస్ రావు సతీమని బంధం విజయ(55) ఆకాలంగా మృతి చెందడంతో వారి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాత మధు సుధన్ , జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు లు ముష్టికుంట గ్రామానికి వచ్చి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, కార్యదర్శి నాగేశ్వరరావు, ఎస్.కె హుస్సేన్, వేమూరి ప్రసాద్, పార ప్రసాదు, గద్దల వెంకటేశ్వర్లు, మొండితోక జయాకర్ , మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు , మధిర మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు , మధిర టౌన్ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర రావు , మాజీ ఎంపీటీసీ ఇటికాల శ్రీను పార్టీ



నాయకులు కార్యకర్తలు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వినోద్ రావు విజయానికి స్త్రీ శక్తి శపథం

### బీజేపీ మహిళా సదస్సుకు అపూర్వ స్పందన

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి.
అభ్యుదయవాది, సేవా తత్పరుడు, విద్యాధికుడు అయిన ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం నియోజకవర్గ అభివృద్ధికి అత్యంత అవసరమని బీజేపీ మహిళా మోర్చా సదస్సులో



వక్తలు స్పష్టంచేశారు. అయన విజయం కోసం వచ్చే 20 రోజులు ఎడతెగని కృషి చేయాలని నిశ్చయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు స్వచ్ఛందంగా ఈ సమావేశానికి తరలివచ్చారు. వినోద్ రావు క్యాంపు కార్యాలయ ఆవరణలో శనివారం సాయంత్రం జరిగిన రాష్ట్ర మహిళా మోర్చా శక్తి సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధా పాటిల్, కార్యదర్శులు విజయా రెడ్డి, నందికొండ గీతారెడ్డి తదితరులు ప్రసంగిస్తూ ఈ సారి ఖమ్మంలో కమలం ఖాయమని అన్నారు. గత ప్రభుత్వాలు 14 కోట్ల గ్యాస్ కనెక్షన్స్ మాత్రమే ఇస్తే, మోడీ అధికారంలోకి వచ్చాక 41కోట్ల గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చారని శిల్పా రెడ్డి అన్నారు. అనేక పథకాలు ప్రవేశపెట్టి మహిళా లోకం అభ్యున్నతికి పాటుపడుతున్న ఘనత మోడీదే అని ఆమె అన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను నమ్మవద్దని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మహిళలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ మహిళా మోర్చా కన్వీనర్ సరస్వతి, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ మాట్లాడుతూ మహిళాభ్యున్నతి విషయంలో మోడీ ఘనతను యావత్ భారతం కలకాలం గుర్తు ఉంచుకుంటుందని



చెప్పారు. మహిళలకు పది లక్షల డ్వాక్రా రుణాలు ఇచ్చిన ఘనత నరేంద్రమోదికే దక్కుతుంది అన్నారు. మూడు వందల ముప్పై రూపాయలతో రెండు లక్షల మహిళా జీవిత భీమా తీసుకొచ్చిన ఘనత కూడా మోడీదే అని అన్నారు. మహిళా మోర్చా శక్తి సమ్మేళనానికి తరలివచ్చిన వారి ఉ త్సాహం చూస్తే బీజేపీ విజయం ఖాయమయ్యిందని మీ అందరి ఆశీస్సులు నాకు ఉండాలని తాండ్ర వినోద్ రావు అన్నారు. మోడీ అనేక వినూత్న పథకాలు ప్రవేశపెట్టి మహిళాభ్యున్నతికి పాటుపడ్డారని అయన అన్నారు. గత పది సంవత్సరాలలో ఖమ్మం అభివృద్ధిని అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు వారంటీ లేని గ్యారంటీలు ఇచ్చాయని, ఈ సారి మీరు వేసే ఓటు ఖమ్మం అభివృద్ధి కి వేస్తున్న ఓటు అని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత, జిల్లా నాయకురాలు నీలిమ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేద్రంలో ప్రజల న్యాయమైన హక్కుల సాధనకు పోరాడిన నామ : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,

వైరా/కొణిజర్ల , ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి ):
లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా వైరా అసెంబ్లీ నియోజకవర్గం కొణిజర్ల మండలానికి చెందిన ముఖ్య నాయకుల సమావేశం శనివారం సాయంత్రం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, పార్టీ



నియోజకవర్గ ఇంఛార్జి బానోత్ మదన్ లాల్ నాయకత్వాన ఏర్పాటైన ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో కరెంట్, సాగు, తాగునీళ్ళు,నిధులకు ఏ మాత్రం కరువు లేదుఅని, రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను 59వేల కోట్ల నుంచి 3లక్షల కోట్ల కు తీసుకుపోయారు. కొత్తగా 23జిల్లాలు ఏర్పాటు చేసి మొత్తం 33జిల్లాలతో ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారు. గ్రామ పంచాయతీల అత్యుత్తమ పనితీరుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పురస్కారాలలో సింహభాగం మన తెలంగాణాకే వచ్చాయి, ప్రధాని నరేంద్ర మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ కు ఒక్కటంటే ఒక్క అవార్డు కూడా రాలే ఖమ్మం జిల్లా నుంచి 2014,18 ఎన్నికలలో బీఆర్ఎస్ పెద్దగా సీట్లు గెల్వకున్నా కూడా కేసీఆర్ పదవులు,నిధులిచ్చే ఎంతో గొప్ప మనస్సు చాటుకున్నారు. కాంగ్రెస్ పాలకులపై ప్రజలు పెట్టుకున్న ఆశలు రోజురోజుకు వమ్ము అవుతున్నాయి అని, ఎన్నికల సందర్భంగా ఆ పార్టీ ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదు, తాము ఏమీ చేసేదీ లేదు,ఏమీ కూడా చేయలేం, రాష్ట్రానికి కేసీఆరే సరైన నాయకుడు,పాలకుడు అని కాంగ్రెస్ నాయకులే చెప్పకనే చెప్పారు. కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలోనే రాష్ట్రాభివృద్ధి కుంటుపడింది,వెనక్కిపోయింది. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు నాలుగు నెలల కిందట ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీయాలిఅని పిలుపునిచ్చారు. తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే లోకసభ ఎన్నికల్లో మన అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు ఘన విజయం చేకూర్చడం ద్వారా ఖమ్మం నుంచే గట్టి పునాది వేయాలి నామ గొప్ప నాయకుడు,ఆయన స్థాయి నాయకుడు ఇతర పార్టీలలో లేరు, అందుకే కాంగ్రెస్ ఇప్పటిదాకా తమ అభ్యర్థిని ప్రకటించలేదు. తెలంగాణ ప్రజల న్యాయమైన హక్కుల సాధనకు నాగేశ్వరరావు పార్లమెంటులో రాజీ లేని పోరాటాలు చేశారు. మనమందరం సంఘటితంగా ముందుకు సాగుతూ బలమైన నాయకుడు నామకు ఘన విజయం చేకూర్చుదాం అని ప్రజలకి నాయకులకి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

బోనకల్, ఏప్రిల్ 20,ప్రజా జ్యోతి:
విజనరీ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగినది. కేక్ కటింగ్ చేసి తమ ప్రియతమ నాయకుడు నిండు నూరేళ్లు పూర్తి చేసుకోవాలని శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ. 40 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ పార్టీని అంచెలంచెలుగా అభివృద్ధి పరిచి సమిష్టి రాష్ట్రంలో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి హైదరాబాద్ లాంటి నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దారని, ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కు ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి అమరావతి లాంటి రాజధాని కి పునాది వేసిన దార్శికుడు చంద్రబాబు నాయుడు అని



కొనియాడారు అన్నారు. ఏడుపదుల వయసులో కూడా ఇప్పటికి రోజుకు 18 గంటలు పనిచేస్తూ.. రాష్ట్ర భవిష్యత్తును కోసమే పని చేసే నాయకుడని ఉన్నారు రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నందమూరి సత్యనారాయణ సాధినేని హనుమంతరావు, మైనేని రవికుమార్,తుళ్లూరు కొండలరావు, పాపినేని వెంకటయ్య, సాధినేని కొండలరావు మండేపూడి గోర్కె, సాధినేని సీతారామకృష్ణ, యనమద్ది ఆదయ్య, రావూరి మంగయ్య, మండేపూడి మోహన్ రావు, పంది వెంకట్రావు, మామిళ్ళ కొండలరావు కంచర్ల చిన్నప్ప, ఆలేటి చంద్రయ్య, తూము పురుషోత్తం రావు, పారుపల్లి అజయ్ గోస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుప కాంక్షిస్తూ యువ చోప్రాలు

బోనకల్ ,ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి:
భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు ఖమ్మం జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్ ఆదేశాల మేరకు బోనకల్ మండలంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు కాలసాని పరుశురాం బిజెపి మండల అధ్యక్షుడు వీరపనేని అప్పారావు ఆధ్వరంలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు విజయాన్ని కాంక్షిస్తూ యువ చోప్రాల్ కార్యక్రమంలో భాగంగా బైక్



ర్యాలీ నిర్వహించడం జరిగింది.మండలంలోని యువతతో గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు కాలసాని పరశురాం మాట్లాడుతూ మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణం స్వీకారం చేయబోతున్నారని,కేంద్రంలో 400 పేజీలకు పార్లమెంటు స్థానాలు గెలుచుకుంటుందనీ, అందులో మనం ఖమ్మం పార్లమెంట్ అభివృద్ధి కొరకు మన అభ్యర్థి తాండ్ర వినోద రావు కి ఓటేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరు సురేష్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి , మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగేశ్వరావు ,ఆల్లపాడు గ్రామ అధ్యక్షుడు దొంతబోయిన వెంకటరావు,యువ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యయ ఖర్చులకు సంబంధించి ఆయా శాఖలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి.
వ్యయ ఖర్చుల లెక్కలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్




కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు పాల్గొని, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో ధన, మద్యం, ప్రలోభాల నియంత్రణ కు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. లోకసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి రూ. 95 లక్షల ఖర్చు పరిమితి ఉ ందన్నారు. అభ్యర్థి నామినేషన్ వేసినప్పటి నుండి ఖర్చు అభ్యర్థి ఖాతాలో చూపాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, రేడియో, సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ప్రచార ఖర్చంతా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ర్యాలీలు, సభలు, వాహనాల ద్వారా ప్రచారంపై నిఘాపెట్టాలన్నారు. ప్రచారానికి, వివిధ అనుమతులకు అయిన ఖర్చు అభ్యర్థికి తెలియజేయాలని, ఖర్చు రిజిస్టర్లు అభ్యర్థులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, అభ్యర్థుల ఖర్చుకు సంబంధించి షాడో రిజిస్టర్లు నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మురలీధర్ రావు, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మే 10నుంచి చార్ ధామ్ యాత్ర మొదలు..

మొదటిపేజీ తరువాయి..

విశ్వాసంతో అనుసంధానించబడి ఉంది. దీంతో చార్‌ధామ్‌ను సందర్శించడానికి భారీ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. కొందరు వ్యక్తులు చార్‌ధామ్‌ను స్వయంగా సందర్శించాలని కోరుకుంటారు. చాలామంది తమ వృద్ధ తల్లిదండ్రులను చార్‌ధామ్ తీర్థయాత్రకు తీసుకుని వెళ్లాలని కోరుకుంటారు. ఈ సంవత్సరం చార్‌ధామ్ యాత్రను ప్లాన్ చేస్తుంటే, ప్రయాణం మొదటి రోజు నుంచి దర్శనం వరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందుగానే కొన్ని సన్నాహాలు చేసుకోవడం ముఖ్యం. హిందూ మతంలో చార్‌ధామ్ యాత్ర చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. జీవితంలో ఒక్కసారైనా తప్పనిసరిగా చార్‌ధామ్ యాత్ర చేయాలని భావిస్తారు. రింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది భోపాల్ నుంచి ప్రారంభమవుతుంది. ఈ 12 రోజుల టూర్ ప్యాకేజీలో భక్తులు గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను మాత్రమే కాకుండా బార్‌కోట్, జాంకిచట్టి, ఉత్తరకాశీ, గుప్తేశ్వర్, సోన్‌ప్రయాగ్, హరిద్వార్‌లను కూడా సందర్శించ వచ్చు. ఈ టూర్ ప్యాకేజీలో సందర్శనాతో పాటు, ఆహారం, వసతి ఏర్పాట్లు కూడా ఉన్నాయి. ఈ టూర్ ప్యాకేజీలో ఒక్కొక్కరికి రూ.95,150, ఇద్దరు వ్యక్తులుంటే రూ.62,950, ముగ్గురు ఉంటే



రూ.56850 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. 5 నుంచి 11 ఏళ్లలోపు పిల్లలకు రూ.38,650. అదే వయస్సులో ఉన్న పిల్లలకు బెడ్ లేని వారి ఛార్జీ రూ.28900గా నిర్ణయించారు. ఎవరైనా ఈ టూర్ ప్యాకేజీలో బుక్ చేసుకోవాలనుకుంటే '%×తీష్షి% టూరిజం' సైట్‌ని సందర్శించడం ద్వారా ఈ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. చార్‌ధామ్ యాత్ర చేయాలనుకునేవారు తప్పని సరిగా బయోమెట్రిక్ నమోదు చేసుకోవాలి. ఇలా చేయడం తప్పనిసరి. కనుక మీరు ముందుగానే నమోదు చేసుకోవాలి. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని డెహ్రాడూన్ స్మార్ట్ పోర్టల్ నుంచి పొందవచ్చు. రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయి. చార్‌ధామ్ యాత్ర కోసం సామాన్లు ప్యాకింగ్ చేసేటప్పుడు.. వెచ్చని బట్టలు, రెయిన్ కోట్ వంటి వస్తువులను ప్యాకింగ్ చేసేటప్పుడు, గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఎటువంటి పత్రాన్ని వదిలివేయకూడదు. ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ముఖ్యమైన కార్డులను మీ వద్ద ఉంచుకోండి. చార్‌ధామ్ యాత్రను ప్రారంభించడానికి మీ నగరం లేదా గ్రామం నుంచి రైలు, విమాన లేదా రోడ్డు మార్గంలో డెహ్రాడూన్, రిషికేశ్, హరిద్వార్‌లకు చేరుకోవచ్చు. దీని తరువాత అక్కడ నుంచి టాక్సీలు, ప్రైవేట్ బస్సులు మొదలైనవి తీసుకోవచ్చు. అయితే సహస్త్రధార హెలిప్యాడ్ (డెహ్రాడూన్ నుంచి ఖర్సాలీ), గుప్తకాశీ హెలిప్యాడ్ (కేదార్నాథ్, బద్రీనాథ్). దీని కోసం మీరు %×=ఋజ% ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ కూడా చేసుకోవచ్చు. హెలీ సర్వీసుల ఛార్జీలు కూడా 5 శాతం పెరిగినట్లు సమాచారం.

## తెలంగాణలో కొనసాగుతున్న నామినేషన్ల పర్వం..


మొదటిపేజీ తరువాయి..

సిద్ధమయ్యారు. అయితే రెండోరోజు నామినేషన్లు పోటెత్తాయి. పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం భారీగా నామినేషన్లు వేశారు. ఇప్పటికే తెలంగాణలో నామినేషన్ల సంఖ్య సెంచరీ దాటింది. చాలా మంది ప్రముఖ నేతల నామినేషన్లు వేశారు. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలకు రెండో రోజు పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. నిన్న ఒక్క రోజే 57 మంది అభ్యర్థులు 69 నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తంగా రెండు రోజుల్లో 117 నామినేషన్లు దాఖలు కాగా, 98 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక పసుపు రైతులతో కలిసివచ్చి ఆయన నామినేషన్ వేశారు. అర్వింద్ నామినేషన్ డిపాజిట్ డబ్బులు సైతం పసుపు రైతులే అందించారు. ఇక కరీంనగర్ పార్లమెంటు స్థానానికి బండిసంజయ్ తరపున కుటుంబ సభ్యులు నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మక్కా మసీదులో ప్రత్యేక ప్రార్థనల తర్వాత, హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ నామినేషన్ వేశారు. నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. సికింద్రాబాద్ ఎంపీ సీటు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావు గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. పద్మారావు వెంట ఎమ్మెల్యే తలసాని, మాగంటి గోపీనాథ్ వెళ్లారు. ఇక మహబూబాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బలరాం నాయక్ నామినేషన్ వేశారు. ఇప్పటివరకూ అత్యధికంగా సికింద్రాబాద్ పరిధిలో 10 నామినేషన్లు దాఖలు కాగా.. ఆ తర్వాత నిజామాబాద్‌లో 7, మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్‌లో 6, పెద్దపల్లి, భువనగిరి, మహబూబాబాద్‌లో 5 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 25 వరకు గడువు ఉండటంతో 17 సెగ్మెంట్లలో ఇంకా పెద్ద మొత్తంలో నామినేషన్లు వేసే అవకాశం ఉందని ఈసీ అంచనా వేస్తోంది.

## ఎన్నికల బాండ్లపై నిర్మల వ్యాఖల దుమారం

### సుప్రీం తీర్పునే అపహాస్యం చేస్తారా విమర్శలు గుప్పించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ,ఏప్రిల్20: కేంద్రంలో భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే.. ఎన్నికల బాండ్ల పథకాన్ని పునరుద్ధరిస్తామంటూ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ అన్నారు. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. 'సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధం అంటూ తీర్పు ఇచ్చిన ఎన్నికల బాండ్ల పథకాన్ని తాము తిరిగి అధికారంలోకి వస్తే.. మళ్లీ తీసుకువస్తామని కేంద్రమంత్రి సీతారామన్ ప్రకటించారు. 'పే పీఎం స్కామ్' కింద భాజపా రూ.4 లక్షల కోట్లు దోచుకున్న విషయం మనకు తెలిసిందే. మళ్లీ ఇప్పుడు ఆ దోపిడీని కొనసాగించాలనుకుంటున్నారు. ఈసారి ఎంత దోచుకుంటారో..? అందుకే ఈ ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. అదృష్టవశాత్తూ ఈ అవినీతి దళం బయటకు వెళ్లిపోతుందని క్షేత్రస్థాయి నివేదికలు వెల్లడిస్తున్నాయి' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు ఫిబ్రవరిలో సంచలన తీర్పు వెలువరించింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈమేరకు సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. ఎటువంటి వివరాలు తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడం అంటే సమాచార హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొంది. విరాళాలు ఇచ్చినవారి పేర్లు రహస్యంగా ఉంచడం తగదని, ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించినట్లు అవుతుందని తెలిపింది.



# ఎంపి అభ్యర్థులు అంతా.. కోటీశ్వరులే

మొదటిపేజీ తరువాయి..

3843 ఎస్ఎ?ఫటి స్థలంలో మరో నివాసం ఉందన్నారు. ఈ భవనాన్ని రూ.2.04 కోట్లకు కొనుగోలు చేయగా ప్రస్తుత విలువ దాదాపు రూ.19.65 కోట్లు ఉందని తెలిపారు. మొత్తం రూ.2.88 కోట్ల విలువైన చరాస్తులు, రూ.16.01 కోట్ల స్థిరాస్తులు కలిపి మొత్తం రూ.18.89 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని తెలిపారు. తన పేరున రూ.4.30 కోట్లు, భార్య పేరుతో రూ. 2.75 కోట్ల చొప్పున మొత్తం రూ.7.05 కోట్ల అప్పులున్నాయన్నారు. లోక్‌సభ ఇచ్చే వేతనమే తన జీవనాధారమని పేర్కొన్నారు. తన వద్ద రూ.2లక్షలు, తన భార్య వద్ద రూ. 50వేలు నగదు ఉండగా.. మూడు బ్యాంకుల్లో కలిపి రూ.1.56 కోట్లు, తన భార్య పేరున ఒక బ్యాంకులో రూ.1.30 లక్షలున్నాయని ప్రకటించారు. తనతోపాటు కుటుంబసభ్యుల పేరిట ఎలాంటి వాహనాలు లేవని తెలిపారు. భార్య పేరిట రూ. 14.41 లక్షల విలువైన 20 తులాల బంగారం ఉందని వెల్లడించారు. ఇక, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, హైదరాబాద్‌లో తనపై మొత్తం 5 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని ప్రకటించారు., ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు దంపతుల వద్ద సుమారు ఏడు కిలోల బంగారం ఉంది.
వినోదరావు దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం.. ఆ దంపతులకు రూ.16.23 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులో వినోదరావు పేరిట రూ.11.65 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులోని రూ.7.04 కోట్ల చరాస్తుల్లో రూ.1.90 కోట్లు విలువ చేసే మూడున్నర కిలోల బంగారం, రూ.1.82 లక్షల విలువైన 32.700 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు సతీమణి పేరిట రూ.1.92 కోట్లు విలువ చేసే 3.261 కిలోల బంగారం, రూ.19.66 లక్షల విలువైన 29.800 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు పేరిట రూ.3.42లక్షల అప్పులు ఉన్నాయి. నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన కుటుంబానికి రూ.1.41 కోట్లు ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే తన మీద 3 ఎఫ్ఐఆర్‌లు ఉన్నట్లు తెలిపారు.
రూ.16500 నగదు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. తనతోపాటు తన కుటుంబంలో ఎవరికీ సొంత వాహనాలు లేవని పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి సొంతిల్లు లేదు. తన కుటుంబానికి రూ.3,31,71,049 ఆస్తులు ఉన్నాయని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.71,28,903 లక్షల చరాస్తులు, రూ.35 లక్షల స్థిరాస్తులు ఉన్నట్లు పేర్కొనగా, తన భార్య ఆశ్లేషారెడ్డి పేరిట రూ.1,90,42,146 చరాస్థులు, రూ.35ల క్షల విలువ చేసే స్థిరాస్తులు ఉన్నట్లు తెలిపారు. వంశీకి సంబంధించి రూ.15.92 లక్షలు విలువ చేసే 240 గ్రాముల బంగారు, తన భార్యపై రూ.99.54 లక్షలు విలువ చేసే 1500గ్రాముల నగలు, రూ.75 లక్షలు విలువ చేసే వజ్రాల నగలు ఉన్నట్లు పేర్కొన్నారు.
తన స్వగ్రామం అప్పారెడ్డిపల్లిలో 5 ఎకరాలు, తన భార్య పేరిట మరో 5 ఎకరాల భూమి ఉన్నదని వెల్లడించారు. తనకు ఒక ఫార్చునర్ కారు, రూ. 20.76 లక్షల కారు లోను ఉందని వెల్లడించారు. భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ తన కుటుంబానికి రూ.46,99,78,409 ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన పేర్కొన్నారు. ఆయన పేరున స్థిర, చరాస్థులు మొత్తం రూ.35,03,18,818, ఆయన భార్య అనిత పేరు మీద రూ.11,96,59,593 ఉన్నాయని తెలిపారు. తనకు రూ.1,28,17,844 అప్పు ఉండగా, భార్యకు రూ.1,93,83,212 అప్పులున్నాయని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేసిన గడ్డం వంశీకృష్ణ కోటీశ్వరుడే కానీ ఆయనకు సొంత కారు లేదు. వంశీకృష్ణ సమర్పించిన అఫిడవిట్ ప్రకారం ఆయనకు రూ.21,59.73,094 స్థిర, చరాస్తులు ఉన్నాయి. స్థిర ఆస్తుల విలువ రూ.4,17,05,497 కాగా, ఆయన భార్య పేరిట రూ.52,03,178 విలువైన ఆస్తులు ఉన్నాయి. అలాగే రూ.6.83 కోట్ల విలువైన రుణాలు ఉన్నాయి. వంశీకృష్ణ పేరిట రూ.17,42,67,687 విలువైన చరాస్తులు ఉన్నాయి. ఆయనపై ఎలాంటి కేసులు లేవు. పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తనకు రూ.1,30,34,911 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.40 లక్షలు, భార్య పేరిట కోటి 23 లక్షల స్థిర ఆస్తులు ఉన్నాయని తెలిపారు. ఆయన పేరిట రూ.90,34,911, భార్య పేరిట రూ.2,69,25,849 విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. తన వద్ద రూ.20 వేలు, భార్య వద్ద రూ.15 వేలు నగదు ఉందన్నారు. తనకు రెండు ఇన్నోవా వాహనాలు, భార్యకు ఒక బొలేరో వాహనం ఉన్నాయని, తనపై ఎలాంటి కేసుల్లేవని పేర్కొన్నారు. తనకు రూ.28,75,465, భార్య పేరిట రూ.1,74,81,512 అప్పులు ఉన్నాయని ఈశ్వర్ వెల్లడించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డి తమ దంపతులకు రూ.4,53,55,087 విలువైన ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన వద్ద రూ.70 వేలు, భార్య వద్ద రూ.25 వేలు నగదు ఉన్నదని తెలిపారు. అలాగే తమ కుమార్తె వద్ద రూ.15 వేలు, కొడుకు వద్ద రూ.10 వేలు ఉన్నట్లు చూపించారు. తన పేరిట వేర్వేరు బ్యాంకు ఖాతాల్లో కలిపి రూ.18.71 లక్షలు ఉన్నాయని, భార్య కావ్య పేరిట రూ.2.38 లక్షలు ఉన్నట్లు చూపించారు. భార్య పేరు మీద 1.63 కోట్ల అప్పు ఉన్నట్లు తెలిపారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని అఫిడవిట్‌లో వివరించారు. నిజామాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు రూ.3,85,90,017 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. చీమన్‌పల్లిలో 25 ఎకరాల భూమి, భార్య పేరు మీద 6 ఎకరాల 21 గుంట భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్‌లో ఒక ఇల్లు, రాజేంద్రనగర్‌లో 500 గజాలు, కొండాపూర్‌లో 100 గజాలు, జక్రాన్‌పల్లిలో 6 ఎకరాల 20 గుంటల భూమి, బీబీపూర్‌లో 3 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు రూ.2.69 కోట్లు, భార్య స్వరూప పేరిట రూ.92.90 లక్షల విలువైన చరాస్తులున్నాయి. తనకు 600 గ్రాములు, సతీమణికి 750 గ్రాముల బంగారం, 17 కిలోల వెండి ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే, తన పేరిట స్థిరాస్తులు లేవని చూపిన ఆయన భార్య పేరిట వివిధ ప్రాంతాల్లో రూ.93.96 లక్షల విలువైన భవనాలు ఉన్నట్టు పేర్కొన్నారు. రూ.97 లక్షల విలువైన వోల్వో కారు, రూ.21.03 లక్షల స్కార్పియో, భార్య పేరిట రూ.20.16 లక్షల హ్యూండయ్ వెర్నా కారు, రూ.50 లక్షల వాహన రుణం ఉన్నట్టు చూపారు.
నిజామాబాద్ ఎంపీ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తమకు రూ.97,53,52,312 విలువైన స్థిర,చరాస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో ప్రకటించారు. చరాస్తుల విలువ రూ.47,71,90,312, స్థిరాస్తుల విలువ రూ.49,51,62,200గా చూపించారు. భార్య పేరిట రూ.12,11,70,114 విలువైన చరాస్తులు ఉన్నట్టు
పేర్కొన్నారు. డిపెండెంట్ పేరు మీద రూ.24,97,647 ఉన్నట్లు తెలిపారు. తనకు రూ.19,17,38,918లు, భార్య పేరిట రూ.11,43,63,000 అప్పులు ఉన్నట్టు పేర్కొన్నారు. తన పేరిట ఓ ఫార్చ్యునర్ కారు, భార్యపేరు మీద ఇన్నోవా కారు ఉన్నట్లు తెలిపారు. 850 గ్రాముల బంగారం, రూ.92,89,000 విలువైన షేర్లు ఉన్నాయని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని కమర్షియల్ బిల్డింగ్‌లో 39,200 స్క్వేర్ ఫీట్ల ఎ÷-లాట్, నందిహిల్స్‌లో ఒక ఎ÷-లాట్ ఉన్నట్లు పేర్కొన్నారు. తనపై 22 కేసులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు.
మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు తనకు రూ.21.07 కోట్లు విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో స్థిరాస్తులు రూ.12.94 కోట్లు, చరాస్తులు రూ.9.13 కోట్లుగా చూపించారు. అలాగే, రూ.12.11 కోట్ల రుణాలున్నట్లు తెలిపారు. తన వద్ద రూ.2.5 లక్షలు నగదు ఉందని, బ్యాంకు ఖాతాల్లో రూ.5.2 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. తమ కుటుంబానికి 46.25 ఎకరాల వ్యవసాయ, వ్యవసాయేతర భూములున్నాయని పేర్కొన్నారు. తన భార్య మంజులకు 14 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని వివరించారు. మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తనపై చెన్నైలో కిడ్నాప్ కేసు నమోదైందనిఅఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే, తన మీద చెక్ బౌన్స్ సహా ఆరు కేసులు ఉన్నట్లు తెలిపారు. మజీద్‌పూర్‌లో 2కోట్ల విలువ చేసే సాగుభూమి ఉందని, 2.45కోట్ల అప్పు ఉన్నట్లు పేర్కొన్నారు. బంజారా హిల్స్‌లో 50లక్షల విలువైన భవనం ఉందని తన భార్య పేరిట రూ.94,00,392 ఆస్తులున్నట్టు పేర్కొన్నారు.

# నేను కరెంట్ తీగలాగే సన్నగా ఉంటా..

మొదటిపేజీ తరువాయి..

వైద్యాన్ని అందించే ప్రజా పాలన కాంగ్రెస్ సొంతం అని తెలిపారు. రూ.22,500 కోట్లతో పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నాం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నాం అని అన్నారు. తాము ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూస్తుంటే.. కడుపు మండిన మోదీ, కేసీఆర్ కాంగ్రెస్ ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలను అందించే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ రైతుల భూములు గుంజుకున్న దుర్మార్గుడు బీఆరెస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అని ఫైర్ అయ్యారు. ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా చెబుతున్నా.. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు నామేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'రాష్ట్రంలో రూ.22,500 కోట్లతో 4.5లక్షల ఇళ్లు నిర్మించాలని ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ప్రారంభించాం.
పేదోడికి సొంత ఇల్లు ఉంటే గౌరవంగా జీవిస్తారు. కాంగ్రెస్‌ను ఓడించి.. ఇచ్చే ఇళ్లను రద్దు చేయాలని ఢిల్లీలో ఉండే మోడీ, గజ్వేల్‌లో ఉండే కేసీఆర్ కుట్రలు చేస్తున్నారు. పేదవాడి కళ్లలో ఆనందం చూసి ఓర్వలేకపోతున్నారు. వచ్చే వరి పంటను రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసే బాధ్యత నాది. పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోడీ మోసం చేశారు.
మీ బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామన్నారు.. ఒక్క రూపాయి అయినా వేశారా? ఢిల్లీలో రైతులను చంపిన బీజేపీని బంద పెట్టాలి.



మోడీ, కేసీఆర్ ఏనాడూ మెదక్ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. ఈ ప్రాంతానికి కేంద్రం ఏదైనా పరిశ్రమ ఇచ్చిందా? మల్లన్నసాగర్‌లో వేల ఎకరాలు గుంజుకున్నది ఎవరో మనకు తెలియదా? ఆనాడు కలెక్టర్‌గా ఉండి పేదల భూములు గుంజుకున్న వ్యక్తే.. నేడు బీఆర్ఎస్ అభ్యర్థి. కాంగ్రెస్‌పై చెయ్యి వేస్తే మాడి మసైపోతారు. నేను జైపాల్‌రెడ్డి, జానారెడ్డిని కాదు.. జాగ్రత్తగా ఉండాలి. పదేళ్ల ఇక్కడే ఉంటాం.. ఎవరు వస్తారో రండి. కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు మెదక్ ప్రజలు ఇందిరమ్మను గెలిపించారు. ఇందిరాగాంధీ.. హైదరాబాద్‌కు అనేక పరిశ్రమలు కేటాయించారు. బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఇక్రిశాట్‌ను ఇచ్చారు. పేద ముదిరాజ్ బిడ్డకు ఎంపీ టికెట్ ఇచ్చాం.. గెలిపించే బాధ్యత మీదే' అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటువేసే అవకాశం కోల్పోవద్దు..

మొదటిపేజీ తరువాయి..

ఇది దేశ ప్రజలందరి కర్తవ్యమని గుర్తు చేశారు.2024 లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషన్ 'మై ఓట్ మై వాయిస్' విషన్ కు ఆయన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం మన దేశం అని.. మన రాజ్యాంగం దేశంలోని పౌరలందరికీ అనేక హక్కులను కల్పించిందన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ తనకు అప్పగించిన ఓటు అనే కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. దేశ పౌరలకు రాజ్యాంగం కల్పించిన విధుల్లో ముఖ్యమైనది ఓటు వేయడమని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. దేశ పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఓటు వేసే అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులకోవద్దని అభ్యర్థించారు.



ప్రతి ఒక్కరు ప్రతి ఐదు సంవత్సరాలకు ఐదు నిమిషాలు కేటాయించి.. గర్వంగా ఓటు వేయాలని సీజేఐ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఐదు నిమిషాలు లైన్ లో నిల్చుని ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో పౌరులదే అతి పెద్ద పాత్ర అని.. అందుకే మన రాజ్యాంగంలో భారత ప్రభుత్వం ప్రజలచే.. ప్రజల కొరకు అని రాసి ఉందన్నారు. ఈ తరుణంలో తాను సారిగా ఓటు వేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిలబడి ఉన్నప్పుడు ఎంతో ఉత్సాహంగా అనిపించిందని వెల్లడించారు. న్యాయవాదిగా విధులు నిర్వర్తిస్తున్నా సరే.. ఓటు వేసే కర్తవ్యాన్ని ఎప్పుడూ మరిచిపోలేదన్నారు.

## ట్యాక్స్ సిటిని ట్యాంకర్ సిటిగా మార్చిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

భాగంగా కర్నాటకలోని చిక్కబల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, భారత్ కూటమి పాలనలో కర్ణాటకలో బాంబులు పేలుతున్నాయన్నారు. భజన, కీర్తనలు చేస్తున్న వారిపై దాడులు జరుగుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న ప్రధాని.. మోదీ లక్ష్యం దేశాభివృద్దే అన్ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ దాడులు చేస్తున్నారు, అభివృద్ధి పనుల్లో బీజేపీ బిజీగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని, భారతీయ బ్యాంకులు సంక్షోభంలో ఉన్నాయని, మోసాలు విదేశీ పెట్టుబడిదారులను ఇబ్బందులకు గురిచేశాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కానీ నేటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు భారత్‌తో అనుసంధానం కావాలని, భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటున్నాయన్నారు. భారతదేశం రికార్డు స్థాయిలో ఎగుమతులు చేస్తోంది. గతంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది, కానీ ఇప్పుడు భారతదేశం మొదటి



ఐదు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందన్నారు. 2014కు ముందు చాలా పరోక్ష పన్నులు ఉండేవని ప్రధాని మోదీ అన్నారు. అయితే జీఎస్టీ అమల్లోకి వచ్చాక పరోక్ష పన్నులు తగ్గాయి. ఇది వేల రూపాయలు ఆదా చేయడంలో సహాయపడింది. గతంలో దాదాపు రూ.400 ఉండే ఎల్ఈడీ బల్బు ఇప్పుడు రూ.40 మాత్రమే పలుకుతుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు శరవేగంగా సాగుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. 2014లో మెట్రో నెట్‌వర్క్ 17 కిలోమీటర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు అది 70 కిలోమీటర్లకు పైగా పెరిగింది. 2014, 2019లో రికార్డు ఓట్లతో విజయం సాధించామని, దాని ఫలితమే బలమైన ప్రభుత్వమని అన్నారు. ఇప్పుడు 2024లో బలమైన ప్రభుత్వం ఏర్పడితే దేశ ప్రగతికి కీలక నిర్ణయాలు తీసుకోవచ్చని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. వివరాల్లోకి వెళితే%ా% మహారాష్ట్రలోని నాందేడ్ లో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'నిన్నటితో తొలి విడత పోలింగ్ పూర్తయింది.. ఓటు వేసినవారందరికీ మరియు మొదటిసారి ఓటు వేసినవారికి నా అభినందనలు, కృతజ్ఞతలు' అంటూ ఆయన పేర్కొన్నారు. అయితే, ఓటింగ్ ముగిశాక బూత్ స్థాయిలో జరిగిన విశ్లేషణలు, అందిన సమాచారం ప్రకారం తొలి దశలో ఎన్డీయేకు ఏకపక్ష ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుందని ప్రధాని మోదీ తెలిపారు.కాంగ్రెస్ యువరాజు అయిన రాహుల్ గాంధీ కూడా వాయనాడ్‌లో సంక్షోభాన్ని చవిచూడబోతున్నారని మోదీ అన్నారు. షాజాదే మరియు అతని బృందం ఏప్రిల్ 26వ తేదీన వాయనాడ్‌లో ఓటింగ్ కోసం ఎదురు చూస్తున్నారని.. అయితే, అతను అమేథీ నుండి పారిపోవాల్సి వచ్చినట్లే, వాయనాడ్ వదిలివెళ్లిపోతాడని మీరు ఊహించవచ్చు అంటూ మోదీ చెప్పారు. ఇతర పార్టీలపై విరుచుకుపడిన మోదీ.. 'ఎన్నికల్లో ఓడిపోతున్నామని భావించినా, ఎందుకు కష్టపడాలి %-% ప్రజాస్వామ్యం కోసం కష్టపడండి' అని నేను చెప్పాలనుకుంటున్నాను .'ఈ రోజు కాకపోతే రేపు, రేపు కాకపోతే ఇంకో రోజు. ఇంకోరోజు కాకపోతే ఎప్పుడో ఒకప్పుడు ఆ అవకాశం వస్తుంది' అని మోదీ అన్నారు. వచ్చే ఐదేళ్లలో నాందేడ్, మహారాష్ట్రలను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని మోదీ అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా

మొదటిపేజీ తరువాయి..



తాత్కాలికంగా కాంగ్రెస్ పార్టీలో చేరే విషయాన్ని విరమించుకొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెనుకడుగు వేశారు.. కార్యకర్తల సూచన మేరకు బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.. అయితే, శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.. నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యల గురించి చర్చించినట్లు తెలిపారు.. తనను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించినట్టు వెల్లడించారు.. నియోజకవర్గ ప్రజలను, కార్యకర్తలను, నాయకులతో సమావేశమై వారు సూచన మేరకు నిర్ణయం తీసుకుంటానని చెప్పారట.. అయితే శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ముఖ్య బీఆర్ఎస్ నాయకులతో సమావేశం చర్చలు జరిపారు.. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లోకి వెళ్తే అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని.. ఉద్యమం నుండి పార్టీలో పనిచేసిన తమకు చెడ్డ పేరు వస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం కేడర్ ఆయన చెప్పారట.. దీంతో, ప్రస్తుతం పార్టీని వీడడం తన కేడర్‌కు ఇష్టం లేదని.. వారికి ఇష్టంలేని పని తాను ఎప్పటికీ చేయనని.. అందుకే బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదని.. పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తానని.. పార్టీ మారే ఉద్దేశం తనకు లేదని తేల్చేశారు.. నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని మీ వెంట నేనున్నానని.. ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. అయితే, ప్రకాష్ గౌడ్ యూ టర్న్ తీసుకుని బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేయడంతో.. కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలినట్టు అయ్యింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967